www.ninadam.co.in

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం
13-3-2024
సంపుటి : 20 సంచిక : 182
పేజీలు : 12 + 24
వెల : రూ. 6/-

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


## యాదాద్రిలో ఎలాంటి అవమానం లేదు

కావాలనే కొందరు రాజకీయం చేస్తున్నారు - డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క స్పష్టీకరణ



హైదరాబాద్, మార్చి12 (నినాదం న్యూస్) : యాదాద్రి ఆలయంలో తాను కావాలనే చిన్నపీట మీద కూర్చున్నానని, దాన్ని సామాజిక మాధ్యమాల్లో అర్థంపర్థం లేకుండా ట్రోల్ చేస్తున్నారని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. రాజకీయ లబ్దిపొందం ఎలా అన్నది వారి లక్ష్యం అన్నారు. ఇందులో తనకెలాంటి అవమానం జరగేలదన్నారు. బంజారాహిల్స్‌లో 2వ పేజిలో..


# దేశవ్యాప్తంగా మరో 10 వందే భారత్ రైళ్లు



- జెండా ఊపి ప్రారంభించిన ప్రధాని మోడీ
- వర్చువల్ కార్యక్రమంలో పాల్గొన్న సిఎం రేవంత్

న్యూఢిల్లీ/హైదరాబాద్, మార్చి12 (నినాదం న్యూస్):ఒకేసారి దేశవ్యాప్తంగా 10 వందే భారత్ హైస్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను వర్చువల్ విధానంలో ప్రధాని మోదీజెండా ఊపి ప్రారంభించారు. వీటితో మొత్తం ఈ రైళ్ల సంఖ్య 51కి చేరుకుంది. ప్రధాని మోదీ ప్రారంభించిన రైళ్లలో సికింద్రాబాద్-విశాఖపట్నం, అహ్మదా బాద్-ముంబై సెంట్రల్, మైసూరు-డాక్టర్ ఎంజీఆర్ సెంట్రల్ (చెన్నై), పాట్నా-లక్నో, న్యూ జల్పైగురి-పాట్నా, పూరీ-విశాఖపట్నం, లక్నో-డెహ్రాడూన్, కలబురగి - సర్ ఎం విశ్వే శ్వరయ్య, రాంచీ - వారణాసి, ఖజురహో- ఢిల్లీ (నిజాముద్దీన్) ప్రాంతాలు ఉన్నాయి. ఈ రైళ్లు 45 రూట్లలో ప్రాయణించనున్నాయి. పూరీనుంచి విశాఖ, సికింద్రాబాద్ నుంచి విశాఖ మధ్య వందేభారత్ పరుగులు మొదల య్యాయి. అహ్మదాబాద్ నుంచి వీడియో కాన్ఫ రెన్స్ ద్వారా ఈ రెండు సహా మొత్తం 10 కొత్త హైస్పీడ్ వందే భారత్ రైళ్లను ప్రధాని నరేంద్ర మోదీ జెండా ఊపి ప్రారంభించారు. పలు రైల్వే ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేసిన అనంతరం మోదీ మాట్లాడుతూ మిగతా 2వ పేజిలో..

## రైలు పట్టాలపై జీవితం ప్రారంభించా





- అందుకే వారి కష్టాలు బాగా తెలుసు
- గత పదేళ్లలో రైల్వేల గణనీయ ప్రగతి
- పలు కార్యక్రమాలను ప్రారంభించిన మోడీ

రైలు పట్టాలపై తన జీవితాన్ని ప్రారంభించానంటూ ప్రధాని నరేంద్ర మోదీ గతాన్ని గుర్తు చేసుకొన్నారు. అందుకే అక్కడ ఉండే కష్టాల గురించి బాగా తెలుసన్నారు.

అహ్మదాబాద్, మార్చి12 (నినాదం న్యూస్) : అహ్మదాబాద్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో దేశవ్యాప్తంగా రూ. 85 వేల కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులకు మంగళవారం మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. దేశం కోసమే తప్ప.. రానున్న ఎన్నికల్లో అధికారం చేజిక్కించుకునేందుకు మా ప్రభుత్వం అభివృద్ధి మిగతా 2వ పేజిలో..

## 16 బిసి కార్పోరేషన్ల ఏర్పాటుకు కేబినేట్ గ్రీన్ సిగ్నల్

- డిఎస్సీ 2008 అభ్యర్థులకు ఉద్యోగాలు
- ఇందిరమ్మ ఇళ్లకు 22, 500 కోట్ల కేటాయింపు
- కోదండరామ్, అమీర్ అలీ ఖాన్‌లను తిరిగి ఎమ్మెల్సీలుగా ఎంపిక
- కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పినాకిని చంద్రఘోష్ విచారణ
- అలాగే, యాదాద్రి, భద్రాద్రి పవర్ ప్లాంట్ అక్రమాలపై విచారణ
- రిటైర్డ్ జడ్జీ నరసింహారెడ్డితో కమిటీ ఏర్పాటు
- తెలంగాణ కేబినేట్ పలు కీలక నిర్ణయాలు

2



తెలంగాణ కేబినేట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. 16 బిసి కార్పోరేషన్ల ఏర్పాటు, డిఎస్సీ 2008 అభ్యర్ధులకు ఉద్యోగాలు, ఇందిరమ్మ ఇళ్లకు 22,500 కోట్ల కేటాయింపు చేయాలని నిర్ణయించింది. అలాగే కోదండరామ్, అమిర్ అలీ ఖాన్‌లను తిరిగి ఎమ్మెల్సీలుగా ఎంపిక చేస్తూ కేబినేట్ తీర్మానించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మంగళవారం నాడు క్యాబినెట్ భేటీ జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు అమోదం తెలిపారు. ఈ భేటికి సంబంధించిన వివరాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి , శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ మీడియాకు తెలిపారు.

## టీఎస్‌ఆర్టీసీ కొత్తగా... 25 ఎలక్ట్రిక్ బస్సులు

నెక్లెస్ రోడ్డులో ప్రారంభించిన భట్టి • ఆర్టీసీ బలోపేతంతో పాటు, రక్షణకు చర్యలు

రాష్ట్రంలో టీఎస్‌ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి వచ్చేశాయి. మంగళవారం నాడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ... 25 ఎలక్ట్రిక్ బస్సులను ఈరోజు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు.



2

## సిఎఎ చట్టంపై సుప్రీంలో కేసు

కేసు దాఖలు చేసిన కేరళ ముస్లింలీగ్

### సిఎఎతో ప్రజలకు నష్టం లేదు

- అలాంటిది జరిగితే నేను పోరాడుతా
- అసోం సిఎం హిమంత్ బిశ్వ శర్మ



గౌహతి :పౌరసత్వ సవరణ చట్టంసీఏఏ నిబంధనలను కేంద్రం నోటిఫై చేయడంతో ఎవరికీ నష్టం ఉండదని, కొత్తగా ఎవరూ దేశంలో ప్రవేశించే అవకావం లేదని మిగతా 2వ పేజిలో..

## పకడ్బందీగా పదోతరగతి పరీక్షలు

- లీకేజీలకు ఆస్కారం లేకుండా కఠిన చర్యలు
- అధికారులకు సిఎం స్పష్టమైన ఆదేశాలు
- నో సెల్‌ఫోన్ జోన్‌గా పరీక్షా కేంద్రాలు
- చర్యలకు ఉపక్రమించిన అధికారులు

2



పదో తరగతి పరీక్షల నిర్వహణ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి సీరియస్‌గా ఉన్నారు. గతంలో అక్రమాలు జరిగిన నేపథ్యంలో పక్కాగా పరీక్షల నొఇర్వహణకు ఆదేశాలు ఇచ్చారు.

## హర్యానాలో రాజకీయ చదరంగం



- సిఎం పదవికి ఖట్టర్ రాజీనామా
- కొత్త సీఎంగా నయాబ్ సింగ్ సైనీ
- ఎంపిక చేసిన బిజెపి అదిష్టానం
- అభినందించిన బిజెపి శ్రేణులు

మిగతా 2వ పేజిలో..

# పదేళ్ల మోడీ విజయాలు ఇంటింటికీ చేరాలి

- తెలంగాణలో 12 ఎంపి సీట్లు గెలుపు లక్ష్యం కావాలి
- మూడోసారి మోడీ ప్రధాని కావాలన్నదే ప్రజల ఆకాంక్ష
- కాంగ్రెస్, బిఆర్ఎస, ఎఐఎం మూడూ ఒక్కటే
- బిఆర్ఎస్ పదేళ్లపాటు అవినీతితో తెలంగాణను దోచుకుంది
- అవినీతి రహిత భారత్ నిర్మాణమే బీజేపీ లక్ష్యం
- బూత్‌లెవల్ కార్యాకర్తల భేటీలో అమిత్ షా పిలుపు

ప్రధాని మోదీ గత పదేళ్లలో సాధించిన విజయాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్టీ సోషల్ మీడియా వాలంటీర్లకు పిలుపు ఇచ్చారు. వాస్తవాలు వివరించేందుకు సోషల్ మీడియా వాలంటీర్లు కూడా బాధ్యతగా తీసుకోవాలని అమిత్ షా నిర్దేశించారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో మళ్లీ బీజేపీదే అధికారమని అమిత్ షా విశ్వాసం వ్యక్తం చేశారు.



హైదరాబాద్, మార్చి12 (నినాదం న్యూస్) : రాష్ట్రంలో 12 కంటే ఎక్కువ సీట్లు దక్కించుకుంటామని అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. మూడోసారి నరేంద్ర మోదీని ప్రధాన మంత్రిగా చూడాలని ప్రజలు భావిస్తున్నారని అన్నారు. హైదరాబాద్‌లో బీజేపీ సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్‌ల సమావేశంలో అమిత్ షా మాట్లాడారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన భాజపా బూత్ స్థాయి అధ్యక్షుల విజయ సంకల్ప సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సోషల్ మీడియా ద్వారా ప్రతి ఇంటికీ బీజేపీని తీసుకెళ్లాలని సూచించారు. దేశంలో 400 ఎంపీ సీట్లు గెలవడమే బీజేపీ లక్ష్యం అని అన్నారు. ఏప్రిల్, మేలో జరిగే ఎన్నికలతో మళ్లీ అధికారంలోకి బీజేపీ వస్తుందని అన్నారు. తెలంగాణలో బీజేపీ 12 ఎంపీ సీట్లు గెలవాలని ఆకాంక్షించారు. అవినీతి రహిత భారత్ నిర్మాణమే బీజేపీ లక్ష్యం అని.. మిగతా 2వ పేజిలో..




# 16 బిసి కార్పోరేషన్ల ఏర్పాటుకు కేబినేట్ గ్రీన్ సిగ్నల్



**హైదరాబాద్, మార్చి12 (నినాదం న్యూస్) :** 16 కార్పొరేషన్ల ఏర్పాటుకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో సమావేశమైన మంత్రివర్గం పలు అంశాలపై దాదాపు రెండున్నర గంటలసేపు చర్చించింది. ఈ సందర్భంగా 16 బీసీ, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. ముదిరాజ్, యాదవ, మున్నూరు కాపు, పద్మశాలి, మేరు కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఈబీసీలకు రెడ్డి కార్పొరేషన్‌తో పాటు వైశ్య, మైనార్టీ, సంత్‌సేవాలాల్ కార్పొరేషన్ ఏర్పాటుకు తీర్మానం చేశారు.గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల విషయంలోనూ తెలంగాణ కేబినెట్ చర్చించినట్లు తెలుస్తోంది. ప్రొఫెసర్ కోదండరాం, జర్నలిస్ట్ అమీర్ అలీఖాన్ పేర్లను ఎమ్మెల్సీలుగా ప్రతిపాదిస్తూ మరోసారి గవర్నర్ తమిళిసైకి పంపించాలని మంత్రివర్గం తీర్మానించింది. కొత్త రేషన్ కార్డుల జారీకి తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. అర్హులైన వారందరికీ తొందరలోనే తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని నిర్ణయించింది. రేషన్ కార్డు లేకుండా ఆరోగ్యశ్రీ అమలుకు కూడా కసరత్తు చేస్తున్నారు. అలాగే ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లు అందించాలని తీర్మానించింది. రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్ల కోసం రూ.22,500 కోట్లు కేటాయించాలని నిర్ణయించింది. సమావేశానంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు . ఇందులో భాగంగానే మహిళల కోసం అనేక సంక్షేమా పథకాలను తీసుకొస్తున్నామని చెప్పారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఇప్పటికే మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించామని చెప్పారు. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ కూడా ఇస్తున్నామన్నారు. త్వరలో ఔటర్ రింగ్ రోడ్డు చుట్టూ మహిళా రైతు బజార్ల ఏర్పాటు చేస్తామా తెలిపారు. ఇక, మహిళా సంఘాలకు రూ.10లక్షల వరకు బీమా ఇచ్చేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందని వెల్లడించారు. రాష్ట్రంలో ఇండ్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ సర్కార్.. ఈ పథకం అమలు కోసం నిధులను విడుదల చేసింది. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. తొలి విడుతలో మొత్తం నాలుగున్న లక్షల ఇళు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ పథకం అమలు కోసం రూ.22,500కోట్ల నిధులు విడుదల చేశామని తెలిపారు. త్వరలోనే అర్హులందరికీ తెల్ల రేషన్ కార్డులు ఇస్తామని చెప్పారు. బిసి, ఎస్సి, ఎస్సి కులాలకు కొత్త కార్పొరేషన్లు, డిఎస్సి 2008 అభ్యర్థులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించిదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణకు జస్టిస్ పినాకిని చంద్రఘోష్ నేతృత్వంలో కమిటి ఏర్పాటు చేయనున్నట్లు స్పష్టం చేశారు. అలాగే, యాదాద్రి, భద్రాద్రి పవర్ ప్లాంట్ అక్రమాలపై విచారణకు రిటైర్డ్ జడ్జీ నరసింహారెడ్డితో కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. వంద రోజుల్లో విచారణను పూర్తి చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.మరో రెండు రోజుల్లో రైతు బంధు వేస్తామని మంత్రులు స్పష్టం చేశారు. హౌసింగ్ కార్పొరేషన్ పునరుద్దరణ, మహిళా సంఘాలకు రూ.10లక్షల వరకు బీమా, ఔటర్ రింగ్ రోడ్డు చుట్టూ మహిళా రైతు బజార్ల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందని వెల్లడించారు. మరో రెండు రోజుల్లో రైతుబంధు వేస్తామని మంత్రులు స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన ఇరిగేషన్ అవకతవకలపై విచారణ కోసం జస్టిస్ పినాకిని చంద్ర ఘోష్‌తో కమిటీతో విచారణ చేయిస్తారు. వేసవిలో తాగునీటి కోసం ఇబ్బంది లేకుండా జాగ్రత్త తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మహిళా సాధికారత కోసం 15 అంశాలతో ప్రత్యేక కార్యక్రమం కోసం క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని మంత్రులు తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులందరం ఒక టీమ్‌గా పని చేస్తున్నామని అన్నారు. మేము ఎన్నికల కోసం నిర్ణయాలు తీసుకోవడం లేదు. ప్రజల కోసం నిర్ణయాలు తీసుకుంటున్నాం అన్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోపే చెప్పినవి చేస్తున్నాం. బావబామ్మర్దులుజాగ్రత్తగా మాట్లాడాలని కేటీఆర్, హరీశ్‌రావులని ఉద్దేశించి అన్నారు. ఇకనైనా బీఆర్ఎస్ నేతలు ప్రతిపక్ష పాత్ర పోషించాలని అన్నారు. గులాబీ నేతలు రోజూ ప్రభుత్వంపై విమర్శలు చేస్తే ఊరుకోం.వారు మాట్లాడకపోతే మేము ఆర్థిక క్రమశిక్షణతో ఉంటాం అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ లక్ష అబద్దాలు చెప్పాడు అని మంత్రి కోమటి రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపోతే గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ప్రొఫెసర్ కోదండరాం, జర్నలిస్టు అమీర్ అలీఖాన్‌ల పేర్లను కేబినెట్ మరోసారి తీర్మానించింది. హైకోర్టు ఆదేశాలతో ఈ రెండు పేర్లను రాష్ట్ర ప్రభుత్వం మరోసారి గవర్నర్ తమిళిసైకి పంపించనుంది. ఇంతకు ముందు కూడా ఈ పేర్లను ఖరారు చేశారు. గవర్నర్ ఆమోదించారు. ఇక ప్రమాణ స్వీకారమే తరువాయి అనుకున్న సమయంలో కోర్టు చిక్కులు పడ్డాయి. ఇప్పుడు మరోసారి వారి పేర్లనే రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కేబినెట్ సిఫారసు చేస్తోంది. హైకోర్టు ఆదేశాల మేరకు కేబినెట్ మరోసారి పేర్లను సిఫారసు చేసింది.

SMFG Grihashakti
Hayi Asha. Naya Vishwas.


**SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
**(పూర్వపు ఫుల్లర్‌టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)**
కార్పొరేట్ కార్యాలయం: 503 & 504, 5వ అంతస్తు, జి-బ్లాక్, ఇన్‌స్పైర్ బికెసి, బికెసి మెయిన్ రోడ్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (ఈ), ముంబయి- 400051.
రిజిస్టర్డ్ కార్యాలయం: మేఘ్ టవర్స్, 3వ అంతస్తు, ప్లాట్ నెం. 307, న్యూ నెం. 165, పూనమల్లే హై రోడ్, మధురవోయల్, చెన్నై-600095.

**స్థిరాస్తి కొరకు స్వాధీనతా నోటీసు** [(అనుబంధం-IV) (రూల్-8(1)]

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (పూర్వపు ఫుల్లర్‌టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్), ఒక హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ [నేషనల్ హౌసింగ్ బ్యాంక్ వద్ద రిజిస్టర్ చేయబడి (పూర్తిగా ఆర్‌బిఐ సొంతమైన)] (ఇకపై "SMHFC"గా అని రెఫర్ చేయబడును) యొక్క అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద రుణగ్రహీతలకు (పేర్లు క్రింద తెలుపబడ్డాయి) జారీచేసిన డిమాండ్ నోటీసు ప్రకారము సదరు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము మరియు దానిపై వడ్డీతో సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరియున్నారు. కానీ సదరు రుణగ్రహీతలు క్రింద తెలిపిన మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద నాకు సంక్రమించిన అధికారములు వినియోగించుకొనుచూ దిగువ తెలిపిన ఆస్తిని క్రింది సంతకందారు లాంఛనముగా స్వాధీనం చేసుకోవడమైనదని దిగువ తెలిపిన రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి దిగువ తెలిపిన రుణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదని ఒకవేళ జరిపినట్లయితే "SMHFC" వారికి చెందవలసిన క్రింద తెలియజేసిన బకాయి మొత్తము మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. నెం. | రుణగ్రహీత(లు)/ హామీదారు(లు) పేరు రుణ ఖాతా నెం. | సెక్యూర్డ్ ఆస్తుల వివరణ (స్థిరాస్తి) | డిమాండ్ నోటీసు తేది & మొత్తం | లాంఛనముగా స్వాధీనతా తేది |
|---|---|---|---|---|
| 1. | రుణ ఖాతా నెం.: 606107510224297 1. పిట్టల హరీష్ కుమార్, తండ్రి: గోపాల్ పిట్టల 2. పిట్టల చంద్రమణి, తండ్రి: భర్త: నారాయణ చాకల 3. పిట్టల హరీష్ కుమార్ | తెలంగాణ, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా (ఇంతకుముందు రంగారెడ్డి జిల్లాగా పిలవబడినది), ఉప్పల్ మం॥, జిహెచ్ఎంసి ఎల్‌బి నగర్ సర్కిల్ క్రింద, కొత్తపల్లి గ్రా॥, న్యూ మారుతీనగర్ వద్ద సర్వే నెం. 61లో మొత్తం 650 చ॥గ॥ల విస్తీర్ణము గల ప్లాట్ నెం. 34 & 35 నుండి 32.5 చ॥గ॥లు లేదా 27.17 చ॥మీ॥ల విస్తీర్ణము గల భూమి అవిభాజ్యవాటాగాతోపాటు 700 చ॥అ॥ల ప్లింత్ ఏరియా కలిగిన శ్రీ లక్ష్మీ రెసిడెన్సీలో గల రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం. 201 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: స్టెయిర్ కేస్, కారిడార్, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: ఫ్లాట్ నెం. 202, పడమర: ఖాళీ ప్రదేశం. | 15.12.2023 రూ. 10,54,952/- (రూపాయలు పది లక్షల యాభై నాలుగు వేల తొమ్మిది వందల యాభై రెండు మాత్రమే) | 11.03.2024 (లాంఛనప్రాయ స్వాధీనతా) |

సం/-
ప్రదేశం: మేడ్చల్-మల్కాజ్‌గిరి, తెలంగాణ
తేది: 11.03.2024
అధీకృత అధికారి, SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
(పూర్వపు ఫుల్లర్‌టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)



## యాదాద్రిలో ఎలాంటి అవమానం లేదు

నిర్వహించిన సింగరేణి అతిథిగృహ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యాదాద్రి ఘటనపై వివరణ ఇచ్చారు. 'మా ప్రభుత్వం వచ్చాక మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో భాగంగా పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం విజయవంతం కావాలని కోరుకుంటూ యాదగిరిగుట్టలో శ్రీలక్ష్మి నరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు చేశాం. దీనిలో భాగంగా కావాలనే చిన్నపీట మీద కూర్చున్నా. ఉపముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని శాసిస్తున్నా. మూడు శాఖలతో ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తున్నా. ఆత్మగౌరవంతో జీవించే మనిషిని. నన్ను ఎవరూ అవమానించలేదు. అందరూ దీన్ని అర్థం చేసుకోవాలని కోరుతున్నా. సింగరేణి సంస్థను మరింత అభివృద్ధి చేస్తాం. ఈ సంస్థ ఆదాయాన్ని కార్మికులకు, రాష్ట్ర ప్రజలకే చెందేలా చూస్తాం'అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా మరో 10 వందే భారత్ రైళ్లు

కాంగ్రెస్‌పై మరోసారి విమర్శలు చేశారు. స్వాతంత్ర్యానంతరం వచ్చిన ప్రభుత్వాలు రాజకీయ స్వార్థానికి ప్రాధాన్యం ఇచ్చాయని దేశాభివృద్ధిని పట్టించుకోలేదని ఆరోపించారు. అందుకు భారతీయ రైల్వే వ్యవస్థే ఉదాహరణగా చెప్పుకొచ్చారు. దానికి భిన్నంగా పాలన చేస్తున్నట్టు వివరించారు. పలు రైల్వే ప్రాజెక్టు, వందేభారత్ ట్రైన్స్ నేటి యువత ఉజ్వల భవిష్యత్తుకు భరోసా అని ప్రధానమంత్రి మోదీ అన్నారు. తాను అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి పని రైల్వేను ప్రభుత్వ బడ్జెట్‌లో చేర్చడం. దీని వల్ల ఇప్పుడు ప్రభుత్వ నిధులు రైల్వే అభివృద్ధికి వినియోగిస్తున్నామన్నారు. 10 కొత్త రైళ్లలో రెండు విశాఖపట్నం నుంచి ప్రారంభమవుతున్నాయి. దీంతో ఏపీ నుంచి వడిచే వందేభారత్ రైళ్లు మూడుకు చేరుకుంది. కొత్త రైళ్లు పూరీ-విశాఖ, సికింద్రాబాద్-విశాఖపట్నం మధ్య నడుస్తున్నాయి. విశాఖపట్నం స్టేషన్‌లో ఏర్పాటు చేసిన రెండు కొత్త రైళ్లను ప్రధానమంత్రి వర్చువల్‌గా జెండా ఊపి ప్రారంభించారు. దీంతోపాటు వన్ స్టేషన్ వన్ ప్రోడెక్ట్ పేరుతో ఏర్పాటు చేసిన స్టాల్స్ సహా అనేక ఇతర ప్రాజెక్టులను కూడా ప్రధానమంత్రి జాతికి అంకితం చేశారు. 2010లో ఢిల్లీ నుంచి వారణాసి వరకు మొదటి వందే భారత్ రైలును ప్రధాని ప్రారంభించారు. ప్రస్తుతం భారతీయ రైల్వే నెట్‌వర్క్‌లో మొత్తం 41 రైళ్లు వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి. హైదరాబాద్‌లో జరిగిన వర్చువల్ కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.

## రైలు పట్టాలపై జీవితం ప్రారంభించా

కార్యక్రమాలను చేపట్టడం లేదు. ఓట్ల కోసమే భాజపా సర్కారు ఈ చర్యలను చేపట్టిందంటూ కొందరు తప్పుపడుతున్నారు. అవన్నీ ఆరోపణలు మాత్రమే. నా జీవితాన్ని రైలు పట్టాలపైనే ప్రారంభించా. గతంలో మన రైల్వేల పరిస్థితి ఎంతో అధ్వాన్నంగా ఉండేది. ఇప్పుడెల ఉందో ప్రజలు గమనించాలన్నారు. అందుకే ఆ కష్టాల గురించి నాకు బాగా తెలుసు. గత తరాలు అనుభవించిన బాధలను భవిష్యత్తు తరాలకు ఇవ్వకుండా ఉండడమే మోదీ గ్యారెంటీ' అని అన్నారు. పదేళ్లుగా రైల్వేల అభివృద్ధికి భాజపా ప్రభుత్వం ఎంతో కృషి చేసిందన్నారు. గతంతో పోలిస్తే ఆరింతల అధిక మొత్తాన్ని ఖర్చు పెట్టినట్లు తెలిపారు. కేవలం రెండు నెలల్లోనే రూ. 11 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశామని మోదీ పేర్కొన్నారు. ప్రత్యేక రైల్వే బడ్జెట్‌ను నిలిపివేసి కేంద్ర బడ్జెట్‌లో చేర్చామని.. దీన్ని వల్ల ప్రభుత్వ నిధులు రైల్వేల అభివృద్ధికి వినియోగించేలా తోడ్పడుతుందని అన్నారు. అయోధ్య కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 350 ఆస్తా రైళ్ల ద్వారా ఇప్పటివరకు 4.5లక్షల మందికి శ్రీరాముడి దర్శనం కల్పించామని అన్నారు.

## టీఎస్ఆర్టీసీ కొత్తగా 25 ఎలక్ట్రిక్ బస్సులు

**హైదరాబాద్, మార్చి12 (నినాదం న్యూస్) :** గతంలో ఆర్టీసీ సిబ్బంది జీతాల కోసం ఇబ్బంది పడేవారని.. ఆర్టీసీ ఆస్తులను కోల్పోతుందనే ఆందోళన ఉండేదన్నారు. ఆర్టీసీ కార్మికులకు భావ ప్రకటన స్వేచ్ఛ ఉండేది కాదన్నారు. రాష్ట్రంలో సింగరేణి, ఆర్టీసీ సంస్థల్లోనే వేల సంఖ్యలో ఉద్యోగులు ఉంటారని డిప్యూటీ సీఎం అన్నారు. టీఎస్ఆర్టీసీ అభివృద్ధికి ప్రభుత్వ సహాయం అందుతూనే ఉంటుందని స్పష్టం చేశారు. ప్రభుత్వరంగ సంస్థలను కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడుకుంటుందన్నారు. మహాలక్ష్మిగా కీర్తించే మహిళలు గౌరవంగా బస్సులో ప్రయాణిస్తున్నారన్నారు. మహిళల టికెట్ డబ్బులను ప్రభుత్వమే ఇస్తుందని తెలిపారు. ఒక కార్మికుడిలా మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ అభివృద్ధికి కృషి చేస్తున్నారని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు, గృహ జ్యోతి, మహాలక్ష్మి పథకాలను మూడు నెలల్లోనే అమలు చేశామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఆర్టీసీ ఎండీ సజ్జనార్, ఎమ్మెల్యే దానం నాగేందర్, కార్పొరేటర్ విజయారెడ్డి పాల్గొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రయాణికులకు మరింత మెరుగైన సౌకర్యాలు అందించేందుకు సరికొత్త బస్సులను అందుబాటులోకి తెస్తోంది. సంస్థ కొత్తగా 22 ఎలక్ట్రిక్ బస్సులను తీసుకొచ్చింది. హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్డులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఆర్టీసీ ఎండీ సజ్జనార్ జెండా ఊపి ప్రారంభించారు. పాత మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల స్థానంలో 5వందల బస్సులు అందుబాటులోకి రానున్నాయి. అద్దె ప్రతిపాదికన తీసుకుంటున్న 5వందల ఎయిర్ కండిషన్డ్ బస్సులు...ఆగస్టు నాటికి ప్రయాణికులకు సేవలు అందించనున్నాయి. ఛార్జింగ్ కోసం బీహెచ్ఈఎల్, మియాపూర్, కంటోన్మెంట్, హెచ్‌సీయూ, రాణిగంజ్ డిపోల్లో 33 కేవీ పవర్ లైన్లను ఆర్టీసీ తీసుకుంది. నగరంలోని అన్ని రూట్లలోనూ ఏసీ బస్సులు నడవనున్నాయి. మరోవైపు ఆర్టీసీ సొంతంగా... 565 డీజిల్ బస్సులు సమకూర్చుకోవాలని నిర్ణయించింది. 300 మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులు, 140 ఆర్డినరీ బస్సులు, 125 మెట్రో డీలక్స్‌లు ఉండనున్నాయి. ఈ బస్సులన్నింటిలో మహిళలలు ఉచిత ప్రయాణించవచ్చు. ఇప్పటికే ఫిబ్రవరి నెలలో 100 కొత్త బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తెలిపారు. ఇందులో మహాలక్ష్మి పథకం కోసం 90 ఎక్స్‌ప్రెస్ బస్సులను కేటాయించామన్నారు. హైదరాబాద్--శ్రీశైలం మార్గంలో తొలిసారి 10 ఏసీ రాజధాని సర్వీసులను నడుపుతున్నామన్న ఆయన, ఆర్టీసీ చాలా ఆరోగ్యంగా ఉందని, దానికి కారణం ప్రభుత్వమేనని కొనయాడారు. ఆర్టీసీ ఉద్యోగులు ఏడేళ్లుగా ఎదురు చూస్తున్న 21 శాతం ఫిట్ మెంట్ ప్రకటించినందుకు సీఎం, డిప్యూటి సీఎం, మంత్రులకి సజ్జనార్ ధన్యవాదాలు చెప్పారు. ప్రభుత్వం ఇప్పటికే చాలా కొత్త బస్సులు విడుదల చేసిందన్న ఆర్టీసీ ఎండీ, ఇప్పుడు మరో 22 కాలుష్యరహిత బస్సులు ప్రవేశపెట్టడం సంతోషంగా ఉందన్నారు. కొత్త ప్రారంభించిన ఎలక్ట్రికల్ నాన్ ఏసీ బస్సులు మహాలక్ష్మి పథకానికి అనుసందానం చేస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే మహాలక్ష్మి పథకంతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తుండటంతో...ఆర్టీసీ బస్సులు అన్ని కిక్కిరిసిపోతున్నాయి.

## పకడ్బందీగా పదోతరగతి పరీక్షలు

**హైదరాబాద్, మార్చి12 (నినాదం న్యూస్) :** ఈ క్రమంలోనే ఈసారి కఠిన ఆంక్షలతో పదో తరగతి పరీక్షలను నిర్వహించనున్నారు పరీక్షా కేంద్రాలవద్ద నో సెల్ ఫోన్ జోన్స్ ను ఏర్పాటు చేశారు. పరీక్ష జరిగేంత వరకూ అవసరమైతే జామర్లతో సిగ్నల్స్ ఆఫ్ చేయించే యోచనలో అధికారులు ఉన్నారు. విద్యార్థులు, ఇన్విజిలేటర్లు, స్క్వాడ్, సిబ్బందికి ఫోన్లను అందుబాటులో లేకుండా చూడనున్నారు. రూల్స్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. పరీక్ష కేంద్రం నుంచి ప్రశ్న పత్రాలు బయటికి వెళ్లకుండా, మాస్ కాపీయింగ్ జరుగకుండా కట్టుదిట్టంగా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. గత ఏడాది జరిగిన ఘటనల నేపథ్యంలో ఈసారి పక్కాగా పరీక్షలు నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 18 నుంచి ఏప్రిల్ 2 వరకు పదోతరగతి పరీక్షలు జరగనున్నాయి. 5.80 లక్షల మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారు. పదో తరగతి పరీక్షల నిర్వహణపై అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ ఆదేశాలు జారీ చేశారు. పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ క్రమంలో మార్చి 18 నుంచి పదోతరగతి పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో అధికారులు పకడ్భందీగా ఏర్పాట్లు చేశారు. ముఖ్యంగా సెల్‌ఫోన్ల వినియోగంపై అధికారులు కఠిన ఆంక్షలు విధించారు. గతేడాది వాట్సాప్‌లో ప్రశ్నపత్రాలు హల్‌చల్ చేసిన నేపథ్యంలో అధికారులు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. పరీక్షాకేంద్రాలను 'నో సెల్‌ఫోన్' జోన్లుగా ప్రకటించారు. పరీక్ష సిబ్బంది, స్క్వాడ్ సహా ఇతర అధికారులందరికీ ఈ నిబంధనలు వర్తిస్తాయి. ఇక తనిఖీలకు వచ్చే అధికారులు, కలెక్టర్లు, పోలీస్, విద్యాశాఖ ఉన్నతాధికారులు సెంటర్లల్లోకి సెల్‌ఫోన్లు తీసుకెళ్లడాన్ని అనుమతించరు. వీరు తమ సెల్‌ఫోన్లను పరీక్ష కేంద్రం వెలుపలే పెట్టాల్సి ఉంటుంది. పోలీసులు తనిఖీలు చేసిన తర్వాతే లోపలికి అనుమతిస్తారు. ఒకవేళ ఎవరైనా ఈ నిబంధనలు ఉల్లంఘించి సెల్‌ఫోన్లతో విధులకు హాజరైతే వారిని సస్పెండ్‌చేస్తారు. పేపర్ లీకేజీలకు పాల్పడితే ఉద్యోగం నుంచి తొలగిస్తారు. పరీక్షల నిర్వహణకు రాష్ట్ర వ్యాప్తంగా 2,676 పరీక్షాకేంద్రాలను ఏర్పా టు చేశారు. ఆయాతేదీల్లో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. అయితే సైన్స్ పరీక్షకు మాత్రం ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.50 వరకు, ఒకేషనల్ కోర్సుకు ఉదయం 9.30 నుంచి 11.30 గంటల వరకు పరీక్ష జరుగుతాయి. పరీక్షల నిర్వహణ దృష్ట్యా రాష్ట్రస్థాయిలో కంట్రోల్ రూంను ఏర్పాటు చేశారు. విద్యార్థులు ఏమైనా సమస్యలుంటే 040 -23230942 నంబర్‌ను సంప్రదించవచ్చు. ఈ పరీక్షల నిర్వహణ దృష్ట్యా ఇప్పటికే 12 మంది ఉన్నతాధికారులను జిల్లాస్థాయి అబ్జర్వర్లుగా నియమించారు. విద్యార్థుల హాల్‌టికెట్లను ఇప్పటికే స్కూళ్లకు పంపించగా, విద్యార్థులు నేరుగా వెబ్‌సైట్ నుంచి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకునే అవకాశాన్నిచ్చారు. విద్యార్థులు హాల్‌టికెట్ చూపిస్తే ఆర్టీసీ బస్సుల్లో పరీక్షాకేంద్రాల సమీప స్టేషన్ వరకు ఉచితంగా ప్రయాణించవచ్చు. ఇప్పటికే ఎస్సెస్సీ బోర్డు నామినల్‌రోల్స్, ఫొటో అటెండెన్స్ షీట్లు జిల్లాలకు చేర్చగా, తాజా గా ఓఎమ్మార్, ప్రశ్నపత్రాలు, సమాధానాల రాసే పేపర్లు, బుక్‌లెట్‌లను జిల్లాలకు పంపిస్తున్నది.పదోతరగతి పబ్లిక్ పరీక్షల హాల్‌టిక్కెట్లు మార్చి 7న విడుదలైన సంగతి తెలిసిందే. అధికారిక వెబ్‌సైట్‌లో హాల్‌టికెట్లను అందుబాటులో ఉంచారు. పదోతరగతి రెగ్యులర్ విద్యార్థులతోపాటు, ప్రైవేట్, ఓపెన్ స్కూల్, ఒకేషనల్ విద్యార్థుల హాల్‌టికెట్లను కూడా విడుదల చేశారు. తమతమ పాఠశాలల లాగిన్ వివరాలతోపాటు.. తమ పేరు, జిల్లా పేరు, పాఠశాల పేరు, పుట్టిన తేదీ వివరాలు నమోదుచేసి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. షెడ్యూలు ప్రకారం మార్చి 18న ఫస్ట్ లాంగ్వేజ్, మార్చి 19న సెకండ్ లాంగ్వేజ్, మార్చి 21న థర్డ్ లాంగ్వేజ్, మార్చి 23న మ్యాథమెటిక్స్, మార్చి 26న ఫిజికల్ సైన్స్, మార్చి 28న బయలాజికల్ సైన్స్, మార్చి 30న సోషల్ స్టడీస్ పరీక్ష నిర్వహించనున్నారు. ఇక ఏప్రిల్ 1న ఓరియంటల్ పేపర్-1, ఒకేషనల్ కోర్సులకు, ఏప్రిల్ 2న ఓరియంటల్ పేపర్-2 పరీక్ష నిర్వహించనున్నారు.

## సిఎఎ చట్టంపై సుప్రీంలో కేసు

**న్యూఢిల్లీ, మార్చి12 (నినాదం న్యూస్) :**కేంద్రప్రభుత్వం తెచ్చిన సీఏఏ చట్టానికి వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ చట్టాన్ని అమలు చేయకుండా స్టే విధించాలని కోరుతూ కేరళకు చెందిన ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. సీఏఏ వల్ల నిర్దిష్ట మతాలకు మాత్రమే పౌరసత్వం దక్కుతుందని కోర్టు దృష్టికి తీసుకెళ్లింది. ఇది ప్రాథమికంగా రాజ్యాంగ విరుద్ధమని పిటిషన్‌లో పేర్కొంది. మరి ఈ పిటిషన్‌ను సుప్రీంకోర్టు విచారణకు స్వీకరిస్తుందా లేదా.. అన్నది ఆసక్తిగా మారింది. ఒక వేళ సుప్రీంకోర్టు విచారణకు స్వీకరిస్తే ఎలాంటి తీర్పు వస్తుందో చూడాలి. మరోవైపు పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ) అమలు నిబంధనలను కేంద్రం నోట్గి÷ చేయడంపై విపక్షాలు భగ్గుమన్నాయి. లోక్‌సభ ఎన్నికల ముందు సీఏఏ అమలు చేయడాన్ని ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ సహా తృణమూల్, సీపీఐ, ఆప్, సమాజ్‌వాదీ, డీఎంకే తదితర పార్టీలు తప్పుపట్టాయి. లోక్‌సభ ఎన్నికలకు ముందు కేంద్రంలోని బీజేపీ సర్కారు పౌరసత్వ సవరణ చట్టం-2019 (సీఏఏ)ను అమల్లోకి తీసుకొచ్చింది. ఇందుకు సంబంధించి కేంద్ర హోం మంత్రిత్వ శాఖ సోమవారం సాయంత్రం గెజిట్ విడుదల చేసింది. ఆ వెంటనే దేశమంతా సీఏఏ అమల్లోకి వచ్చింది. మతపరమైన హింస కారణంగా 2014 డిసెంబర్? 31 కంటే ముందు బంగ్లాదేశ్, పాకిస్తాన్, నుంచి భారత్‌కు వచ్చిన ముస్లిమేతర శరణార్థులకు పౌరసత్వం ఇచ్చేందుకు లైన్ క్లియర్ అయింది.

# మారుతున్న రాజకీయ సమీకరణాలు

### వేం నరేందర్ రెడ్డితో గుత్తా అమిత్ భేటీ - కాంగ్రెస్‌లో చేరుతారని ప్రచారం - భువనగిరి టిక్కెట్ కోసం యత్నాలు

హైదరాబాద్:శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఆయన తనయుడు అమిత్ రెడ్డి కాంగ్రెస్ వైపు చూస్తున్నట్టు తెలుస్తోంది. మంగళవారం ఉదయం గుత్తా అమిత్ రెడ్డి ప్రభుత్వ సలహాదారు, సీఎం రేవంత్ రెడ్డి సన్నిహితుడు వేం నరేందర్ రెడ్డి ఇంట్లో ప్రత్యక్షమయ్యారు. కాంగ్రెస్ టికెట్ కోసమే అమిత్ రెడ్డి భేటీ అయ్యారనే చర్చ మొదలైంది. నల్లగొండ టికెట్ ను ఇప్పటికే కాంగ్రెస్ అధినాయకత్వం జానారెడ్డి కుమారుడు కుందూరు రఘువీర్ రెడ్డికి ప్రకటిచింది. భువనగిరి స్థానాన్ని పెండింగ్ లో పెట్టింది. అమిత్ రెడ్డి భువనగిరి టికెట్ ఆశిస్తున్నట్టు తెలుస్తోంది. ఇందులో భాగంగానే వేం నరేందర్ రెడ్డిని కలిసినట్టు ప్రచారం జరుగుతోంది. బీఆర్ఎస్ టిక్కెట్ ఇచ్చేందుకు సిద్ధమైనా వెనుకడుగు అమిత్ వేస్తున్నట్లు తెలుస్తోంది. గుత్తా అమిత్‌కు నల్లగొండ లేదా భువనగిరి టిక్కెట్ ఇచ్చేందుకు బీఆర్ఎస్ సిద్ధమైనప్పటికీ బీఆర్ఎస్ లో ఉన్న స్థానిక రాజకీయాల కారణంగా ఆయన తన కుమారుడ్ని కాంగ్రెస్‌లోకి పంపాలని నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తోంది. మాజీ మంత్రి జగదీశ్ రెడ్డితో గుత్తా వర్గయులకు సరిపడటం లేదు. టిక్కెట్ ఇచ్చినా జగదీష్ రెడ్డి వర్గం సహకరించదన్న కారణంగా వారు బయటకు రావాలని అనుకుంటున్నట్లుగా తెలుస్తోంది. అయితే భువనగిరి టిక్కెట్ ను కాంగ్రెస్ రెడ్డి వర్గానికి కేటాయిస్తుందా లేదా అన్నదానిపై స్పష్టత లేదు. శాసనమండలి చైర్మన్ గా ఉన్న గుత్తా సుఖేందర్ రెడ్డి కూడా పార్టీ మారితే బీఆర్ఎస్ పార్టీకి పెద్ద దెబ్బ అనుకోవచ్చు. ఎందుకంటే అసెంబ్లీలో ఓడిపోయినా.. ఇప్పటికీ తెలంగాణ శాసనమండలిలో... బీఆర్ఎస్ కే మెజార్టీ ఉంది. కీలకమైన బిల్లులు ఏమైనా మండలికి వచ్చినప్పుడు ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టే అవకాశం ఉంటుంది. ఇప్పుడు మండలి చైర్మన్ కూడా కాంగ్రెస్ వైపు మారిపోతే ఇబ్బంది పోతుంది. గుత్తా సుఖేందర్ రెడ్డి, ఆయన కుమారుడు పార్టీ మారకుండా ఉండేందుకు కేటీఆర్ సంప్రదింపులు జరుపుతున్నారు. అయితే గుత్తా కుటుంబీకులు స్పందించడం లేదని తెలుస్తోంది. బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయినప్పటి నుండి గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటోంది. రెండు జాతీయ పార్టీలు బలంగా కనిపిస్తుండటంతో ఆ పార్టీల వైపు మొగ్గుతున్నారు.

# హర్యానాలో రాజకీయ చదరంగం

చండీఘడ్ : సార్వత్రిక ఎన్నికల ముంగిట హరియాణాలో అనూహ్య రాజకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. తాజాగా కీలక రాజకీయ పరిణామం చోటుచేసుకుంది. బీజేపీ నేత మనోహర్ లాల్ ఖట్టర్ రాష్ట్ర ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. మంగళవారం ఉదయం రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయను కలిసిన అనంతరం రాజీనామా చేశారు. ఆయన బాటలోనే క్యాబినెట్ మంత్రులు కూడా తమ పదవులకు రాజీనామాలు చేశారు. ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న దుశ్యంత్ చౌతాలా సారధ్యంలోని జేజేపీతో లోక్‌సభ ఎన్నికల్లో సీట్ల సర్దుబాటు విషయంలో విభేదాలు రావడం ఈ పరిస్థితికి కారణమైంది. కాగా కొన్ని రోజులుగా కూటమిలో చీలికలు వచ్చే అవకాశం ఉందంటూ కథనాలు వెలువడుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజా పరిణామం చోటుచేసుకుంది. హర్యానా అసెంబ్లీలో మొత్తం 90 అసెంబ్లీ స్థానాలు ఉండగా 40 మంది ఎమ్మెల్యేలున్న బీజేపీ అతిపెద్ద పార్టీగా ఉంది. స్వతంత్ర ఎమ్మెల్యేల తో కలిసి తిరిగి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవచ్చునని బీజేపీ విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. కాగా గత అసెంబ్లీ ఎన్నికల తర్వాత దుశ్యంత్ చౌతాలా నేతృత్వంలోని జేజేపీతో బీజేపీ పొత్తు కుదుర్చుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఎంపీ సీట్ల విషయంలో బీజేపీ, జేజేపీ (జననాయక్ జనతా పార్టీ) కూటమిలో ఇబ్బందులు తలెత్తడంతో ఖట్టర్ పదవి నుంచి తప్పుకొన్నారు. ఈ క్రమంలో అసెంబ్లీలో సంపూర్ణ మెజార్టీ ఉన్న బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుంది. వెంటనే కొత్త ముఖ్యమంత్రిని ఎన్నుకోనున్నారు. బీజేపీఎల్పీ సమావేశం నిర్వహించి తదుపరి సీఎం అభ్యర్థిపై నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. రేసులో నయబ్ సైనీ ఉన్నట్లు సమాచారం. తాజా పరిణామాలతో ఇండిపెండెంట్ ఎమ్మెల్యేల తో బీజేపీ రాష్ట్రంలో సొంతంగా ప్రభుత్వం ఏర్పాటు చేయాలని భావిస్తోంది. హరియాణా అసెంబ్లీలో 90 స్థానాలుండగా సర్కారు ఏర్పాటుకు 46 సీట్లు అవసరం. 2019 అసెంబ్లీ ఎన్నికల తర్వాత బీజేపీకి మెజారిటీ తక్కువగా రావడంతో జననాయర్ జనతా పార్టీతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. బీజేపీకి 41, జేజేపీకి 10, కాంగ్రెస్ కు 30 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. దీంతో పాటు బీజేపీకి ఆరుగురు స్వతంత్రులు, ఒక హర్యానా లోఖిత్ పార్టీ ఎమ్మెల్యే గోపాల్ కందా మద్దతు కూడా ఉంది. దీంతో జేజేపీ విడిపోయిన తర్వాత కూడా బీజేపీకి 48 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉంటుందని లెక్క తేలుతోంది. హర్యానాలో బీజేపీ సీనియర్ నేత, సీఎం మనోహర్ లాల్ ఖట్టర్ రాజీనామా నేపథ్యంలో కొత్త సీఎంకు సంబంధించిన అధికారిక ప్రకటన కూడా పార్టీ నుంచి వెలువడింది. హర్యానా కొత్త సీఎంగా నయాబ్ సింగ్ సైనీని ఎంపిక చేసినట్లు ప్రకటించింది. ఈ నేపథ్యంలో సైనీ సాయంత్రం 5 గంటలకు హర్యానా సీఎంగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. నయాబ్ సింగ్ సైనీ ప్రస్తుతం హర్యానా బీజేపీ అధ్యక్షుడు, కురుక్షేత్ర లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఎంపీగా ఉన్నారు. సైనీ జనవరి 25, 1970న అంబాలాలోని చిన్న గ్రామమైన మిజాపూర్ మజ్రాలో కుటుంబంలో జన్మించారు. ఆయన ముజఫర్‌పూర్‌లో బి.ఆర్. అంబేద్కర్ బీహార్ విశ్వవిద్యాలయం నుంచి. బీఏ, ఎల్ఎల్‌బీ డిగ్రీలు పొందారు. అతను రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌లో కూడా గతంలో చేరారు.

ఆ తర్వాత అతను మనోహర్ లాల్ ఖట్టర్‌ను కలుసుకుని, అతనిచే ప్రభావితమయ్యారు. ఆ తర్వాత అతను బీజేపీలో చేరి అంబాలా కంటోన్మెంట్‌లో అధ్యక్షుడితో సహా పార్టీలో అనేక పదవుల్లో పనిచేశారు. నయాబ్ సింగ్ సైనీకి 1996 నుంచి బీజేపీతో అనుబంధం ఉంది. 2002లో భారతీయ జనతా పార్టీ యువమోర్చా, అంబాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 2005లో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడిగా పనిచేశారు. 2009లో భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా హర్యానా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. సైనీ 2010లో నారాయణ్ గఢ్ నుంచి మొదటిసారి ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత 2014లో ఈ ప్రాంతం నుంచి ఎమ్మెల్యే అయ్యారు. ఆ క్రమంలోనే 2015లో మనోహర్ లాల్ ఖట్టర్ ప్రభుత్వంలో రాష్ట్ర మంత్రిగా పనిచేశారు. 2019లో కురుక్షేత్ర స్థానం నుంచి లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి నిర్మల్ సింగ్‌పై 3.85 లక్షల ఓట్లతో విజయం సాధించారు. మనోహర్ లాల్ ఖట్టర్‌కు సైనీ అత్యంత సన్నిహితుడు. బీజేపీ సీనియర్ నేత మనోహర్ లాల్ ఖట్టర్ సీఎం పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఆయనతో పాటు మొత్తం క్యాబినెట్ రాజీనామా చేసింది. శాసనసభాపక్ష నేతగా నయాబ్ సింగ్ సైనీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే సుభాష్ సుధా తెలిపారు. సైనీ పేరును ప్రతిపాదించగా, ఆ మీటింగ్ నుంచి అనిల్ విజ్ వెళ్లిపోయారు. కొత్త క్యాబినెట్‌లో ఆయనకు మంత్రి పదవి దక్కడం అనుమానంగానే ఉన్నది. కేంద్రమంత్రి అర్జున్ ముండా పరిశీలకుడిగా వచ్చారు.

# సిఏఏతో ప్రజలకు నష్టం లేదు

ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ అన్నారు. అస్సాం రాష్ట్రంలో నెలకొన్న ఆందోళనలపై ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ స్పందించారు. ఈ చట్టంతో లక్షల మంది అస్సాంలోకి ప్రవేశిస్తారనే భయాలు ప్రజల్లో నెలకొ నడంపై మాట్లాడారు. అవసరమైతే తాను రాజీనామా చేయడానికైనా సిద్ధమేనని ప్రకటించారు. శివసాగర్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ' నేను అస్సాం పుత్రుడిని. నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్ (ఎన్ఆర్‌సీ)కి దరఖాస్తు చేయకుండా ఒక్కరికైనా కొత్త చట్టం కింద పౌర సత్వం లభిస్తే.. మొదట వ్యతిరేకించే వ్యక్తిని నేనే. ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తా. ఈ చట్టాన్ని వ్యతిరేకించేవారు చెప్పే వారి మాటలు నిజమా.. కాదా అనే విషయం పోర్టల్‌లో ఉన్న డేటానే చెప్పనుంది' అని పేర్కొన్నారు. అదే సమయంలో సీఏఏ కొత్త చట్టమేమీ కాదని చెప్పారు. గతంలోనే రాష్ట్రంలో అమల్లోకి వచ్చిందన్నారు. అవసరమైన వారు నిర్దేశిత పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

వీధుల్లోకి రావడం వల్ల ఏ ప్రయోజనం లేదని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం సీఏఏ చట్టాన్ని అమల్లోకి తెస్తున్నట్లు ప్రకటించింది. దీంతో 16 పార్టీల కూటమైన అస్సాం యూవోఎఫ్ఏ ఆందోళనలకు పిలుపునిచ్చింది. దీంతో అప్రమత్తమైన ఆ రాష్ట్ర పోలీసులు వివిధ పార్టీలకు నోటీసులు జారీ చేశారు. ఎట్టి పరిస్థితుల్లో ఆందోళనలు చేపట్టకూడదని.. శాంతిభద్రతలకు సహకరించాలని కోరారు. దీనికి విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తిస్తే చర్యలు చేపడతామన్నారు. సున్నితమైన ప్రదేశాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. చెక్‌పోస్టుల వద్ద భద్రతను పెం చారు. 2019లో ఈ చట్టాన్ని ప్రకటించిన సమయంలో గువాహటీ సహా పలు ప్రాంతాల్లో హింసాత్మక ఆందోళనలు చోటుచేసుకొన్నాయి. మరికొన్ని రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ విడుదల కానుందన్న ప్రచారం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం సోమవారం సీఏఏను బయటకు తీసింది. పాకిస్థాన్, బంగ్లాదేశ్, నుంచి భారత్‌కు శరణార్థులుగా వచ్చిన ముస్లిమేతరులకు పౌరసత్వం కల్పించేలా నోటిఫికేషన్ జారీ చేసింది. దీనిప్రకారం 2014 డిసెంబర్ 31కి మందు ఈ మూడు దేశాల నుంచి వచ్చిన హిందువులు, క్రైస్తవులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పార్సీలకు దీని కింద పౌరసత్వం ప్రసాదిస్తారు.

# ఖబర్దార్ చల్లా... ఎమ్మెల్యే రేవురిని విమర్శించే స్థాయా నీది ?

- పదవి అడ్డం పెట్టుకొని కోట్లు కూడా పెట్టావు
- స్వార్థ రాజకీయాలతో సర్పంచ్లను ఆగం చేసినవ్..
- మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మొలుగూరి..



**పరకాల మార్చి 12 (నినాదం న్యూస్):** తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ పదేళ్ల రాక్షస పాలనలో పార్టీలు మారి పదవి అడ్డం పెట్టుకొని కోట్లు కూడా పెట్టుకుని గ్రామాల ప్రధమ పౌరులను రోడ్డున పడేసిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ని విమర్శించే స్థాయ నీది అని పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం పరకాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీను ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ మీడియా సమావేశానికి ముఖ్యఅతిథిగా పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో సమైక్యవాది పార్టీలో పనిచేసిన తెలంగాణ సాధించిన తర్వాత నీ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం తెలంగాణ పార్టీలో చేరిన అధర్మారెడ్డి నీవు పార్టీ మారిన వారిని విమర్శించడం విడ్డురమని అన్నారు. నీలాంటి స్వార్థపరులను పరకాల ప్రాంతంలో ఉండకూడదనే ఉద్దేశంతో ప్రజలందరూ నిన్ను ఓడించారని ఈ ప్రాంతంతో సంబంధం లేని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకున్నారని గుర్తు చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో నియోజకవర్గంలో ప్రతి గ్రామపంచాయతీ సర్పంచులు 50 నుండి 80 లక్షల అప్పులపాలై పురుగుల మందే శరణ్యం అంటున్న పాలకుల ఆవేదన నీకు తెలియలేదా నీతో వెన్నంటు ఉన్న నీ సర్పంచ్ లే నిన్ను తిట్టుతున్నానని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు గడవకముందే ఐదు గ్యారంటీలు అమలు చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ప్రజలకు అండగా ఉంటూ ప్రజలకు ఉపయోగపడే సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడమే ప్రభుత్వ ఏకైక లక్ష్యం అని అన్నారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో నడిచేది దొరల పాలన కాదు అని ప్రజా పాలన అని ప్రజలే పాలన కొనసాగిస్తున్నారని ఇది ధర్మారెడ్డి నువ్వు గుర్తు చేసుకోవాలని అన్నారు రాబోయే మున్సిపాలిటీ ఎన్నికలలో పరకాలలో నీ తరఫున ఏ అభ్యర్థిని పెట్టిన డిపాజిట్ కూడా రాదు అని అది గుర్తు చేసుకోవాలని తెలిపారు. ఇప్పుడున్న పరిస్థితులలో నువ్వు పార్టీ మారి బిజెపి వైపు కాంగ్రెస్ వైపు వెళ్లాలని చూస్తే నీకు పుట్టగతులు ఉండవని ఐదేళ్లు ప్రతిపక్షంలో ఉండి కాంగ్రెస్ పార్టీ చేసే అభివృద్ధి ఏమిటో చూడాలని అన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికలలో వరంగల్ పార్లమెంట్ నుండి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కరువయ్యారని తెలిపారు. ఇంకోసారి కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే చల్లా ధర్మారెడ్డి ఖబర్దార్ అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పరకాల మండలం కాంగ్రెస్ అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, కౌన్సిలర్లు పంచగిరి జయమ్మ, కౌన్సిలర్లు ఒంటేరు సారయ్య, ఏకు రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్గూరి రాజేశ్వరరావు, ఓంటేరు రామ్మూర్తి, పసుల రమేష్, నల్లెలు అనిల్, మార్క రఘుపతి, కోడపాక కర్ణాకర్, ఎర్రబెల్లి భాస్కర్ రెడ్డి, పావుశెట్టి వెంకన్న, పల్లెబోయిన శ్రీనివాస్, గూడెం కృష్ణమూర్తి, నారగోని కుమారస్వామి, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

బ్యాంక్ ఆఫ్ బరోడ
Bank of Baroda
(పూర్వపు దేనా బ్యాంక్)
ఎం.జి. రోడ్ బ్రాంచ్: నెం. 2-1-60-63 & 2-1-145/146, గ్రౌండ్ ఫ్లోర్, జై గణేష్ సైకిల్ స్టోర్ ప్రక్కన, ఎం.జి. రోడ్, సికింద్రాబాద్-500003.

ఆభరణాల వేలం కొరకు రుణగ్రహీతకు నోటీసు

దిగువవారికి, శ్రీ తిరుమల క్రాంతి కిరణ్, తండ్రి: తిరుమల హయగ్రీవ చార్యులు, డోర్ నెం. 12-1-493/ఎ/4/3, డై బాగ్ ఆసిఫ్‌నగర్, హైదరాబాద్-500028.
సర్,
విషయం: మీ బంగారు రుణ ఖాతా నెంబ. 1) 66550600001462, 2) 66550600001461, 3) 66550600001447, 4) 66550600001429, 5) 66550600001413, 6) 66550600001407.
పైన పేర్కొన్న ఖాతాలలోని బకాయిలను తిరిగి చెల్లించమని మిమ్ములను కోరుతూ 30.01.2024 మరియు 15.02.2024న లేఖలను పంపియున్నాము. కానీ మీ నుండి ఎటువంటి సానుకూల స్పందన రానందుకు మేము చింతిస్తున్నాము.
మీరు చెల్లించాల్సిన బకాయి చార్జీలతో సహా 27.03.2024 (తేదీ) లోగా చెల్లించి తనఖా పెట్టబడిన సెక్యూరిటీలను విడిపించుకొనవలసిందిగా సూచించుచున్నాము. విఫలమైన ఎడల తేది: 28.03.2024న ఉ./సా. 11.00 గంIలకు లేదా ఏదేని ఇతర బ్యాంకుకు అనువైన తేదీన ఎటువంటి తదుపరి సమాచారము లేకుండా, బ్యాంకు యొక్క ఖచ్చితమైన నిర్ణయాధికారంతో, బ్యాంకు యొక్క ఆవరణలో పబ్లిక్ వేలం లేదా ప్రైవేటుగా మీ యొక్క ఖర్చులపై మీచే తనఖా పెట్టబడిన సెక్యూరిటీలను బ్యాంకు వేలం వేయును. వేలం ఖర్చు & చార్జీలు మీరు చెల్లించవలసి ఉంటుందని గమనించగలరు.
తేది: 12.03.2024, ప్రదేశం: హైదరాబాద్ — సం/- చీఫ్ మేనేజర్, బ్యాంక్ ఆఫ్ బరోడ

JUBILEE HILLS MERCANTILE CO-OPERATIVE URBAN BANK LTD.
PLOT NO.A-32, ROAD NO.5, JUBILEE HILLS, HYDERABAD-500096.
(Regd. T.A. No.1445)

NOTICE OF 2ND ANNUAL GENERAL BODY MEETING FOR THE YEAR 2023-24

The 2nd Annual General Body Meeting for the year 2023-24 of our Bank will be held on 27th Mar '2024 (WENESDAY) at 11.30 A.M in the Bank premises (Plot No.A-32, Road No.5, Opp Film Chambers, Film Nagar, Jubilee Hills, Hyderabad-96) to transact the following business.

AGENDA

1) To approve admission of members, allotment of additional shares, transfer of shares, withdrawal and refund of share capital from 01/09/2023 to 28/02/2024.
2) To approve all investments/withdrawals/loans raised/Securities sold/made from 01/09/2023 to 28/02/2024.
3) To approve the loans sanctioned from 01/09/2023 to 28/02/2024.
4) To review all overdue loans and loans covered under legal action.
5) Amendments to Bye Laws if any.
6) To consider any other matter/subject with the permission of Chair.

All Share holders are hereby requested to make it convenient to attend the meeting positively.

(BY ORDER OF THE BOARD OF DIRECTORS)
Place: Film Nagar — Sd/- SUNKARA SRIVATSAVA
Date: 05-03-2024 — CHAIRMAN

జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో

## గెలుపు దిశగా బిఆర్ఎస్ పార్టీ

**దీన్ని అడ్డుకోవడానికి ఇలాంటి తప్పుడు ప్రచారాలు.**
**మండల పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ నజీర్ అహ్మద్**



**కేసముద్రం మార్చి 12 (నినాదం న్యూస్):** మంగళవారం రోజున కేసముద్రం మండల విలేకరులతో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ నజీర్ అహ్మద్ మాట్లాడుతూ మహబూబాబాద్ నియోజకవర్గపు మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ ఎట్టి పరిస్థితుల్లో వేరే పార్టీలో చేరే సమస్య లేదని ఆరు నూరైనా ప్రకృతి వికటించిన ఎట్టి పరిస్థితుల్లో చేరే సమస్య లేదని కుండ బద్దలు కొట్టినట్టు చెప్పుచున్నాం. వివిధ ఎలక్ట్రానిక్ మీడియా ప్రచార మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్న ప్రచారాలు తప్పని, వీటిని బి ఆర్ఎస్ కార్యకర్తలు అసలు నమ్మొద్దని విజ్ఞప్తి చేస్తున్నాం. ప్రజలకు కూడా ప్రత్యేకమైన విజ్ఞప్తి ఇలాంటి మీడియా చేసే ప్రచార అంచనాలను నమ్మొద్దని విజ్ఞప్తి చేస్తు న్నాం. ఇలాంటి ట్రోల్స్ ను కేసముద్రం బి ఆర్ఎస్ మండల పార్టీ, కేసముద్రం మండల ప్రజాప్రతినిధులు ఎంపీపీ, వైస్ ఎంపీపీ, జడ్పిటిసి , సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, నామినేటెడ్ చైర్మన్లు , డైరెక్టర్స్, మండల కమిటీ సభ్యులు , గ్రామ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు ,మండల, గ్రామ అనుబంధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు,ముఖ్య కార్యకర్తలు, ముఖ్య నాయకులు, అందరూ కలిసిముక్తకంఠంతో ఖండిస్తున్నా ము. కావాలని కొంతమంది మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ పై కొంతమంది నాయకులు కావాలని కుట్రజేసి మీడియా వాళ్లకు తప్పుడు సమాచారం ఇచ్చి మీడియా వాళ్లతో ప్రచారం చేసి అతనిని బదనాం చేద్దామని కుట్ర పన్నినారు. ఈ విధంగాప్రచారం చేస్తున్నారు దీనిని అందరూ గమనించి పరిగణలోకి తీసుకోవద్దని కేసముద్రం మండల బి ఆర్ఎస్ పార్టీ విజ్ఞప్తి చేస్తుంది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ నజీర్ అహ్మద్, మండల ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ వైద్య రత్న అవార్డు గ్రహీత సుంకు రమేష్‌ను

## ఘనంగా సన్మానించిన ఆదర్శనగర్ కాలనీవాసులు



**కాటారం, మార్చి 12 నినాదం న్యూస్ :** జాతీయ వైద్య రత్న అవార్డు గ్రహీత సుంకు రమేష్ ను కాటారం ఆదర్శనగర్ వాసులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ పంతకాని సమ్మయ్య మాట్లాడుతూ డాక్టర్ సుంకు రమేష్ కరోనా సమయం లో ప్రాణాలు సైతం లెక్క చేయకుండా ప్రజలకు సేవ చేయడం గొప్ప విషయం అన్నారు. అలాగే వారు స్వచ్ఛందంగా హెల్త్ క్యాంపులు నిర్వహించడం ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహనా కల్పించడం ఆనందకర విషయం అన్నారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు తీసుకోవాలని కొనియాడారు. ఈ అవార్డు తీసుకోవడం మన కాలనీ వాసులకు ఎంతో గర్వకారణం అని వారి సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ పంతకాని సమ్మయ్య, ఆదర్శ నగర్ కాలనీ అధ్యక్షులు ఆత్మకూరి కుమార్ , బొమ్మన మల్లరెడ్డి, మడక లచ్చిరెడ్డి, ఎండీ రజాక్, హట్కర్ రమేష్ నాయక్, శ్రీనివాస్ రెడ్డి, ఎడ్ల సతీష్, మధుకర్ రెడ్డి, గణపతి రెడ్డి, పెండ్యాల శ్రీనివాస్, రేపాల వేణుగోపాల్, సునీల్ రెడ్డి, శ్రీధర్, రాధికా, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## విందు భోజనం హోటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 12 (నినాదం న్యూస్) :** నగరంలోని కంటేశ్వర్ బైపాస్ రోడ్ లోని రిలయన్స్ మాల్ కాంప్లెక్స్ లో ఏర్పాటుచేసిన విందు భోజనం హోటల్ ను అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్, నగర మేయర్ నీతూ కిరణ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ మంత్రి మాండ వెంకటేశ్వరరావు విచ్చేసి ప్రారంభించారు. భోజన ప్రియుల కోసం నగరంలో విశాలమైన విందు భోజనం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. వెజ్ అండ్ నాన్ వెజ్ సెక్షన్ లలో కొత్త రకాల వంటకాలను ఇష్టపడే వారికోసం ఆహ్లాదకరమైన వాతావరణం లో పసందైన విందు భోజనాన్ని నగర ప్రజలకు అందించాలని ఉద్దేశంతో యాజమాన్యం రాజశేఖర్, బి.శరత్, కె .వాసు దేవ రావు లు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ అజార్ కిసాన్ రావు, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కేశ వేణు,కాంగ్రెస్ సేవాదల్ జిల్లా అధ్యక్షులు వైశాక్షి సంతోష్, ప్రముఖ వ్యాపారి కాటిపల్లి నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ లీడర్ గడిల శ్రీ రాములు, నగర కార్పొరేటర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ నియామకాల డిఎస్సి కోసం

## జగిత్యాల జిల్లాలో ఉచిత కోచింగ్

**జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రాజ్ కుమార్**



**జగిత్యాల, మార్చి 12 ( నినాదం న్యూస్ ):** జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాలకు చెందిన షెడ్యూల్డు కులాల అభ్యర్థులకు 05-04-2024 నుండి 14-06-2024 వరకు 2 నెలల కాలానికి ఉపాధ్యాయ నియామకాల డి.ఎస్.సి కొరకు ఉచిత రెసిడెన్సియల్ కోచింగ్ ను తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డు కులాల స్టడీ సర్కిల్ ను జగిత్యాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేస్తోందని ఇందుకోసం ఆన్ లైన్ లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రాజ్ కుమార్ తెలిపారు. అభ్యర్థులు డైట్ లేదా బి ఎడ్ నందు ఉత్తీర్ణత కలిగి ఉండాలన్నారు. టెట్ (టీచర్స్) ఎలిజిబిలిటి టెస్ట్ నందు కూడా తప్పనిసరిగా ఉత్తీర్ణులై ఉండాలన్నారు. జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాలకు చెందిన అర్హత కలిగిన షెడ్యూల్డు కులాలకు చెందిన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రాజ్ కుమార్ తెలిపారు.

ఆందోళన చెందవద్దు...

## నీటి సమస్య పరిష్కారానికి కృషి..

**ప్రతి గ్రామంలో బోర్లు వేసేందుకు ప్రభుత్వం సిద్ధం..**





**కోదాడ,మార్చి12(నినాదం న్యూస్):** అనంతగిరి మండల వ్యాప్తంగా గ్రామాలలో ఎటువంటి నీటి సమస్యలు లేకుండా ప్రజల అవసరాలకు,దాహం తీర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి,మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆదేశాలతో ప్రతి గ్రామంలో మినరల్ డెవలప్మెంట్ ఫండ్ నుండి బోర్లు వేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మంగళవారం ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆదేశాల మేరకు అమీనాబాద్,పాతగోల్ తండా ఆవాస గ్రామం మీట్యాతండా,వసంతపురం ఆవాస గ్రామం తెల్లబండతండా,త్రిపురవరం గ్రామాలలో కేవలం కొద్ది రోజుల లోపే పూర్తిస్థాయిలో బోర్లు వేస్తామని హామీ ఇచ్చారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని,నీటి సమస్య పరిష్కారానికై మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి నిత్యం చొరవ చూపుతున్నారని వారు పేర్కొన్నారు.ప్రజలు ఎవరూ ఆందోళన చెందవద్దని మండల వ్యాప్తంగా నీటి సమస్య పరిష్కారం అవుతుంద న్నారు.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు నాయక్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగుల్ మీరా,మండల యూత్ ప్రధాన కార్యదర్శి నాగేంద్రబాబు, ఆయా గ్రామాల గ్రామ శాఖఅధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**మధ్యాహ్న భోజన పథకం పరిశీలన...**

మండల పరిధిలోని త్రిపురవరం జడ్పీహెచ్ఎస్ పాఠశాల నందు మధ్యాహ్నం భోజన వంటకాలను పరిశీలించిన అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. పిల్లలకు ప్రభుత్వం మెనూ ప్రకారం భోజనం అందించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత ఉపాధ్యాయులను కోరారు. వారి వెంట మండల యూత్ అధ్యక్షులు నాగుల్ మీరా,యూత్ ప్రధాన కార్యదర్శి నాగేంద్రబాబు,దస్తగిరి, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# నియోజకవర్గ గ్రామాలను దశలవారీగా అభివృద్ధి చేస్తా

- అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు
- తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి పాలనలో ఇందిరమ్మ రాజ్యం స్థాపిస్తాం





**సుల్తానాబాద్, మార్చి 12 (నినాదం న్యూస్):** పెద్దపల్లి నియోజకవర్గ గ్రామాలను దశలవారీగా అభివృద్ధి చేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుం ట విజయ రమణారావు ధీమా వ్యక్తం చేశారు. ఈ మేరకు పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం శి వపల్లి గ్రామంలో ఎలిగేడు ఆర్ బి.రోడ్డు నుండి శివపల్లి గ్రామ పంచాయతీ వరకు నూతన బి.టి రోడ్ నిర్మాణం కోసం 2 కోట్ల డిఎంఎఫ్ టి నిధు లతో,అలాగే నూతన అంతర్గత సీ.సీ రోడ్డు మ హాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం 15 లక్షల రూపాయల నిధులతో,నర్సాపూర్ గ్రామంలో నూతనంగా నర్సాపూర్ నుండి ర్యాకల్ దేవ్‌పల్లి వరకు బిటి రోడ్డు నూతన నిర్మాణం కోసం 2కోట్ల డీఎంఎఫ్‌టి నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను పెద్దపల్లి ఎమ్మెల్యే శంకుస్థా పన, ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ రాజ్యం కొ నసాగుతుందని, గ్రామాలలో దశలవారీగా అభి వృద్ధి చేస్తానని, పేదలందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ జడ్పీ ఛైర్పర్సన్ రేణుక,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ నాయకులు దుగ్యాల సంతోష్‌రావు,ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామాల ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

# ప్రజలకు ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను పరిచయం చేసిన ఎస్ఐ వంశీధర్

**ఇసుక మాఫియాల గుండెల్లో గుబులు పుట్టిస్తున్న ఎస్ఐ.**
**అభిమానానికి ,ఆత్మీయతకు మంచి గుర్తింపును సాధించిన ఎస్ వంశీధర్..**
**లా అండ్ ఆర్డర్ కాపాడడంలో తనకి తనే సాటి.**



**కేసముద్రం మార్చి 13, (నినాదం న్యూస్):** మండలంలో ఆయనంటే చెదరని ముద్ర వేస్తున్నారు, ప్రజలందరిలో మంచి గుర్తింపును సాధించారు. ఆరోపణలు, విమర్శలు ఎదుర్కొని అధికారిగా నిలుస్తున్నారు. ప్రభుత్వ శాఖల్లో కొంతోగొప్ప మంచివాళ్లు ఉన్నారు అనడంలో ఆయన ఆదర్శంగా నిలుస్తున్నారు. మంచికి మారుపేరు గా అక్రమార్కుల గుండెల్లో గుబులు పుట్టించే అధికారిగా ఆయన నిలుస్తున్నారు. ఈయనే సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలిస్ వంశీధర్, కేసముద్రం ఎస్ఐగా పదవీ బాధ్యతలు తీసుకున్న నాటి నుంచి విశేష సేవలు ప్రజలకు అందిస్తున్నారు. లాబీంగ్ మాఫియాను ఆమడదూరంలో ఉంచుతారాయన. చట్టానికి లోబడే పనులు చేస్తానంటూ తేల్చి చెప్తారు. ఎవరు ఏ స్థాయి వారైనా నిబంధనలకు లోబడి పని చేస్తానంటూ.. సుతిమెత్తగా చెప్పడంలో ఆయనకు ఆయనే సాటి. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం ఎస్ఐ వంశీధర్ ప్రజల్లో చెరగనిస్థానాన్ని సంపాదించారనడంలో అతిశయోక్తి లేదు. ఫ్రెండ్లీ పోలిసింగ్కు మండలంలో తనదైన మార్క్ ను వేసుకుంటున్నారు. అన్నివర్గాల ప్రజలతో కలివిడిగా మెదులుతూ... అన్ని రకాల ప్రజా సంఘాల, రాజకీయ నాయకులతో సఖ్యతను పాటిస్తున్నారు. ఇవాల్టి వరకు కేసముద్రంలో తనకు శత్రువునంటూ ఎరుగలేదు ఎస్ఐ వంశీధర్. ఉద్యోగం పట్ల భక్తి శ్రద్ధలతో పనిచేసే ఏకైక అధికారి అనడంలో ఆయనకు ఆయనే సాటి. ఎస్ ఐ వంశీధర్ స్వగ్రామం వరంగల్ జిల్లా కంఠాత్మకూర్ , 2015 బ్యాచ్ లో ఆర్ఎస్ఐగా బాధ్యతలు చేపట్టారు. 2022లో గూడూరు ఎస్ ఐ గా పని చేసి తదుపరి కేసముద్రం ట్రాన్స్ఫర్ అయ్యారు. కేసము ద్రంలో వీరు నిబద్ధతగల అధికారిగా పేరు ప్రఖ్యాతలు పొందారు. ఒక కంటితో అవినీతిపరుల కు అక్రమా ర్కులకు నిద్ర లేకుండా చేస్తూ, సామాన్య ప్రజానీకం ప్రశాంతంగా జీవించడాన్ని రెండవ కంటితో పర్యవేక్షిస్తున్నారు. ఉన్నత విద్యను చదువుకున్న ఈయన.. ప్రభుత్వ ఉద్యోగంలో స్థిరపడి పేదరికాన్ని రూపుమాపేం దుకు కృషి చేయాలని సంకల్పించారు. అదే లక్ష్యంతో కష్టపడి చదివిన వంశీధర్.. ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించారు. ఎస్ఐగా వంశీధర్ కేసముద్రంలో మార్క్ చూపెడుతున్నరు కేసము ద్రం మండలం ఎస్ఐ గా వంశీధర్., మండలంలోని అన్ని వర్గాల ప్రజలకు.. సేవలు అందిస్తున్నారు. పేద కుటుంబాలు అక్రమార్కుల అన్యాయాలు భరించలేక ఎస్ఐ చెంతకు వచ్చిన వారికి అండగా నిలుస్తున్నారు. ఆపదలో ఉన్నవారికి ఆపద్బాంధవుడిగా నిలుస్తున్నారు. లాబీయింగ్ అసలు తానే ఇవ్వరని పేరుంది. చట్టాలను అతిక్రమించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తారు. ఇటీవలి కాలంలో.. ఎలక్షన్ కోడ్లో కేసముద్రం పరిధిలో క్రియాశీలకంగా వ్యవహరించారు. ఎన్నికల నియామవలిని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుని.. అక్రమ నగదును నిలువరించారు. ఓటర్లను ప్రభావితం చేసే ఏ కార్యకలాపాన్నైనా.. ఉక్కుపాదంతో అణచివేశారు. మండల పరిధిలో అక్రమ బెల్లం రవాణా, నాటు సారాయి తయారు నివారణలో ముఖ్యభూమిక పోషించారు. గ్రామీణ ప్రాంతాల్లో అనేకమంది నాటు సారాయికి. అలవాటు పడి... అనారోగ్య భారిన పడుతున్న కుటుంబాలను చూసి చలించిపోయిన ఎస్ఐ వంశీధర్.. మండల పరిధిలోని అనేక గ్రామాల్లో సాధ్యమై నంత వరకు నాటు సారాపై ఉక్కుపాదం మోపారు. బీద ప్రజల ప్రశంసలు అందు కున్నారు. తమ పై అధికారుల ఆదేశాల మేరకు లా అండ్ ఆర్డర్ ను కాపాడడం లో తనకి ఎవరు సాటి అనే రీతిలో పనిచేస్తున్నారు.

ఇక రాజకీయ పలుకుబడి ఉండి పొలిటికల్ పవర్ చూపించే వారిపట్ల కూడా తనదైన శైలిలో వారికి సమాధా నం ఇస్తున్నారు వంశీధర్. ఈయన సేవలను చూసిన ఉన్నతాధికారులు... వంశీ ధర్ ని అభినందిస్తున్నారు. భూ వివాదాలతో స్టేషన్ మెట్లు ఎక్కిన వారిని కేసుల వరకు వెళ్లకుండానే రాజీలు వారు చేసుకోలని కౌన్సిలింగ్ ఇచ్చి సయోధ్యకుదురు స్తున్నారు. మండల పరిధిలో,, రాజకీయ నాయకుల మన్ననలు పొందుతున్నారు. యువజన సంఘాలతో స్నేహభావంతో ఉండి.. వారిని సామాజిక సేవవైపు పయ నించేలా చేస్తున్నారు. గ్రామాల్లో యువత సామాజిక సేవలు చేసేందుకు ప్రోత్సాహం ఇస్తున్నారు. పేద విద్యార్థులకు చేయూతనివ్వడంలో ఆయన ముందు ఉన్నారు. ఈ విధంగా సామాజిక సేవలో ఎస్ఐ వంశీధర్ గ్రాండ్ మార్కు పొందారు.

IN THE COURT OF HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE CUM I ADDL. METROPOLITAN MAGISTRATE, AT MALKAJGIRI

O.S. No. 175 OF 2024

BETWEEN :
Gottumukkula Papaiah Sastry & others ...Plaintiffs
AND
The Tahsildar, Malkajgiri Mandal, Medchal-Malkajgiri District and All Concerned
....Defendants
To,
All Concerned

Please take notice that the above named plaintiffs have filed the above suit seeking to declare them as legal heirs of Late Gottumukkula Rama Brahmananda Rao, who died intestate on 30/09/2010 and the same is posted to 20-03-2024 for your appearance before the said Hon'ble Court at 10.30 am. Any person or persons who have interest in the above suit may implead themselves in the aforesaid suit as Legal Heir(s) of Late Gottumukkula Rama Brahmananda Rao may enter their appearance either in person or through their counsel along with documentary proof, failing which the matter will be decided ex-parte.

(BY ORDER OF THE HON'BLE COURT )
Sd/-
K. ROHIT, Advocate,
1-1-65, Santosh Nagar,
Malkajgiri,
Hyderabad-500 047.
Cell : 8121828998

## సంపాదకీయం

# బిజెపి గొంతులో పచ్చివెలక్కాయ ?



ఎన్నికల బాండ్ల వ్యవహారంలో సుప్రీం ధర్మాసనం ఇచ్చిన ఆదేశాలు రాజకీయ పార్టీల గొంతులో పచ్చివెలక్కాయ పడ్డట్లు అయ్యింది. వివరాలు వెల్లడించాలని ఎస్‌బిఐని ఆదేశించిన నేపథ్యంలో ఇప్పుడు ఏం జరుగుతుందో అని దేశమంతా ఆసక్తిగా చూస్తోంది. రాజకీయ పార్టీలకు ఎన్నికల బాండ్ల రూపంలో గుప్తనిధులను సమకూర్చిపెట్టే విధానానికి ఏకైక వ్యవహర్తగా, కర్తగా ఉన్న స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాకు సోమవారం సుప్రీంకోర్టుకు పెద్ద షాక్ ఇచ్చింది. ఎన్నికల బాండ్ల వివరాలను ఎన్నికల సంఘానికి అందచేయాలని ఆదేశించింది. ఇది గుప్తంగా ఉంచాల్సిన అవసరం లేదని పేర్కొంది. దీనికి గడువు ఇవ్వాల్సిన అవసరం కూడా లేదని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. ఇది ఓరకంగా ప్రజాస్వామ్యంలో ఓ గట్టి నిర్ణయంగా చూడాలి. రాజకీయ పార్టీలు వివిధ వ్యాపారాఉల, వాణిజ్య వర్గాల నుంచి డబ్బులు పోగేసుకుని ఎన్నికల్లో కర్చు పెట్టి అధికారంలోకి రాగానే ఇష్టారీతిన వ్యవహరిస్తున్నాయి. రాజ్యాంగవ్యతిరేకం అంటూ ఫిబ్రవరి 14న ఆ విధానాన్ని కొట్టివేసి, వాటి అమ్మకాలను నిలిపివేసిన సుప్రీం కోర్టు, గత నాలుగేళ్లలో అమ్మినబాండ్లు, వాటిని కొన్నవారి సమస్త సమాచారాన్ని ఎన్నికల సంఘానికి మార్చి 6వ తేదీలోగా బ్యాంక్ అందించాలనీ, ఈసీ ఆ వివరాలను మార్చి 13లోగా బహిర్గతపరచాలనీ ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ తీర్పు వెలువడిన మూడు వారాలకు, గడువుకు కేవలం రెండు రోజుల ముందు, ఈ ప్రక్రియ అత్యంత సంక్లిష్ట మైనదనీ జూన్ 30 వరకూ గడువు పెంచాలనీ సుప్రీంకోర్టుకు ఎస్‌బీఐ విన్నవించుకుంది. సార్వత్రిక ఎన్నికల్లోగా ఈ బాండ్ల సంగతి తేల్చి, గోప్యతను ఛేదించి, సమస్త వివరాలను ప్రజలకు అందించాలని సుప్రీంకోర్టు సంకల్పిస్తే, ఎస్‌బిఐ ఇప్పుడు ఆ సదాశయాన్ని వమ్ముచేయడానికి ప్రయత్నిస్తున్నది. కోర్టు ఆదేశాలకు కట్టుబడి ఉన్నానని అంటూనే ఎన్నికలు ముగిసేవరకూ రహస్యాన్ని దాచాలనుకుంటోంది. ఈ క్రమంలో ఇక లాభం లేదనుకున్న సుప్రీం వెంటనే వివరాలు సమర్పించాలని, గోప్యతకు ఆస్కారం లేదని కఠినంగానే ఆదేశించింది. వివరాలు వెల్లడించడానికి గడువు ఇవ్వాల్సిన అవసరమేముందని సుప్రీం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ అన్నారు. సుప్రీం తీర్పును వమ్ము చేయకండి, అడ్డదారులు తొక్కకండి అని విపక్షపార్టీ నేతలతో సహా న్యాయకోవిదులు, మేధావులు అప్పట్లోనే ప్రభుత్వానికి విన్నవించుకున్నారు. మోదీ ప్రభుత్వం ఆర్డినెన్సుతో తీర్పును వమ్ముచేయ వచ్చునని కొందరు అనుమానించారు. ఇప్పుడు బ్యాంకును అడ్డుపెట్టుకొని మోదీ ప్రభుత్వం కొత్త కుట్రలకు తెరదీసిందన్న విమర్శలు బలంగా వినిపించాయి. ఎన్నికల బాండ్ల పథకం రాజ్యాంగ విరుద్ధమైనదని, ఏకపక్షంగా వుందని పేర్కొంటూ భారత అత్యున్నత న్యాయస్థానం ఆ పథకాన్ని రద్దు చేసింది. రాజకీయ అవినీతిని చట్టబద్దం చేసేందుకే బిజెపి ఈ ఎన్నికల బాండ్ల పథకాన్ని రూపొందించిన వాస్తవాన్ని దృష్టిలో పెట్టుకుంటే ఈ తీర్పు మోదీ ప్రభుత్వానికి రుచించదు. తీర్పు అమలును దెబ్బ తీసేందుకు ఎస్‌బిఐ ద్వారా ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్న విమర్శలు ఉన్నాయి. 2019 ఏప్రిల్ నుండి కొనుగోలు చేసిన ఎన్నికల బాండ్ల వివరాలన్నింటినీ తప్పనిసరిగా బహిర్గతం చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. తాజా తీర్పు మేరకు ఈ నెల 15 కల్లా వెబ్‌సైట్లో పొందు పర్చాల్సి ఉంటుంది. బాండ్లను కొనుగోలు చేసిన వివరాలు, కొనుగోలు చేసిన వ్యక్తి పేరు, బాండ్ల విలువ వంటి వివరాలను అందచేయాలని కోరింది. ఆ వివరాలన్నింటినీ మార్చి 12కల్లా ఎన్నికల కమిషన్‌కు వెల్లడించాలని కోరింది. అయితే ఈ ఎన్నికల బాండ్ల లావాదేవీలకు సంబంధించిన వివరాలను వెల్లడించ డానికి మరికొంత సమయం కావాలంటూ ఎస్‌బిఐ మార్చి 4వ తేదీన సుప్రీంను ఆశ్రయించింది. జూన్ 30 వరకు గడువు కావాలని కోరింది. అంటే చెప్పిన పని పూర్తి చేయాలంటే ఎస్‌బిఐకి సుప్రీంకోర్టు ఇచ్చిన 21 రోజుల గడువుకు బదులుగా మరో 116 రోజులు కావాలని పేర్కొంది. అంటే లోక్‌సభ ఎన్నికలయ్యే వరకు ప్రజలు ఎన్నికల బాండ్ల వివరాలను తెలుసుకోకుండా చేయాలన్నదే దాని ఉద్దేశం. ఎస్‌బిఐ డిజిటలైజ్ చేయబడిన బ్రాంచిలో ఏ వ్యక్తి లేదా సంస్థ బాండ్‌ను కొనుగోలు చేసినా వెంటనే అది డిజిటల్‌గానే నమోదవుతుంది. బేరర్ బాండ్‌ను మరే ఇతర ఎస్‌బిఐ బ్రాంచీల్లోనైనా డిపాజిట్ చేయవచ్చు. దానికి కూడా డిజిటల్ రికార్డు వుంటుంది. అందువల్ల, ఎస్‌బిఐ కేవలం కుంటి సాకులు, బూటకపు కారణాలు చెప్పిందన్న విషయం స్పష్టమవుతోంది. దీంతో సుప్రీం గడువుకు ముందే గట్టి హెచ్చరిక చేసింది. దీనిని బయట పెట్టాల్సిందేనని పేర్కొంది. వివరాలు వెల్లడించాల్సిందేనని అటు ఎస్‌బిఐ తో పాటు, ఇసికి కూడా ఆదేశాలు ఇచ్చింది. ఇది ఓ రకంగా పాలక బిజెపికి మింగుడు పడని వ్యవహారంగా చూడాలి. ఇప్పటివరకు జారీ చేసిన, ఉపయోగించుకున్న ఎన్నికల బాండ్ల వివరాలు ప్రచురితం కాకుండా అడ్డుకోవడానికి మోదీ ప్రభుత్వానికి, పాలక బిజెపికి అనేక కారణాలు వున్నాయి. పైగా పరస్పరం ఇచ్చిపుచ్చుకునేందుకు వెసులుబాటు కల్పించేలా ఈ పథకాన్ని రూపొందించారంటూ కోర్టే స్వయంగా వ్యాఖ్యానించింది. బిజెపి అందుకున్న ఎన్నికల బాండ్ల వివరాలను ప్రచురించడం వల్ల బహిర్గతమయ్యే కోణం మరొకటి వుంటుంది. గత ఐదు ఆర్థిక సంవత్సరాల్లో బిజెపికి దాదాపు రూ.335 కోట్లు కార్పొరేట్ విరాళంగా ఇచ్చిన కంపెనీలు కనీసం 30 వున్నాయని ఓ అధ్యయనం వెల్లడించింది. ఒకసారి ఎన్నికల బాండ్ల వివరాలు బయటకు వస్తే, ముడుపులు తీసుకుని అవినీతికి పాల్పడినందుకు ప్రతిగా ఏమిచ్చారో నిర్ధారణ అవుతుంది. కేంద్ర దర్యాప్తు సంస్థల బలవంతపు చర్యలు, బ్లాక్‌మెయిలింగ్ ఎత్తుగడల ద్వారా నిధులు ఎలా వసూలు చేస్తున్నారో తెలిసి పోతుంది. దేశాన్ని డిజిటల్ ఇండియాగా మార్చేసిన తరువాత కూడా ఈ కాస్తంత సమాచారానికే నెలలకొద్దీ సమయం అడుగుతుండడం అనుమానాలను రేకెత్తిస్తోంది. దశాబ్దాల క్రితమే బ్యాంకులు రాతకోతలు వదిలేసి, కంప్యూటర్ల వాడకం ఆరంభిస్తే, డిజిటల్ లావాదేవీల్లో అగ్రస్థానంలో ఉన్న ఓ అతిపెద్ద బ్యాంకు ఎన్నికల బాండ్ల లావాదేవీలకు మాత్రం కాగితాలనే వాడటం ఆశ్చర్యం. మొత్తంగా సుప్రీం ధర్మాసనం తాజా ఆదేశాలతో ఇక వివరాలు వెల్లడించక తప్పదు. తెలుసుకునే హక్కు కూడా దేశప్రజలకు ఉంది.

# ఆంధ్ర చారిత్రక నాటక పితామహుడు కోలాచలం



Kolachalam Srinivasa Rao

ఆంధ్ర నాటక రంగానికి ఆధునిక తను ప్రసాదించిన వారిలో ఎన్నదగిన వారు కోలాచలం శ్రీనివాసరావు, ధర్మవరం రామ కృష్ణమాచార్యులు. ఆధునిక ఆంధ్ర నాటక రంగానికి విశిష్ట సేవలు అందించిన ఈ ఇరువురు బళ్ళారికి చెందిన వారే కావడం విశేషం. కోలాచలం శ్రీని వాసరావు (మార్చి 13, 1854 – జూన్ 20, 1919) ప్రముఖ న్యాయవాది. నాటక కర్త, నాట క శాల నిర్మాత, కవి, పరిశోధ కులు, బహు భాషా వేత్త, సంఘ సంస్కర్త, తెలుగు సాహిత్య సేవకులు. కోలాచలం శ్రీనివాసరావు తెలుగు నాట సాహిత్యానికి, తెలుగు నాటక రంగానికి చేసిన సేవ అనన్య సామాన్యం. అనితర సాధ్యం. తెలుగు నాటక కర్తలలో ఉత్తమ శ్రేణి నాటక కర్తగా ప్రసిద్ధులు, నాటక రచనా ప్రయోగాల్లో విజయం సాధించిన వారు. సంఘంలోని దురాచారాలను నిర్మూలించి సంఘ సంస్కరణం చేయ డం, వినోదంతో పాటు ప్రజలకు నీతిని బోధిం చడం, హాస్యం సమ్మిళితం చేసి ప్రేక్షకుల హృద యాలను చూరగొనడం, వీటికి తోడు ప్రధా నంగా ప్రజలకు చారిత్రక నాటకాల ప్రదర్శనవల్ల చరిత్ర తెలియ చేయాలన్నది ఆయన లక్ష్యాలు. చారిత్రక రచనలు, సంఘానికి సంబంధించిన రచనలు సమాజానికి అత్యవ సరమని భావించి ఆ దిశగా కృషి చేశారు. అందుకే ఆయన చారిత్రక నాటక పితామహునిగా పేరెన్నిక గన్నారు. తెలుగు నాటకరంగ అభ్యుదయ, వికాసాలకు తమ జీవితాన్ని అంకితం చేసిన కోలాచలం శ్రీనివాసరావు మల్లినాథ సూరి వంశీయులు. ఆయన పూర్వీకులు విజయనగర సంస్థాన పండితులు. నాటక సాహిత్యాన్ని స్వాధ్యయనం చేశారు. ఆయన 1854 సంవత్సరం, మార్చి 13న బళ్ళారి జిల్లాలోని హంపి వద్ద కమలాపురం గ్రామంలో అచ్చమ్మ, సేతుపతి శాస్త్రి దంపతులకు జన్మించారు. చిన్న వయసులోనే తెలుగు, కన్నడ, సంస్కృత మరియు ఆంగ్ల భాషలలో పట్టు సాధించారు. 1876లో ఎఫ్.ఏ పరీక్ష ఉత్తీర్ణులై, అనంత పురం జిల్లా గుత్తిలో రెవిన్యూ ఇన్స్పెక్టరుగా పనిచేశారు. 1881లో అనంతపుర మండలం డిప్యూటి కలెక్టరు దగ్గర దివానుగా ఉద్యోగం చేశారు. 1888లో జాతీ యోద్యమ పిలుపునందుకొని ఉద్యోగం వదిలి రెండవ తరగతి ప్లీడరు పరీక్షలో ఉత్తీర్ణుడై బళ్ళారి లో న్యాయవాద వృత్తిని చేపట్టారు. అప్పటి నుండి ఆయన సాహితీ వ్యాసంగంకు అంకితం అయి నారు. వృత్తిరీత్యా న్యాయవాది అయినా, నాటక కళ అంటే అత్యంత అభిమానం. రాసిన తళ్ళి కోట యుద్ధంలో కీర్తి శేషుడైన రామరాజు కథ ఆధారంగా ఆయన రామరాజు చరిత్ర చారిత్రక రచన చేశారు. మైసూరు రాజ్యము, ప్రతాపా క్బరీయము కూడా చారిత్రక రచనలే. ఆయన భారతదేశం లోనే కాక ఇతర దేశాల నాటకాల చరి త్రలను పరిశోధించి ప్రపంచ నాటక చరిత్ర (ది డ్రమాటిక్ హిస్టరీ ఆఫ్ ది వర్ల్డ్) అనే గ్రంథాన్ని ఆంగ్ల భాషలో రాశారు. తెలుగులో సునందినీ పరిణయము, సుఖమంజరీ పరిణ యము మొదలైన నాటకాలు రాశారు. తెలుగులో మొదటి చారిత్రక నాటకం రాసింది కూడా ఆయనే. భగవద్గీత 18 అధ్యాయా లు సవిమ ర్శగా పఠించి ప్రతి అధ్యాయాన్ని వచనంగా ప్రకటించారు. వ్యవహారిక భాషోద్యమానికి వ్యతిరేకుడు. చారిత్రక నాటకాలకు జీవం పోసి, ఆంధ్ర చారిత్రక నాటక పితామహు డన్న పేరు గాంచ డమే కాకుండా, సుమనోరమా సభా నాటక సంస్థను స్థాపించిన, తెలుగు నేలపై ప్రప్రథ మంగా వాణీ విలాస నాటక శాలను బళ్లారిలో నిర్మించిన ఘనత కూడా ఆయనదే. దేశంలో తొలి ప్రపంచ నాటక చరిత్ర అనే గ్రంథం ఆంగ్లంలో రచించిన గొప్పతనం ఆయనకే చెందుతుంది భారతీయ. నాటక సాహిత్య నిర్మాతలలో ప్రాతః స్మరణీయులుగా నిలిచి పోయారు కోలాచలం శ్రీనివాసరావు. ఆయన , 1919 జూన్ 23న ఈ లోకాన్ని వదిలి వెళ్లారు.

రామ కిష్టయ్య సంగన భట్ల, 9440595494


# ధూమపానం చేసే వారికే కాదు... పక్కవారికీ ప్రమాదమే..!!



–"పొగాకు విశ్వవ్యాప్తంగా ప్రధాన ప్రజారోగ్య ప్రమాదాలలో ఒకటిగా పరిగణించబడుతుంది దేశంలో సంవత్సరానికి ఎనిమిది లక్షల మంది మరణాలకు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా బాధ్యత వహిస్తుంది. పొగాకు సంబంధిత వ్యాధుల చికిత్స ఉత్పాదకత కోల్పోవడం వల్ల నష్టపోతున్నట్లు కూడా కనుగొనబడింది." సుప్రీం కోర్ట్ ఆఫ్ ఇండియా (మురళీ ఎస్ దేవరా వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో) ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం మార్చి 13న నో స్మోకింగ్ డే జరుపుకుంటారు. ఈ రోజు ధూమపానం యొక్క విధ్వంసక ప్రభావాల గురించి అవగాహన కల్పించడానికి మరియు ధూమపానం అలవాటు ఉన్నవారికి దీని వలన కలిగే నష్టాలు గురించి తెలిపే రోజు. ధూమపానం క్యాన్సర్, గుండె జబ్బులు, స్ట్రోక్, ఊపిరితిత్తుల వ్యాధులు, మధుమేహం మరియు దీర్ఘకాలిక అబ్స్ట్రక్టివ్ పల్మనరీ వ్యాధులకు కారణమవుతుంది. ధూమపానం క్షయ, కొన్ని కంటి వ్యాధులు మరియు రుమటాయిడ్ ఆర్థరైటిస్‌తో సహా రోగనిరోధక వ్యవస్థ యొక్క సమస్యల ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. సెకండ్‌హ్యాండ్ పొగ కారణంగా పెద్దవారిలో స్ట్రోక్, ఊపిరితిత్తుల క్యాన్సర్ మరియు కరోనరీ హార్ట్ డిసీజ్‌లకు కారణమవుతుంది. సెకండ్‌హ్యాండ్ పొగకు గురైన పిల్లలు ఆకస్మిక శిశు మరణ సిండ్రోమ్, తీవ్రమైన శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్లు, మధ్య చెవి వ్యాధి, మరింత తీవ్రమైన ఆస్తమా, శ్వాసకోశ లక్షణాలు మరియు ఊపిరితిత్తుల పెరుగుదల మందగించే ప్రమాదానికి కారణం. ప్రపంచవ్యాప్తంగా చైన్ స్మోకర్లుగా ఉన్నవారిలో దాదాపు సగం మంది పొగాకు వాడకం వల్ల తలెత్తే ఆరోగ్య సమస్యల కారణంగా మరణిస్తున్నారు. మొత్తం హృదయ సంబంధ మరణాలలో 25% మరియు ఊపిరితిత్తుల వ్యాధుల వల్ల సంభవించే మరణాలలో 75% ధూమపానం వల్ల జరుగుతున్నాయి. పొగాకు ప్రతి సంవత్సరం 8 మిలియన్ల కంటే ఎక్కువ మందిని చంపుతుంది. ఇందులో 1.3 మిలియన్ల మంది పొగతాగని వారు సెకండ్ హ్యాండ్ పొగకు గురవుతున్నారు. ప్రపంచంలోని 1.3 బిలియన్ల పొగాకు వినియోగదారులలో 80% మంది తక్కువ మరియు మధ్య-ఆదాయ దేశాలలో నివసిస్తున్నారు. 2020లో ప్రపంచ జనాభాలో 22.3% మంది పొగాకును ఉపయోగిస్తున్నారు. వీరిలో 36.7% పురుషులు మరియు 7.8% మహిళలు ఉన్నారు. పొగాకు మహమ్మారిని పరిష్కరించడానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ సభ్య దేశాలు 2003లో ఫ్రేమ్‌వర్క్ కన్వెన్షన్ ఆన్ టుబాకో కంట్రోల్ని ఆమోదించాయి. ప్రస్తుతం 182 దేశాలు ఈ ఒప్పందంలో భాగస్వాములుగా ఉన్నాయి. పొగాకు వినియోగం కారణంగా భారతదేశంలో ప్రతి సంవత్సరం 1 మిలియన్ కంటే ఎక్కువ మంది పెద్దలు మరణిస్తున్నారు. ఇది మొత్తం మరణాలలో 9.5% శాతంగా ఉంది. 2017లో నిర్వహించిన గ్లోబల్ అడల్ట్ టుబాకో సర్వే ప్రకారం ధూమపాన పొగాకు వినియో గం10.38%లో పెద్దలందరిలో 28.6% మంది ప్రస్తుతం పొగాకును పొగ లేదా పొగలేని రూపంలో వినియోగిస్తున్నారు. వీరిలో 42.4% మంది పురుషులు మరియు 14.2% మంది మహిళలు ఉన్నారు. భారత ప్రభుత్వం ఇటీవల 2019-20లో నిర్వహించిన జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే యొక్క ఫేజ్ నుండి కీలక ఫలితాలు 22 రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాలలో భారతీయ పెద్దలలో ప్రస్తుత పొగాకు వినియోగానికి సంబంధించిన సమాచారం ప్రకారం సిక్కిం, గోవా, బీహార్, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్ మరియు మిజోరాం మినహా చాలా రాష్ట్రాలలో పురుషులలో పొగాకు వాడకం యొక్క ప్రాబల్యం తగ్గింది, మహిళల విషయానికొస్తే, మిజోరాం మరియు సిక్కిం మినహా దాదాపు అన్ని రాష్ట్రాల్లో ప్రాబల్యం తగ్గింది. ఈశాన్య రాష్ట్రాలలో పొగాకు వాడకం ఒక సవాలుగా మిగిలిపోయింది. ఇక్కడ ప్రాబల్యం ఇంకా చాలా ఎక్కువగా ఉంది. పట్టణ ప్రాంతాల కంటే గ్రామీణ ప్రాంతాల్లో పొగాకు వినియోగం ఎక్కువగా ఉంది. పొగాకు వినియోగం యొక్క ప్రాబల్యంలో గ్రామీణ-పట్టణ విభజన తాజా పరిశోధనలలో స్పష్టంగా కనిపిస్తుంది. భారతదేశంలో పొగాకు వినియోగదారుల సంపూర్ణ సంఖ్య దాని భారీ జనాభా కారణంగా ఇప్పటికీ చాలా ఎక్కువగా ఉంది. ఇది వివిధ దీర్ఘకాలిక వ్యాధులను అభివృద్ధి చేసే ప్రమాదం ఎక్కువగా ఉంది. పొగాకు నియంత్రణ కార్యక్రమాలకు జనాభాలోని నిర్దిష్ట సమూహాల కోసం మరింత లక్ష్య జోక్యాలు అవసరం. అన్ని విరమణ విధానాలు ఉన్నప్పటికీ, భారతదేశంలో ప్రజలు ఇప్పటికీ రెండు రూపాల్లో పొగాకును వినియోగిస్తున్నారు. పొగాకు వినియోగదారులు వారి ఆరోగ్యంపై దీర్ఘకాలిక హానికరమైన ప్రభావాలను తొలగించడానికి పొగాకును విడిచిపెట్టమని గట్టిగా ప్రోత్సహించాలి. పొగాకు వినియోగంలో తగ్గుదల ఖచ్చితంగా భారతదే శంలో పొగాకు నివారణ మరియు విరమణ కార్యక్రమాలకు కొన్ని సానుకూల సంకేతాలను చూపుతుంది.అయితే ఇది పొగాకు రహిత భారతదేశం యొక్క లక్ష్యాన్ని సాధించడానికి ఇంకా చాలా దూరంలో ఉంది. 22 అక్టోబర్ 2002 నుండి దేశవ్యాప్తంగా బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం నిషేధించబడింది. భారతదేశంలో దాదాపు 120 మిలియన్ల మంది ధూమపానం చేస్తున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం ప్రపంచంలోని ధూమపానం చేసేవారిలో భారతదేశంలో 12% మంది ఉన్నారు. పొగాకు సంబంధిత అనారోగ్యాల కారణంగా ప్రతి సంవత్సరం 1 మిలియన్ కంటే ఎక్కువ మంది మరణిస్తున్నారు. 2015 నాటికి, భారతదేశంలో పొగాకు తాగే పురుషుల సంఖ్య 108 మిలియన్లకు పెరిగింది, 1998 మరియు 2015 మధ్య 36% పెరుగుదల ఉంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ యొక్క ఇటీవలి నివేదిక ప్రకారం దాదాపు 267 మిలియన్ల మంది ప్రజలు ఏదో ఒక రకమైన పొగాకును వినియోగిస్తున్నారు. మురళీ ఎస్ దేవరా వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు బహిరంగంగా ధూమపానం చేయడం వల్ల కలిగే హానికరమైన ప్రభావాలను మరియు నిష్క్రియ ధూమపానం చేసేవారిపై కూడా ప్రభావం చూపుతుందని గుర్తించింది. బహిరంగ ప్రదేశాల్లో అంటే ఆడిటోరియంలు, ఆసుపత్రి భవనాలు, ఆరోగ్య సంస్థలు, విద్యా సంస్థలు, లైబ్రరీలు, కోర్టు భవనాలు, ప్రభుత్వ కార్యాలయాలు, రైల్వేలతో సహా ప్రజా రవాణాలో ధూమపానం నిషేధించబడింది. పొగాకు విశ్వవ్యాప్తంగా ప్రధాన ప్రజారోగ్య ప్రమాదాలలో ఒకటిగా పరిగణించబడుతుంది మరియు దేశంలో సంవత్సరానికి ఎనిమిది లక్షల మంది మరణాలకు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా బాధ్యత వహిస్తుంది. పొగాకు సంబంధిత వ్యాధుల చికిత్స మరియు ఉత్పాదకత కోల్పోవడం వల్ల నష్టపోతున్నట్లు కూడా కనుగొనబడింది అని సుప్రీం కోర్ట్ ఆఫ్ ఇండియా మురళీ దేవరా వెర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా అండ్ కేసులో తెలిపింది. భారతదేశంలో దాదాపు 120 మిలియన్ల మంది ధూమపానం చేస్తున్నారు. 2016-17లో నిర్వహించిన గ్లోబల్ అడల్ట్ టుబాకో సర్వే ఇండియా ఆధారంగా భారతదేశంలోని దాదాపు 267 మిలియన్ల మంది వ్యక్తులు (15 ఏళ్లు మరియు అంతకంటే ఎక్కువ వయస్సు గలవారు), మొత్తం పెద్దలలో 29% మంది పొగాకు వినియోగదారులుగా నివేదించబడ్డారు. ఇంటర్నే షనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పాపులేషన్ సైన్స్ మరియు మినిస్ట్రీ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ నిర్వహించిన సర్వేలో కోల్‌కతాలో 56.6% మంది పొగతాగుతున్నారని, ఇది దేశంలోనే అత్యధికంగా ఉందని వెల్లడించింది. కోల్‌కతాలో 82% పురుషులు మరియు 23.5% స్త్రీలు ధూమపానం చేస్తున్నారు అత్యధిక సంఖ్యలో బీడీ తాగేవారు ఉత్తరాఖండ్‌లో ఉన్నారు. నేషనల్ ఫ్యాక్ట్ షీట్ గ్లోబల్ యూత్ టుబాకో సర్వే భారతదేశం 2019 విడుదలకు అధ్యక్షత వహించిన కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రి తెలిపిన వివరాలు ప్రకారం పొగాకు వాడకం వల్ల కలిగే హాని గురించి పిల్లలు మరియు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించడంలో మరియు ఈ విషయంలో పిల్లల వైఖరిని రూపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని నొక్కిచెప్పారు. పొగాకు వాడకం వల్ల కలిగే నష్టాల గురించి ఎంత త్వరగా పిల్లల్లో అవగాహన కల్పిస్తామో పిల్లల్లో మరియు తత్ఫలితంగా పెద్దవారిలో పొగాకు వినియోగం యొక్క ప్రాబల్యంను తగ్గించవచ్చు. పొగాకు వాడకం వల్ల కలిగే హాని గురించి పిల్లలు మరియు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించడంలో మరియు ఈ విషయంలో పిల్లల వైఖరిని రూపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని కేంద్ర ఆరోగ్య మంత్రి నొక్కిచెప్పారు. పొగాకు వాడకం వల్ల కలిగే నష్టాల గురించి ఎంత త్వరగా పిల్లల్లో అవగాహన కల్పిస్తామో, పిల్లల్లో మరియు తత్ఫలితంగా పెద్దవారిలో పొగాకు వినియోగం యొక్క ప్రాబల్యం తగ్గింపు పరంగా మంచి ఫలితాలు వస్తాయి అని ఆయన అన్నారు. ప్రాథమిక పాఠశాల స్థాయి నుండి వివిధ స్థాయిలలో పొగాకు వాడకం యొక్క హానికరమైన ప్రభావాలు పాఠశాల పాఠ్యాంశాల్లో%ని% చేర్చబడాలని ఆయన అన్నారు. గ్లోబల్ యూత్ టుబాకో సర్వే యొక్క నాల్గవ రౌండ్ 2019లో ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ఇంటర్నేషనల్ ఇన్నిట్యూట్ ఫర్ పాపులేషన్ సైన్సెస్ ద్వారా నిర్వహించబడింది. లింగం, పాఠశాల స్థానం (గ్రామీణ-పట్టణ), మరియు పాఠశాల నిర్వహణ (ప్రభుత్వం-ప్రైవేట్) రాష్ట్ర స్థాయిలో మరియు కేంద్ర పాలిత ప్రాంతంలో 13-15 సంవత్సరాల వయస్సు గల పాఠశాలకు వెళ్లే పిల్లలలో పొగాకు వినియోగం జాతీయ అంచనాలను రూపొందించడానికి ఈ సర్వే రూపొందించబడింది. 13-15 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులలో దాదాపు ఐదవ వంతు మంది తమ జీవితంలో పొగాకు ఉత్పత్తి యొక్క ఏదైనా రూపాన్ని (ధూమపానం, ధూమపానం మరియు మరేదైనా ఇతర రూపం) ఉపయోగించారు. గత రెండు సర్వేల మధ్య, ప్రస్తుత వినియోగం 42% తగ్గింది. అబ్బాయిలలో పొగాకు వాడకం 9.6% మరియు బాలికలలో 7.4% ఉంది. స్మోకింగ్ పొగాకు ప్రాబల్యం 7.3%. పొగలేని పొగాకు ఉత్పత్తి విషయంలో ప్రాబల్యం 4.1% గా ఉంది. విద్యార్థులు ఈ-సిగరెట్ వాడకం 2.8%. ఏ విధమైన పొగాకు వాడకం అమ్మాయిల కంటే అబ్బాయిలలో ఎక్కువగా ఉండేది. రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలలోని విద్యార్థులలో ప్రస్తుత పొగాకు వినియోగం అరుణాచల్ ప్రదేశ్ మరియు మిజోరాంలో అత్యధికంగా (ఒక్కొక్కటి 58%) నుండి హిమాచల్ ప్రదేశ్ (1.1%) మరియు కర్ణాటకలో (1.2%) అత్యల్పంగా ఉంది. 38% సిగరెట్, 47% బీడీ తాగేవారు మరియు 52% పొగలేని పొగాకు వినియోగదారులు తమ 10 వ పుట్టినరోజుకు ముందే వినియోగాన్ని ప్రారంభించారు . సిగరెట్ మరియు బీడీ ధూమపానం మరియు పొగలేని పొగాకు వినియోగం యొక్క సగటు వయస్సు వరుసగా 11.5 సంవత్సరాలు, 10.5 సంవత్సరాలు మరియు 9.9 సంవత్సరాలుగా ఉన్నాయు.

జనక మోహన రావు దుంగ, శ్రీకాకుళం
– 8247045230

# రాజకీయ సాహిత్య సవ్యసాచి బూర్గుల



అపర చాణక్యునిగా పేరెన్నిక గన్న దివంగత ప్రధాని పివి నరసింహారావుకు ఆయన గురువు. ఆయన న్యాయవాది, బహుభాషావేత్త, స్వాతంత్ర్య సమరయోధుడు, రాజనీతిజ్ఞుడు. హైదరాబాద్ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవస్థాపకుల్లో ఒకరు. సాహితీ వేత్త. బహు భాషా కోవిదులు. రెండు రాష్ట్రాలకు గవర్నరుగా పని చేసిన తొలితరం కాంగ్రెస్ నాయకులు. ఆయనే హైదరాబాద్ రాష్ట్రానికి ప్రజల ద్వారా ఎన్నికైన మొట్టమొదటి, చిట్టచివరి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు. హైదరాబాద్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ బూర్గుల రామకృష్ణారావుతో పీవీకి ప్రత్యేక అనుబంధం ఉండేది. మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు గురువు ఆయన. బూర్గుల న్యాయవాదిగా పనిచేసే రోజుల్లో ఆయన వద్ద పి.వి. సహాయకునిగా పనిచేయడమే కాకుండా రాజకీయాల్లో ఆయన వారసునిగా ఎదిగారు. రామకృష్ణరావు విళంబి సంవత్సరం ఫాల్గుణ శుద్ధ విదియ 1899 మార్చి 13 న నరసింగరావు, రంగనాయకమ్మ దంపతులకు కల్వకుర్తి తాలూకా పడకల్లు గ్రామంలో తమ మాతామహులైన వెల్దండ శేషారావు గారి ఇంట జన్మించారు. ఇంటి పేరు పుల్లం రాజు. అయితే స్వగ్రామమైన బూర్గుల నామమే ఇంటి పేరుగా మారింది. ధర్మపంత్ స్కూలు (హైదరాబాద్) లో ప్రాథమిక విద్యను అభ్యసించారు. 1915లో మెట్రిక్ పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. పూణె లోని ఫెర్గూసన్ కళాశాలలో బీఏ (హానర్స్) డిగ్రీ చదివారు. బొంబాయి విశ్వవిద్యాలయంలో న్యాయశాస్త్రం అభ్యసించి ఎల్.ఎల్.బి. పట్టాను పొందారు. న్యాయశాస్త్ర విద్యార్థిగా ఉన్నప్పుడు ఇండియన్ సోషల్ రీఫార్మర్ పత్రికలో వరకట్న దురాచారాన్ని ఖండిస్తూ ఆంగ్లంలో వ్యాసాలు రాసి పాఠకులు, సంపాదకుల మన్ననలు పొందారు. 1922లో ఆంగ్ల ప్రభుత్వం వారు బీరార్ ను నిజాంకు ఇచ్చివేయాలని కూడా పై పత్రికల్లోనూ, ఉర్దూ పత్రికల్లోనూ వ్యాసాలు రాశారు. బొంబాయి విశ్వవిద్యాలయం నుంచి ఎల్ఎల్‌బీ (లా డిగ్రీ) పూర్తిచేసి, హైదరాబాద్‌లో న్యాయవాద వృత్తిని ప్రారంభించారు. బూర్గుల దగ్గర పివి నరసింహారావు జూనియర్ లాయర్‌గా పనిచేశారు. 1923లో హైదరాబాదులో న్యాయవాద వృత్తి ప్రారంభించి అగ్రస్థాయికి చేరారు. న్యాయవాదిగా ఉంటూనే, రాజకీయాల్లో పాల్గొన్నారు. ఆంధ్రోద్యమం, గ్రంథాలయోద్యమం, భూదానోద్యమం మొదలైన వాటిలో పాల్గొన్నారు. మాడపాటి హనుమంతరావు, సురవరం ప్రతాపరెడ్డి మొదలైన వారితో కలిసి పనిచేసారు. శ్రీకృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయంకు అధ్యక్షుడిగా, కార్యదర్శిగా పనిచేసారు. హైదరాబాదు రాష్ట్ర కాంగ్రెసు వ్యవస్థాపకుల్లో బూర్గుల ప్రముఖులు. పార్టీ తరపున ఆయన అనేక కార్యక్రమాలకు నేతృత్వం వహించాడు. 1931లో నల్గొండ జిల్లా దేవరకొండలో జరిగిన ఆంధ్రమహా సభకు బూర్గుల అధ్యక్షత వహించారు. శాసనోల్లంఘన ఉద్యమం లోను, క్విట్ ఇండియా ఉద్యమం లోను పాల్గొని కారాగార వాసం అనుభవించారు. 1948లో పోలీసు చర్య తరువాత హైదరాబాదు రాష్ట్రం ఏర్పాటు అయి, వెల్లోడి ముఖ్య మంత్రిగా సైనిక ప్రభుత్వం ఏర్పడినపుడు, ఆయన రెవిన్యూ, విద్యాశాఖల మంత్రి అయ్యారు. రెవెన్యూ మంత్రిగా వినోబాభావే ప్రారంభించిన భూదానోద్యమానికి చట్టబద్దత కల్పించారు. 1952లో మొదటిసారి హైదరాబాదు రాష్ట్రానికి ఎన్నికలు జరిగిపుడు, మహబూబ్ నగర్ జిల్లాలోని షాద్‌నగర్ నియోజకవర్గం నుంచి హైదరాబాద్ శాసనసభకు ఎన్నికయ్యారు. ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి అయ్యారు. పూర్తి మెజారిటీ లేకున్ననూ, మంత్రివర్గంలో సంపూర్ణ సహకారం లేకున్ననూ, పరిపాలన దక్షుడైన ముఖ్య మంత్రిగా పేరుగాంచారు. 1956లో హైదరాబాదు రాష్ట్రంలోని తెలుగు మాట్లాడే ప్రాంతాలను విడదీసి, కోస్తా, రాయలసీమ లతో కలిపి ఆంధ్ర ప్రదేశ్ ఏర్పాటు అయినపుడు, కొత్త రాష్ట్రానికి నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రి కాగా, బూర్గుల, కేరళ రాష్ట్రానికి గవర్నరుగా నియుక్తులై, 1960 వరకు కేరళ గవర్నరుగా పనిచేసి, తరువాత 1962 వరకు ఉత్తర ప్రదేశ్ గవర్నరుగా కొనసాగారు. 1948 జనవరిలో ప్రభుత్వ ఏజెంట్ జనరల్‌గా హైదరాబాద్ వచ్చిన కె.యం. మున్షీని నిజాం ఆజ్ఞలకు విరుద్ధంగా అందరికన్నా ముందే సందర్శించి పాలకుల ఆగ్రహానికి గురయ్యారు. ఆ సంవత్సరంలోనే హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ నాయకులై ప్రజా ఉద్యమానికి సారథ్యం వహించారు. హైదరాబాద్ సంస్థానం భారత దేశంలో విలీనం కావడానికి కృషి సల్పిన తీరు విశేషమైనది. రాజకీయ రంగంలోనే కాకుండా సాంఘిక సాంస్కృతిక రంగాల్లో ఆయన చేసిన సేవ ప్రత్యేకమైనది. ఖాదీ బోర్డు విచారణ సంఘం, మధ్యప్రదేశ్ విషయ పరిశీలన సంఘం, ఆంధ్రప్రదేశ్ భారత్ సేవక సమాజం అధ్యక్షులుగా ఉన్నారు. చరిత్ర, శాస్త్ర విజ్ఞానాల తెలుగు ఉర్దూ అకాడమీ, భారతీయ విద్యాభవన్, ప్రశాంతి విద్వత్ పరిషత్ అధ్యక్షులుగా విశేష సాంస్కృతిక సేవలందించారు. క్లాసికల్ లాంగ్వేజి కమిషన్ సభ్యులుగా, దక్షిణ భారత హిందీ ప్రచార సభ, సంస్కృత పరిషత్‌ల ఉపాధ్యక్షులుగా భాషా సేవలు అందించారు. ఆయన అనేక భాషలలో నిష్ణాతులు. అవన్నీ ఆయన సొంతంగా, ఆసక్తితో నేర్చుకున్నవే. అర్ధరాత్రి వరకు ఫైళ్లలో నిమగ్నమై, తర్వాత బూర్గుల సంస్కృతంలో మునిగి తేలేవారు. బూర్గుల బహు భాషావేత్త, సాహితీవేత్త. తెలుగు, హిందీ, ఆంగ్లం, కన్నడ, మరాఠీ, ఉర్దూ, పారశీక, సంస్కృత భాషల్లో బూర్గులకు ప్రావీణ్యం ఉంది. మహారాష్ట్రలో చదివే రోజుల్లోనే ఆంగ్లంలో కవితలు, సానెట్లు, వ్యాసాలు రాసి కాలేజీ సంచికలో ప్రచురించారు. థామస్ గ్రే ఎలిజీని 'మృత సంస్మృతి' పేరుతో స్వతంత్ర రచన అనిపించే విధంగా అనువదించారు. ఆంగ్ల భాషలో ఆయన స్వయంగా రచించిన భావగీతాలు 'ద డ్రీమ్ ఆఫ్ పొయెట్రీస్ అండ్ అదర్ పోయెమ్స్' పేరుతో వెలువడ్డాయి. పారశీక వాఙ్మయ చరిత్ర ఆయన రచనలలో పేరు పొందినది. జగన్నాథ పండితరాయల లహరీ పంచకమును, శంకరాచార్యుల సౌందర్య లహరి, కనకధారా స్తవమును తెలుగులోకి అనువదించారు. కృష్ణ శతకం, సంస్కృతంలో శ్రీ వెంకటేశ్వర సుప్రభాతం, శారదస్తుతి, గౌరీస్తుతి, వాణీస్తుతి, లక్ష్మీస్తుతి, శ్రీకృష్ణాష్టకం, రెడ్డి రాజుల కాలం-మత సంస్కృతులు (పరిశోధనా వ్యాసం) మొదలైనవి ఆయన ఇతర రచనలు. అయన రచించిన వ్యాసాలు 'సారస్వత వ్యాస ముక్తావళి' పేరుతో అచ్చయింది. పండిత రాజ పంచామృతం, కృష్ణశతకం, వేంకటేశ్వర సుప్రభాతం, నర్మద్‌గీతాలు, పుష్పాంజలి, తొలిచుక్క (కవితలు), నివేదన (కవితలు), పారశీక వ్మాయ చరిత్ర మొదలైన గ్రంథాలు వెలువరించడమే కాకుండా ఎన్నో కావ్యాలకు పీఠికలు రాశారు. అనువాద రచనలు కూడా చేశారు. వానమామలై, కాళోజీ, దాశరథి, నారాయణరెడ్డి ప్రోత్సాహంతో 'తెలంగాణ రచయితల సంఘం' ఏర్పాటు చేసి సాహితీలోక ప్రసిద్ధులైనారు. ఆయనకు1953లో ఆంధ్ర విశ్వ విద్యాలయం అయనకు డాక్టర్ ఆఫ్ లిటరేచర్ గౌరవపట్టాను ప్రదానం చేసింది. 1956లో ఉస్మానియా విశ్వ విద్యాలయం డాక్టర్ ఆఫ్ లాస్ అనే పట్టాను ఇచ్చింది. బూర్గుల 1967, సెప్టెంబర్ 14 న గుండె పోటుతో మరణించారు.

రామ కిష్టయ్య సంగన భట్ల, 9440595494

# ఉద్యోగ ప్రకటనతో కోచింగ్ సెంటర్లకు డిమాండ్

- అప్పుడే ఉద్యోగాల కోసం యువత కుస్తీ
- ఖాళీల ఆధారంగా యువత ప్రయత్నాలు

**హైదరాబాద్:** రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు చేపట్టడంతో మళ్లీ కోచింగ్ సెంటర్ల వద్ద హడావిడి మొదలయ్యింది. డిఎస్సీతో పాటు, గ్రూప్ పరీక్షలకు షెడ్యూల్ విడుదల కావడంతో వీరిలో చాలా మందికి ఉపాధి దక్కే అవకాశం ఉంది. ప్రభుత్వ ఉద్యోగాల నియామకానికి నోటిఫికేషన్‌లు వేయాలని నిరుద్యోగ యువతి, యువకులు కోరుతున్న వేళ కాంగ్రెస్ ప్రభుత్వం మెగా డిఎస్సీ ప్రకటించింది. అలాగే గ్రూప్ పరీక్షలు చేపట్టింది. ఈ నేపథ్యంలో నిరుద్యోగ యువత సర్కారు కొలువుల కోసం ఇప్పటి నుంచే కుస్తీ పడుతున్నారు. గ్రంథాలయాలు నిరుద్యోగ యువతతో నిండిపోతున్నాయి. మరికొందరు కోచింగ్ సెంటర్ల బాట పడుతున్నారు. ఉపాధి కోసం వేల మంది యువత ఎదురు చూస్తోంది. గత పది సంవత్సరాలుగా ప్రభుత్వపరంగా ఎలాంటి ఉద్యోగుల భర్తీ నోటిఫికేషన్ వెలువడక పోవడంతో ఉపాధి కోసం జిల్లాల్లో వేల మంది యువతి, యువకులు ఎదురుచూస్తున్నారు. బీఈడీ, డీఎడ్ చేసిన అభ్యర్థులకు యేటా రెండు సార్లు టెట్ నిర్వహించాలి. కానీ కొన్నేళ్లుగా అది జరగడం లేదు. దీంతో ఉపాధ్యాయ వృత్తి కోర్సు చేసిన అభ్యర్థులు చాలా మంది ప్రైవేట్ పాఠశాలలో చదువులు చెప్పే అవకాశాన్ని కోల్పోయారు. పలు ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఉద్యోగాలు కోల్పోయారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి ప్రకటన చేయడంతో జిల్లాలో నిరుద్యోగులు అప్పుడే ప్రయత్నాలు ముమ్మరం చేశారు. జిల్లాలో శాఖల వారీగా ఎన్ని ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్న పోస్టులను సైతం ప్రభుత్వం విడుదల చేసింది. దీంతో జిల్లాలోని నిరుద్యోగ యువతలో ఆశలు చిగురి స్తున్నాయి. ఇవేకాకుండా మరికొన్ని శాఖల్లోనూ వందల సంఖ్యలో పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ఆయా శాఖల అధికారులు చెబుతున్నారు. ప్రధానంగా విద్యా, వైద్యశాఖలతో పాటు పోలీసుశాఖలో ఎక్కువగా పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. ఉద్యోగాల నియామకంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయో పరిమితిని కూడా పెంచుతూ ప్రకటించడంతో నిరుద్యోగుల్లో మరింత ఆశలను రేకెత్తిస్తోంది. ఇవే కాకుండా మరికొన్ని పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ఆయా శాఖల అధికారులు చెబుతున్నారు. ప్రధానంగా విద్యాశాఖలో ఎక్కువగా పోస్టులు ఖాళీగా ఉన్నట్లు అధికారుల నివేదికలో తేలింది. మరో 21 ప్రభుత్వ శాఖల్లో వెయ్యికి పైగా ఉద్యోగ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ఆయా శాఖల అధికారులు పేర్కొంటున్నారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి డా. బాబు జగ్జీవన్ రాం





## • కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి

**కుత్బుల్లాపూర్, మార్చి 12 (నినాదం న్యూస్):** అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని సుభాష్ నగర్ డివిజన్ కార్పొరేటర్ గుడిమెట్ల హేమలతా సురేష్ రెడ్డి తెలిపారు.సూరారం కాలనీ ఎస్ సి కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్పొరేటర్ (విగ్రహ దాత) అందించిన జగ్జీవన్ రాం విగ్రహాన్ని సూరారం కాలనీ అంబేద్కర్ గ్రౌండ్ లో చేపట్టిన విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ జగ్జీవన్ రాం పేరొందిన స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త, రాజకీయవేత్త అన్నారు. బీహార్లోని వెనుకబడిన వర్గాలనుంచి వచ్చి భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించి అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా సేవలందించాడని కొనియాడారు. ఆనాటి సమాజంలో చదువుకు దూరమై దుర్భర జీవితాన్ని గడుపుతున్న పీడిత, దళిత, దీన జనుల కోసం శ్రమించిన సంస్కరణల యోధుడు జగ్జీవన్ రామ్ అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని సురేష్ రెడ్డి వివరించారు.అనంతరం సురేష్ రెడ్డి ని కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో దళిత నాయకులు జేమ్స్, దేవయ్య, శంకర్, డివిజన్ పార్టీ ప్రధాన కార్యదర్శి శివాజీ మహిళా అధ్యక్షురాలు మంగ, మహాలక్ష్మి,విజయ్, ప్రభాకర్, నారాయణ రెడ్డి,జహంగీర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలతో విద్యార్థుల్లో ప్రతిభ





**కుత్బుల్లాపూర్, మార్చి 12 (నినాదం న్యూస్):** పాఠశాలల్లో విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలు ఏర్పాటు చేయడంతో మిగతా విద్యార్థుల్లో విజ్ఞాన శాస్త్రం పై పట్టు సాధించడానికి కావలసిన మక్కువ పెరుగుతుందని గాజులరామారం డవిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ లెనిన్ నగర్ బాపూజీ హై స్కూల్లో పాఠశాల యాజమాన్యం ఏర్పాటు చేసిన సైన్స్ ఫేర్ ప్రోగ్రాంకు ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు. విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలో పాఠశాల విద్యార్థులు తయారుచేసిన పలు రకాల నమూనాలను పరిశీలించి విద్యార్థుల ద్వారా నమూనాల వివరాలను వాటి పనితనమును కార్పొరేటర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలను విధిగా ఏర్పాటు చేయాలని అప్పుడే విద్యార్థులందరిలో విజ్ఞాన శాస్త్రం పై పట్టు సాధిస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ జనరల్ సెక్రటరీ నవాబ్, స్కూల్ ప్రిన్సిపల్ ముంతాజ్, రామ్ రెడ్డి, జాంగిర్, హజరత్ అలి తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థిగా శంభీపూర్ రాజు నియామకం

• శుభాకాంక్షలు తెలిపిన మేయర్ దంపతులు



**కుత్బుల్లాపూర్, మార్చి 12 (నినాదం న్యూస్) :** బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎమ్మెల్సీ శంబిపూర్ రాజును మల్కాజ్ గిరి బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి గా నియమించారు. ఈ విషయం తెలుసుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం ఉరకలు పెట్టించింది. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దంపతులు కొలను నీలా గోపాల్ రెడ్డి శంబిపూర్ రాజును కలిసి శాలువా కప్పి, పూల మొక్క అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఎర్రకుంట చెరువులో జాయింట్ సర్వే..





## • బిజెపి పోరాటం ఫలితం



**కుత్బుల్లాపూర్, మార్చి 12 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎర్రకుంట ఎఫ్.టి.ఎల్ బఫర్ జోన్లలో ఆక్రమణలు అక్రమ నిర్మాణాలపై నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి శాఖ ఎంతో కాలంగా పోరాటాలు చేస్తూ అధికారులకు ఫిర్యాదులు సైతం చేశారు. బిజెపి పోరాట ఫలితంగా మంగళవారం ఎర్రకుంటలో జాయింట్ సర్వే నిర్వహించినట్లు ఆకుల సతీష్ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ జాయింట్ సర్వేలో డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే, మండల సర్వేయర్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్, ఇరిగేషన్ డిప్యూటీ ఇంజనీర్, బిజెపి నాయకులు పాల్గొన్నారు. జాయింట్ సర్వేలో అధికారులందరూ చెరువు లో వెలసిన అక్రమ నిర్మాణాలను ప్రాథమికంగా గుర్తించడం జరిగింది. వచ్చే 15వ తారీకు చెరువు హద్దులు గుర్తించడమే కాకుండా చెరువులో వచ్చిన అక్రమ నిర్మాణాలను గుర్తించి మార్కింగ్ చేస్తారనీ ఆకుల సతీష్ వివరించారు.

## శ్రీ పంచముఖాంజనేయ స్వామికి వెండి పాదుకల అభిషేక పూజలో మేయర్



**కుత్బుల్లాపూర్, మార్చి 12 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి 12వ డివిజన్ ఇందిరమ్మ కాలనీ ఫేస్ 2 లో శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో స్వామి వారికి నూతన రజత(వెండి)పాదములు అభిషేక అలంకరణ పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 12వ డివిజన్ నాయకులు, స్థానిక కాలనీ, డివిజన్ ఆయా కాలనీ వాసులు, మహిళలు,భక్తులు,ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**అల్వాల్, మార్చి 12 (నినాదం న్యూస్):** అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం 133 డివిజన్ పరిధిలోని మచ్చ బొల్లారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, అల్వాల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ అమెరికా గౌడ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ శృతి లను ముఖ్య అతిథులుగా ఆహ్వానించి సన్మానించారు. అదేవిధంగా ట్రాఫిక్ మహిళా కానిస్టేబుల్ మాధవి, మహిళ కానిస్టేబుల్ లను, లైన్స్ క్లబ్ తార్నాక మహిళలు సుశీల, సుధా, మహిళా ప్రధానోపాధ్యాయురాలను, ఉపాధ్యాయురాలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ ఆధ్వర్యంలో పాఠశాల సిబ్బంది, వివిధ రంగాలకు చెందిన మహిళను సత్కరించి, ఆయా పనుల్లో వారి పాత్రను అభినందించారు. ఈ కార్యక్రమంలో సరిత రమేష్, సులోచన, శారద, కృష్ణవేణి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## కేఫ్ మరియు జ్యూస్ కార్నర్‌ని ప్రారంభించిన సొంటిరెడ్డి పున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్, మార్చి 12 (నినాదం న్యూస్):** కూకట్పల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన మైండ్ బ్లాక్ కేఫ్, జ్యూస్ కార్నర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రారంభించిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మైండ్ బ్లాక్ కేఫ్, ఫ్రూట్ జ్యూస్ యాజమాన్యానికి పున్నారెడ్డి శుభాకాంక్షలు తెలియజేసి వ్యాపారం లాభసాటిగా జరగాలని అందుకు కేఫ్ కి వచ్చే వారికి నాణ్యమైన జ్యూస్ ఇతర వస్తువులను అందజేయాలని సూచించారు.

## మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం...

- అన్ని కుల సంఘాలకు సమన్యాయం కాంగ్రెస్‌తోనే...
- కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన మల్కాజిగిరి మున్నూరు కాపు
- సంఘం అధ్యక్షులు గుండా నిరంజన్ ఎన్నో ఏళ్ల కల నెరవేరడం పట్ల మున్నూరు కాపు సంఘం సంతోషం



**మల్కాజిగిరి, మార్చి 12(నినాదం న్యూస్)**
మున్నూరు కాపు సంఘానికి కార్పొరేషన్ ను ఏర్పాటు చేయడం పట్ల మల్కాజిగిరి మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు గుండా నిరంజన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గుండా నిరంజన్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల కల మున్నూరు కాపులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడంఅని గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం వల్ల ఈ కళ నెరవేర లేకపోయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మున్నూరు కాపు సంఘానికి కార్పొరేషన్ ఏర్పాటు చేరుస్తున్నారని ప్రకటించడం తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు ప్రజలు ఎంతో హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని కుల సంఘాలకు తప్పకుండా సమన్యాయం జరుగుతుందని తెలిపారు ఈ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వం అన్నారు. మున్నూరు కాపు సంఘ ప్రజలు ఏకతాటిపై నిలబడి అభివృద్ధికి కృషి చేయాలని తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లే దిశగా అడుగులు వేయాలని కోరారు.

## ఆర్‌యుబి కొరకు రైల్వే, రోడ్లు భవనాల శాఖ అధికారులతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే..



**మల్కాజిగిరి, మార్చి 12(నినాదం న్యూస్):** మల్కాజిగిరి నియోజకవర్గం,నేరెడ్ మేట్ డివిజన్ పరిధిలోని వాజ్ పాయ్ నగర్ రైల్వే గేటు వద్ద (ఆర్ యు బి) రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి కొరకు రైల్వే అధికారులు, రోడ్డు భవనల శాఖా అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించిన మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి. ఈ సందర్భంగా రైల్వే అండర్ పాస్ బ్రిడ్జ్ ప్రతిపాదనలో ప్రజలకు ట్రాఫిక్ సమస్యలు లేకుండా అలైన్మెంట్ మార్పులు చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో రైల్వే అధికారులు లక్ష్మా రెడ్డి,రోడ్డు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ మూర్తి, డి ఈ రవీందర్, ఏ. ఈ రంజిత్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ , సీనియర్ నాయకులు బద్దం పరుశు రాం,రావుల అంజయ్య, మురుగేష్, రాము యాదవ్, జీకే హనుమంతరావు, ఢిల్లీ పరమేష్, డోలి రమేష్, అనిల్ కిషోర్, శ్రీనివాస్ రెడ్డి, ఇబ్రహీం, ఉపేందర్, శ్రీనివాస్, మల్లేష్ గౌడ్, వి.ఎన్ రాజు, నాయకులు, కార్యకర్తలు స్థానిక కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సఫాయికర్మాచారి కమిషన్‌ను కలిసిన కొండాపురం జగన్



**సంగారెడ్డి ప్రతినిధి, మార్చ్ 12 (నినాదం న్యూస్):** జాతీయ సఫాయికర్మాచారి కమిషన్ గౌరవ సభ్యులు పి పి వావా మంగళవారం సంగారెడ్డి జిల్లా పర్యటకు వచ్చిన సందర్భంగా ఐఐటి హైదరాబాద్ లో జిల్లా దళిత సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ సేవాసమితి రాష్ట్ర అధ్యక్షులు కొండాపురం జగన్ కలిసి సఫై కర్మచార్యులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి వినపత్రం అందజేశారు. అనంతరం వారికి శాలువా మెమెంటో క్యాలెండర్ తో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు కొండాపురం జగన్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు పంబాల దుర్గాప్రసాద్, దళిత సంఘాల నాయకులు, విద్యాసాగర్, జల్ల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## సూర్యానగర్, నేరేడ్‌మెట్ గౌడ్ సంఘం నూతన కమిటీ ఎన్నిక

• అధ్యక్షులుగా ఎన్నికైన జెకే సాయి గౌడ్



**మల్కాజిగిరి, మార్చి 12 (నినాదం న్యూస్):** సూర్య నగర్ నేరేడ్ మెట్ గౌడ్ సంఘం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షునిగా జెకె సాయి గౌడ్, ఉపాధ్యక్షులుగా జి గణేష్, డైరెక్టర్స్ గా జె లక్ష్మణ్, కే మల్లేష్, జే అనిల్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సంధర్భంగా జెకె సాయి గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకం తో తనను అధ్యక్షునిగా ఎన్నుకొని బాధ్యతలను అప్పగించిన గౌడ్ సంఘం సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. గౌడ సంఘం సభ్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సంఘం బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. గౌడ్ సంఘం సభ్యులు జెకే జనార్దన్, కే డైలు, కే మహేష్, సికె రాజు, సికె శ్రీధర్, కే శ్రీధర్, జైరాం, జి శ్రీధర్, జెకె రాజు గౌడ్, వినోద్, ఎ పాండు, విజయ్, జాంగిర్, దశరథ్, శ్రీనివాస్, కాళిదాస్, పర్మిదాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీనియర్ నాయకుని జన్మదిన వేడుక



**అల్వాల్, మార్చి 12 (నినాదం న్యూస్):** అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం 133 డివిజన్ సీనియర్ నాయకుడు శ్రీశైలం యాదవ్ పుట్టిన రోజు వేడుకలను మంగళవారం మాజీ ఎమ్మె ల్యే మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు శ్రీశైలం యాదవ్ను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్న కేంద్ర ప్రభుత్వం

● సిఎఎ చట్టాన్ని వ్యతిరేకిస్తూ సిపిఎం జిల్లా కమిటి ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం



**ఖమ్మం, మార్చి 12,( నినాదం న్యూస్):** వివాదస్పద పౌరసత్వ సవరణ చట్టం సి.ఎ.ఎ. అమలుకు కేంద్ర ప్రభుత్వం నిబంధనలను నోటిఫై చేయడంపై సిపిఎం పార్టీ తీవ్ర అభ్యంతరం తెలియజేసింది. నేడు మంగళవారం ఖమ్మం నగరంలోని నిర్మల్ హృదయ్ స్కూల్ సెంటర్‌లో సి.ఎ.ఎ అమలుపై కేంద్ర నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సిపిఎం జిల్లా కమిటి ఆధ్వర్యాన మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. అనంతరం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రం అధ్యక్షతన జరిగిన సభలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం పౌరసత్వ సవరణ చట్టం అమలుకు పూనుకోవటం సిగ్గు చేటని విమర్శించారు. ఇది దేశంలో ప్రజల మధ్య మతపరమైన విభజనను తీసుకువచ్చే చట్టమని ఆయన అభివర్ణించారు. ఎలక్టోరల్ బాండ్లకు సంబంధించి సుప్రీంకోర్టు ఆదేశాలతో తీవ్ర ఇబ్బందుల్లో పడిన బిజెపి, ఏ దారి కనపడని కారణంగా సమస్య నుండి ప్రజల దృష్టిని మళ్ళించడం కోసం సిఎఎ చట్ట నోటిఫికేషన్ విడుదల చేసిందని అన్నారు. దేశంలో ఆకలి, నిరుద్యోగం, అధిక ధరలు, అభివృద్ధి, దళితులు, మైనార్టీలు, మహిళలపైన దాడులు, మణిపూర్ హింస వంటి అంశాలను పట్టించుకోకుండా కేవలం రాజకీయ దురుద్దేశ్యంతో కేంద్రం ఈ నిర్ణయం తీసుకుందని అన్నారు. సీ.ఎ.ఎ. అమలు రాజ్యాంగ విరుద్ధమని తెలిపారు. అధికార బిజెపి ప్రతి అంశాన్ని హిందూ, ముస్లిం సమస్యగా ముందుకు తీసుకొచ్చి ఎన్నికల్లో లబ్ది పొందేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. 4 సంవత్సరాల క్రితమే ఆమోదించిన చట్టాన్ని ఇన్ని సంవత్సరాలు నోటిఫై చేయకుండా కేవలం ఎన్నికల నేపథ్యంలో నోటిఫై చేయడం ద్వారా మెజారిటీ హిందూ ఓటర్లను ప్రభావితం చేసి ఎన్నికల్లో లబ్ది పొందేందుకు సిఎఎ ను ముందుకు తీసుకువచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో సి.ఏ.ఏ. కు నిరసనగా ఈరోజు కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేయటం జరిగిందన్నారు. కేరళలో సిపిఎం ఆధ్వర్యంలోని పినరయి విజయన్ ప్రభుత్వం ఈ చట్టాన్ని మతపరంగా ప్రజలను విభజించే చట్టంగా అభివర్ణించి, అక్కడ ఈ చట్టాన్ని అమలు చేయబోమని ముఖ్యమంత్రి విజయన్ స్పష్టం చేశారని శ్రీకాంత్ అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎం ఏ జబ్బార్, ఆర్ ప్రకాష్ ఖమ్మం టూ టౌన్ కార్యదర్శి బోడ పట్ల సుదర్శన్, జిల్లా నాయకులు జిల్లా ఉపేందర్, ప్రతాపనేని వెంకటేశ్వర్లు, యం. గోపాల్, శివన్నారాయణ, సాగర్, గుమ్మడి బిక్షం, పడిగల నాగేశ్వరరావు, ఎం. గణపతి, యం. సైదులు, బిబి, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న బిజెపి నేత గుత్తా సేవలు



**ఖమ్మం మార్చి 12, ( నినాదం న్యూస్):** గ్రామంలో జరుగుతున్న శుభ కార్యక్రమాలతో పాటు, వివిధ కార్యక్రమాల కోసం పేద ప్రజలకు అండగా ఉంటూ ఆయా కుటుంబాలకు పెద్దన్నగా ఉంటూ మానవత్వం చాటుకుంటున్న జిల్లా బిజెపి నేత, గ్రామ ఉపసర్పంచ్ గుత్తా వెంకటేశ్వర్ల సేవలను గ్రామ ప్రజలు హర్షిస్తున్నారు. మంగళవారం ఖమ్మం నియోజకవర్గ పరిధిలోని రఘునాధపాలెం మండలం లో గత ఏడు సంవత్సరాలుగా చిమ్మపూడి గ్రామంలో ఎవరైనా నిరుపేదల శుభ కార్య కార్యక్రమాలు జరుగుతే వధువుకి బంగారు పుస్తెలలు అందించడం ఆనవాయితీగా పెట్టుకున్నారు. అదేవిధంగా గ్రామంలో నిరుపేద మరణిస్తే వారి కుటుంబాన్ని పరామర్శించి తన వంతు సహాయంగా 50 కేజీల బియ్యాన్ని వారి కుటుంబానికి అందిస్తు గుత్తా వెంకటేశ్వర్లు అందరికీ అండగా ఉంటున్నారు. ఈ కోవలోనే మంగళవారం మరణించిన దాసి వీరబాబు కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యాన్ని చిమ్మపూడి గ్రామ ఉపసర్పంచ్ ఖమ్మం జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు. శ్రీ గుత్తా వెంకటేశ్వర్లు అందించి తన సేవలను కొనసాగించారు. ఈ కార్యక్రమంలో వార్డు నెంబర్ కాలింగి.వీరబాబు,గాడి చర్ల సత్యనారాయణ, సచ్చు. వీరబాబు, కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేయూత

● వృద్ధులకు దుప్పట్లు పంపిణీ



**సత్తుపల్లి, మార్చి 12 (నినాదం న్యూస్):** సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం కందుకూరు SC కాలనీలో 30 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, సనాతన ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ కొనకళ్ళ సుధారాణి మాట్లాడుతూ వృద్ధులను ఆదరించాలని సూచించారు. వృద్ధాప్యం అంటే వయస్సు మళ్ళడం కాదని, అది నిలువెత్తు అనుభవమని ఆమె పేర్కొన్నారు. వృద్ధులను చీత్కరించుకోకూడదని, అది వారిలో ఆత్మ న్యూనతకు దారి తీస్తుందని ఆమె అన్నారు. వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వృద్ధులు, గ్రామస్తులు సుధారాణి కి కృతజ్ఞతలు తెలిపారు.

## వడ్డీలేని రుణాలపై మహిళలు సంతృప్తి



**కారేపల్లి, మార్చి 12 (నినాదం న్యూస్):** హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్లో మంగళవారం సాయంత్రం నిర్వహించే మహిళా సదస్సుకు కారేపల్లి మండలం లోని మహిళలు భారీగా తరలి వెళ్ళారు. వడ్డీ లేని రుణాలు, స్వయం సహాయక సంఘాల సభ్యులకు బీమా సౌకర్యంతో పాటు పలు అంశాలపై నిర్వహించే ఈ సదస్సుకు మండలంలోని డ్వాక్రా గ్రూప్ మహిళలు హాజరు అయ్యేందుకు హైదరాబాద్ బయలుదేరారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ సీసీలు పగడాల పుష్పా, అనిల్, చైతన్య తో పాటు పలువురు డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం ..



**పెనుబల్లి మార్చి 12( నినాదం న్యూస్):** సత్తుపల్లి శాసన సభ్యులు డాక్టర్ మట్టా రాగామయి దయానంద్కు వి యం బంజర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. పెనుబల్లి మండలం వియం బంజర్ గ్రామంలో కొత్తగూడెం రోడ్డులోని వీధిలో రూ.10 లక్షలు ఎస్ డి ఎఫ్ నిధులలతో 12 అడుగుల వెడల్పు, 175 మీటర్ల పొడవుతో నూతన సిసి రోడ్డు నిర్మాణ పనులు మంగళవారం ప్రారంభించారు. గ్రామ అభివృద్ధి కి కృషి చేస్తూ నిధులు మాంజూరు చేసిన ఎమ్మెల్యే రాగమయి దయానంద్ లకు స్థానిక ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగా వెంకటేశ్వర్లు, మిట్టపల్లి కిరణ్ కుమార్, మేకతోట్టి కాంతయ్య, గోగినేని రమేష్, వంగా నిరంజన్ గౌడ్, వంగా విజయ కుమారి, పొట్రూ వెంకటేశ్వర్లు, చీపు నరసింహారావు, భూక్యా రాజబాబు, ఆచంటి పుల్లారావు, నాగు బండి ప్రభాకర్, మిట్టపల్లి బాలాజీ, బుక్య పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి వితరణ







**ఖమ్మం మార్చి12, (నినాదం న్యూస్):** ఖమ్మం నగర పరిధిలోని స్థానిక గుట్టల బజార్ లో ఉన్న మౌంట్ ఫోర్ట్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య సంక్షేమ సంఘం పరీక్ష పాడ్ మరియు సామాగ్రిని ఉచితంగా వితరణ చేశారు ఈ కార్యక్రమానికి విద్యావంతుడు వితరణశీలి భారత ఆహార సంస్థ కాలిటి కంట్రోల్ ఆధికారి నాగవెల్లి శివానంద్- ఝాన్సీ కుటుంబ సభ్యుల సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు సిద్ధంశెట్టి శ్రీకాంత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బ్రదర్వవి జోష్ బ్రదర్ ప్రణయ్బ్ థామస్ మదనో జిల్లా ప్రధాన కార్యదర్శి కొదుమూరి భద్రయ్య ఖమ్మం మూడవ నగర అభివృద్ధి సాధన సమితి అధ్యక్షులు వెలంపల్లి వెంకట సుబ్బారావు, చెడే జనార్ధన్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**సన్ రైజ్ అభ్యుదయ సేవా సమితి వైరా వారి అధ్వర్యంలో..**

సన్ రైజ్ అభ్యుదయ సేవా సమితి వైరా వారి అధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వీ. వెంకటాయపాలెం నందు పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంస్థ ఉపాధ్యక్షుడు ఏనుగు శివ రాఘవ మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో పదవ తరగతి ఒక మైలురాయి వంటిదన్నారు. బీజేపీ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు సుమన్ బాబు మాట్లాడుతూ పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ చేయడం చాలా చక్కని కార్యక్రమమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు , సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు, సన్ రైజ్ అభ్యుదయ సేవా సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

**ఆదరించు సేవా సమితి ఆధ్వర్యంలో..**

ఖమ్మం నియోజకవర్గం పరిధి రఘునాథపాలెం మండలం లోని చిమ్మపూడి, పాపటపల్లి, కమంచికల్ గ్రామాల్లో జడ్పీ హై స్కూల్ ఉన్నత పాఠశాలలో మంగళవారం రోజున ఆదరించు సేవా సమితి ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు 80 మందికి పరీక్షా ప్యాడ్లు, పెన్నులు, జమెట్రి బాక్సలు అందజేశారు. ఈ కార్యక్రమంలోచిమ్మపూడి జడ్పీహై స్కూల్ పిన్సపాల్ లలిత భవాని,పాపటపల్లి జడ్పీ హైస్కూల్ పిన్సపాల్ ప్రభాకర్ రావు,కమంచికల్ జడ్పీ హై స్కూల్ పిన్సపాల్- కాంపాటి మురళి( పాల్ చార్లెస్), కాంపాటి బసవేశ్వర్ రావు, మోదుగు భాస్కర్, కాంపాటి శ్రీను,శిఖ నవీన్, మోదుగు కిరణ్,మోదుగు వీరయ్య,ఉసికల కోటేశ్వర్రావు,గుండ్ల లచ్చయ్య ,అశ్వని ఫాన్సీబుక్ సెంటర్ ఖమ్మం తదితరులు పాల్గున్నారు.

## ఎమ్మెల్యే రాగమయి చొరవతో కల్వర్టు నిర్మాణం

● పడావు పడ్డ పనులకు పరిష్కారం..



**పెనుబల్లి మార్చి 12( నినాదం న్యూస్) :** గ్రామంలో ఏళ్ల తరబడి పడావు పడ్డ పనులను నేడు ఎమ్మెల్యే చొరవతో అదికారులు పూర్తి చేశారు. పెనుబల్లి మండలం బవన్నపాలెం గ్రామంలో బుర్గుగూడెం నుండి లంకపల్లికి అనుసందానం చేసే రహదారి అలాగే నీలాద్రి దేవాలయానికి ప్రధాన మార్గం కావడంతో బవన్నపాలెం ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద నడి రోడ్డు మీద పెద్దగుంత ఏర్పడి ప్రజల రాకపోకలకు నానా ఇబ్బందికి గురయ్యారు. గతంలో పలు దఫాలుగా అధికారుల,ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం కనిపించలేదు, గత ప్రభుత్వపు నిర్లక్ష్య కరణంగా వర్షకాలంలో మురుగు నీరు నిలవడంతో రోడ్డు పూర్తిగా రాకపోకలకు ఆసాక్ష్యంగా మారింది. రోడ్డు పై నీరు చేరుట కారణంగా రోడ్డు మధ్యలో పడిన గుంత కనిపించక పోవడంతో ప్రమాదాల నడుమ అనునిత్యం పదుల సంఖ్యలో వాహనాలు తిరగడంతో పలు వాహనదారులు అధుపు తప్పి గుంతలో పడటం గాయలవడంతో ఆసుపత్రుల పాలయ్యేవారు. దేవాలయం సమీపంలో మురుగునీరు నిలువడంతో భక్తులకు, గ్రామస్తులకు తీవ్ర ఇబ్బంది పడుతున్నారనీ ఈ విషయాన్ని గత ప్రభుత్వంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించలేదనీ, బవన్న పాలెం గ్రామస్థులు సత్తుపల్లి శాసన సభ్యులు మట్టా రాగమయి దృష్టి కి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో చర్చించి యుద్ద ప్రాతిపదికన కల్వర్టు నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు అలాగే మహా శివరాత్రి సందర్భంగా నీలాద్రి వెళ్ళుటకు ప్రధాన రహదారి కావడంతో ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా స్థానికులు,యువకులు కలిసి పరిస్థితిని వివరించగా ఎమ్మెల్యే మట్ట రాగమయి దయనంద్ తక్షణమే స్పందించి అధికార యంత్రాంగంతో యుద్ధప్రతికన కల్వర్టు నిర్మాణం చేపట్టి పూర్తిచేయడం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తూ...గ్రామ అభివృద్ధికి సహకరించిన ఎమ్మెల్యే రాగమయి, రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్‌లకు గ్రామస్థులు కృత్ఞతలు తెలిపారు.

## చిన్నారులను చదువులకు పంపి...

# తండ్రి తిరిగిరాని లోకాలకు

● ద్విచక్ర వాహనం అదుపుతప్పి మృతిచెందిన రవికుమార్



**కారేపల్లి, మార్చి 12 (నినాదం న్యూస్):** చిన్నారులను చదువులకు పంపి తిరిగి వస్తున్న క్రమంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి జరిగిన ప్రమాదంలో తండ్రి తిరిగిరాని లోకాలకు చేరుకున్న సంఘటన మండలంలోని చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కారేపల్లి మండల పరిధిలోని పోలంపల్లి తండ గ్రామానికి చెందిన తేజావత్ రవికుమార్ (35) సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. మృతుడు రవికుమార్ తన కుమారులైన తేజావత్ మోక్షిత్, తేజావత్ భార్గవ్ లను ఖమ్మం సెంచరీ స్కూల్ హాస్టల్ నందు తన మోటార్ సైకిల్ పై తీసుకువెళ్లి ఖమ్మం దింపి తిరిగి ఇంటికి వస్తుండగా మండల పరిధిలోని ఆలియా తండ గ్రామ సమీపంలో మూలమలుపు వద్ద ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి తన మోటార్ సైకిల్ ప్రమాదవశాత్తు మట్టి దిప్పెను ఎక్కి వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కన గల గోడని బలంగా ఢీకొట్టడంతో బలమైన గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి, అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం కిమ్స్ హాస్పిటల్ తీసుకొని వెళ్ళగా అక్కడ చికిత్స పొందుతూ అర్ధరాత్రి మృతి చెందారు. మృతుడి భార్య తేజావత్ జ్యోతి ఫిర్యాదు మేరకు కారేపల్లి ఎస్ఐ రాజారాం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

● ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు పట్ల హర్షం..



**ఇల్లందు,మార్చి12(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇల్లందు మండల అధ్యక్షుడు గౌరిశెట్టి కృష్ణ (మాయ) ఆర్యవైశ్యుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం హైదరాబాద్ లో ప్రభుత్వ క్యాబినెట్ మీటింగ్‌లో ఆర్యవైశ్యుల చిరకాల కోరిక ఆర్యవైశ్య కార్పొరేషన్ ను ఆమోదిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆమోదించినందకు మండల పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గౌరిశెట్టి కృష్ణ,పాబోలు మణికిరణ్,వాసవి క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పుల్లూరు సతీష్,యెలుగురి మధుబాబు,సైపా రాజ శేఖర్,ఆర్యవైశ్య రాష్ట్ర మహాసభ సభ్యత కమిటీ వైస్ చైర్మన్ అప్పన ఉమాశంకర్ తదితరులు కృతజ్ఞతలు వ్యక్తం చేశారు.నిరుపేద ఆర్యవైశ్యుల సంక్షేమానికి ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చినందుకు ఆర్యవైశ్యులు ముఖ్యమంత్రికి కాంగ్రెస్ పార్టీ వెన్నంటి ఉంటారన్నారు.

## మహిళ ఆత్మహత్యాయత్నం

● కారేపల్లి వైద్యశాలలో ఫస్ట్ ఎయిడ్.. ఖమ్మం తరలింపు





**కారేపల్లి, మార్చి 12 (నినాదం న్యూస్):** కారేపల్లి మండలం గంగారం తండాకు చెందిన వాంకుడోత్ రాజు భార్య భాగ్యశ్రీ (26) ఇద్దరి మధ్య మంగళవారం తగాదా జరిగింది. గొడవ విషయంలో మనస్థాపం చెందిన భాగ్యశ్రీ ఇంట్లోనే పురుగుల మందు తాగింది. మందు తాగిన విషయం గమనించిన భర్త రాజు, కుటుంబ సభ్యులు కారేపల్లి ప్రభుత్వ దవాఖానాకు తీసుకువచ్చారు. డ్యూటీలో ఉన్న డాక్టర్ శ్రేష్ట చికిత్స నిర్వహించారు. మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించడంతో ప్రైవేటు వెహికల్‌లో ఖమ్మం తరలించారు.

# హాస్టల్ విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**పెనుబల్లి, మార్చి 12(నినాదం న్యూస్):** హాస్టల్ విద్యార్థుల సమస్యలు వెంటనే.... పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేసారు. పెనుబల్లి మండలం టేకులపల్లి గ్రామంలోని మోడల్ కళాశాల అనుబంధ హాస్టల్ నందు విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని బాలికలు ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల సభ్యుల వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టల్ లో 85 మంది విద్యార్థినులలో కేవలం రోజుకు రెండు కేజీల కూరగాయలు మాత్రమే వాడుతున్నారని అలాగే హాస్టల్ నందు చికెన్ పెట్టి నాలుగు నెలలు దాటిందని కోడుగుడ్డు సంవత్సరం గడిచిందని విద్యార్థినులు వాపోయారు. హాస్టల్ గదులు స్లాబ్ పెచ్చుకలు ఊడి పడుతున్నాయని హాస్టల్ వార్డెన్ కు ఎన్ని సార్లు చెప్పిన పట్టించుకోవట్లేదని అందోళన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులతో దురుసుగా ప్రవర్తిస్తున్నారని మెనూ ప్రకారం పెట్టమని అడిగితే ఉంటే ఉండండి వెళ్తే వెళ్ళండి అంటూ నిర్లక్ష్య సమాధానం చెబుతున్నారని బెజవాడ సాయి శేషుకు విద్యార్థులు సమస్యలు వెళ్ళబుచ్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు బుక్కా కృష్ణవేణి హాస్టల్ ను పరిశీలించి సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. హాస్టల్లో ఉంటూ విద్యను అభ్యసించేందుకు దూర ప్రాంతాల నుండి వచ్చిన బాలికల పట్ల నిర్లక్ష్యం తగదని ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు కచ్చితంగా ఉండాలని ఆమె అన్నారు. హాస్టల్ విద్యార్థునుల సమస్యలను పరిష్కరించాలని ఆమె డిమాండ్ చేశారు. విద్యార్థులు సమస్యలు పరిష్కరించాలని బాధ్యతారాహిత్యంగా విద్యార్థుల పట్ల దురుసుగా ప్రవర్తించిన వార్డెన్ పై చర్యలు తీసుకోవాలని ఉన్నత అధికారుల దృష్టి సారించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బుక్క కృష్ణ వేణి,వంగా విజయ కుమారి ,ఎస్ఎఫ్ఐ నాయకులు నవ్య,భవాని, సాహితీ, సుప్రియ, కావ్య తదితరులు పాల్గొన్నారు.

# రెండో విడత గొర్రెల పంపిణీని తక్షణమే చేపట్టాలి

- జిఎంపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం అశోక్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 12 (నినాదం న్యూస్)**
డీడీలు కట్టిన గొల్ల కురుమలకు రెండో విడత గొర్రెల పంపిణీని తక్షణమే చేపట్టాలని లేకుంటే ప్రభుత్వంపై యుద్ధమే అని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం అశోక్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం గోపాలపురం గ్రామంలో సొసైటీ అధ్యక్షులు వడ్డేపూడి మల్లయ్య అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సొసైటీ సమావేశానికి ముఖ్య అతిథిగా బొల్లం అశోక్ హాజరై మాట్లాడుతూ.. రెండవ విడత గొర్రెల పంపిణీ కోసం గత సంవత్సరం గొల్ల కురుమలు డీడీలు కట్టి సంవత్సరం గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు ప్రభుత్వం స్పందించకపోవడం ఏమిటని విమర్శించారు. వడ్డీలు, బంగారం తాకట్టు పెట్టి ఒక్కొక్క గొర్ల కాపరి 43,750 రూపాయలు చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 80వేల మంది డిడిలు కట్టి సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెచ్చిన అప్పులకు



మిత్తిలు పెరుగుతున్నాయి కానీ, కొత్తగా ఏర్పడ్డ ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకపోవడం వల్ల గొల్ల కురుమల ఆందోళన చెందుతున్నారన్నారు. కట్టిన డీడీలు వాపస్ ఇవ్వాలని అర్జీలు పెట్టుకొని కూడా నెలలు గడుస్తున్న ఆ విషయంపై స్పందించిన దాఖలాలు లేవని అన్నారు. ఇప్పటికే ఎమ్మెల్యేలను, మంత్రులను, కలెక్టర్లను, పశు సంవర్ధక శాఖ శాఖ జిల్లా అధికారులను కలిసి రెండో విడత గొర్రెల పంపిణీ వేగవంతం చేయాలని వినతి పత్రాలు కూడా సమర్పించి రోజులు గడుస్తున్నాయని అన్నారు. గొర్రెల పంపిణీ చేయకపోవడం వల్ల అప్పులు తెచ్చి కట్టిన డిడిల వల్ల రాష్ట్రవ్యాప్తంగా గొల్ల కురుమలు చాలా నష్టపోతున్నారని అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా 2లక్షలకు గొర్రెల పంపిణీ పథకాన్ని పెంచి గొల్ల కురుమల అందరికీ గొర్రెలు పంపిణీ చేస్తామన్న హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి గొల్ల కురుమలకు స్పష్టమైన హామీ ఇచ్చి పంపిణి వేగవంతం చేయాలని లేనియెడల గొల్ల కురుమలందరూ ఈ ప్రభుత్వంపై తిరగబడే రోజులు వస్తాయని ప్రభుత్వాన్ని, అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఇమ్మడి గోవిందు, నాయకులు జడల శీను, చీర్ల వెంకన్న, ఎర్రబోయిన ఉపేందర్, పొదిళ్ల మల్లయ్య, వజ్జబోయిన లింగయ్య, కొమురయ్య, జావాది శీను, కట్టెబోయిన కొండల్ తదితరులు పాల్గొన్నారు.

## శివాలయానికి ధ్వజస్తంభం, ఇత్తడి తొడుగు, వెండి ఆభరణాల బహూకరణ



**కోదాడ, మార్చి 12 (నినాదం న్యూస్)**
కోదాడ పట్టణంలోనీ కోదండ రామాలయంలో వేంచేసియున్న అన్నపూర్ణ సమేత బోలా లింగేశ్వర స్వామి (శివాలయం) వారి ఆలయ ధ్వజస్తంభమును దానికి ఇత్తడి తొడుగులు, స్వామివారికి వెండి ఆభరణాలను శ్రీ కోదండ రామచంద్ర స్వామి దేవాలయ ధర్మకర్త నాగు బండి రంగాకు అందజేసినట్లు దాతలు శారద రాజశేఖర్ వారి కుమారులు సూర్యవంశీ శివ దత్తులు తెలిపారు. కోదాడ పట్టణంలో ప్రతిష్ట మహోత్సవం జరుపబోతున్న కోదండ రామాలయం లో వేంచేసియున్న అన్నపూర్ణ సమేత బోలా లింగేశ్వర స్వామి వారి ఆలయానికి ఆలయ ద్విజ స్తంభం, ఇత్తడి తొడుగు స్వామివారికి వెండి ఆభరణాలను గన్నవరపు శారద రాజశేఖర్ లు కోదండ రామాలయ ప్రతిష్ట ఉత్సవ నిర్మాణ కమిటీ సభ్యులతో కలిసి అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోదాడ పట్టణంలో శ్రీ కోదండ రామచంద్రస్వామి దేవాలయ పునర్ ప్రతిష్టా మహోత్సవం అంగరంగ వైభవంగా జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఆలయ ధర్మకర్తలు నాగు బండి రంగా మాట్లాడుతూ శ్రీ కోదండ రామస్వామి వారి దేవాలయ పునర్ ప్రతిష్ట మహోత్సవం ఈనెల 16వ తేదీ నుండి 20వ తేదీ వరకు జరిగే ప్రతిష్టాపన మహోత్సవంలో ఈ ప్రాంత ప్రజలందరూ పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందాలని ప్రజలందరినీ కోరారు. ఈ కార్యక్రమంలో ప్రతిష్ట ఉత్సవ నిర్మాణ కమిటీ సభ్యులు పైడిమరి వెంకటనారాయణ, పైడిమర్రి నారాయణరావు, గరిడేపల్లి లక్ష్మణరావు,పందిరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సమాజ అభివద్ధికి విద్యే ప్రధాన ఆయుధం



**చింతపల్లి, మార్చి 12 (నినాదం న్యూస్)**
సమాజ అభివృద్ధికి విద్య మాత్రమే ప్రధాన ఆయుధమని స్థానిక జెడ్పిటిసి సభ్యురాలు కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి అన్నారు. నల్లగొండ లోని ఉదయా అదిత్యభవన్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా జరిగిన సమావేశంలో మంగళవారం ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా అమె అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆనంతరం అమె మాట్లాడుతూ మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించడంతోపాటు దేశ పురోగతికి సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హారి చందన,జిల్లా మహిళా అభివృద్ధి అధికారి సక్కుబాయి,జిల్లా వైద్యాధికారి కొండల్ రావు, సి.డి.పి.ఓ.లావణ్య కుమారి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# హస్తం గూటికి చేరిన పిల్లుట్ల శ్రీనివాస్

- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

**కోదాడ, మార్చి 12 (నినాదం న్యూస్)**
అన్ని వర్గాలకు సామాజిక, సమతుల్యత కాంగ్రెస్ పార్టీలోనే సాధ్యమవుతుందని, ఆ పార్టీ సిద్ధాంతాలు నాలాంటి బహుజన నాయకుడికి అనుకూలంగా ఉన్నాయని అందుకే ఆ పార్టీలో తిరిగి మళ్లీ రావడం జరిగిందని బీఎస్పీ పార్టీ తరపున కోదాడ అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేసిన పిలుట్ల శ్రీనివాస్ అన్నారు. బీఎస్పీ పార్టీ సభ్యత్వానికి, పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పదవికి, శ్రీనివాస్ ఇటీవల రాజీనామా చేశారు. ఈ క్రమంలో మంగళవారం హైదరాబాదులోని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సమక్షంలో ఆయన కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బిఆర్ఎస్ తో బిఎస్పి పొత్తు ప్రస్థావన వచ్చినప్పుడే ఖండించడం జరిగిందని, బిఎస్పీలో ప్రవీణ్ కుమార్ నిస్సహాయుడని నిర్ణయాలు స్థానిక పరిస్థితులకు భిన్నంగా జాతీయ అధిష్టానం నియంతృత్వ ధోరణిలో ఉంటుందని అన్నారు. బహుజనవాదానికి ప్రవీణ్ కుమార్ నీరు పోస్తే అవకాశవాద అధిష్టానం నిర్వీర్యపరిచిందన్నారు. కొన్ని సందర్భాలలో ఆయన విసుగెత్తిపోయి ఏమీ చేయలేని స్థితిలో కొన్ని నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుందన్నారు. నిన్నటి వరకు నిత్యం గత ప్రభుత్వ



వైఫల్యాలను ఎండగడుతూ స్థానిక ప్రజా ప్రతినిధుల అరాచకాలపై పోరాటం చేసి, ఇప్పుడు ఇవన్నీ మర్చిపోయి పొత్తుతో సఖ్యత ఎలా కుదురుతుందని ఆయన అన్నారు. అన్ని వర్గాలను ఆదరించగలిగేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని, కోదాడ నియోజకవర్గంలో ఎమ్మెల్యే పద్మావతి సారధ్యంలో రాబోయే ఎన్నికల్లో ఇచ్చిన బాధ్యతను నిర్వర్తిస్తూ ఆరు గ్యారెంటీలను ప్రచారంతో పాటు లబ్దిదారులకు అందేలా ఎమ్మెల్యే ప్రజలకు మద్య ఒక సంధానకర్తగా ఉంటానని అన్నారు. పది సంవత్సరాలు పార్టీ అధికారానికి దూరంగా ఉన్న ధైర్యం కోల్పోకుండా పార్టీని అంటిపెట్టుకొని ఉన్న ప్రతి కార్యకర్తకు విధేయుడిగా ఉంటానన్నారు. దేశ పరిస్థితులు బాగుపడాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు.

## ఇతర పార్టీల నాయకులను కాంగ్రెస్‌లోకి చేర్చుకోవద్దంటూ నిరాహార దీక్ష, ర్యాలీ



**మిర్యాలగూడ, మార్చి 12 (నినాదం న్యూస్)**
అధికార దాహంతో కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధమవుతున్న ఇతర పార్టీల నాయకులను చేర్చుకోవద్దంటూ పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బంటు రమేష్ ఆధ్వర్యంలోమంగళవారం పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ వద్ద నిరాహార దీక్ష చేపట్టారు. ముందుగా హనుమాన్ పేట ఫ్లైఓవర్ నుండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం మీదుగా రాజీవ్ భవన్ కు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో శిబిరం ఏర్పాటు చేసి నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ తరఫున ఎమ్మెల్యేలు, ఎంపీలుగా, సర్పంచ్ ఎంపీటీసీలుగా గెలుపొందిన వారు పార్టీకి నమ్మకద్రోహం చేసి అధికార దాహంతో టిఆర్ఎస్ పార్టీలో చేరారు అన్నారు. ఆపై దశాబ్ద కాలంగా కార్యకర్తలపై అనేకరకాల వేధింపులు దౌర్జన్యాలకు పాల్పడ్డారని, అక్రమ కేసులు కూడా పెట్టి హింసించారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు అన్ని రకాల కుయుక్తులు చేస్తున్నారని ఈ చర్యలను నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలంతా తీవ్రంగా ఖండిస్తున్నారని అన్నారు. కార్యకర్తల మనోభీష్టం మేరకు అధిష్టానం ఇతర పార్టీల నాయకులను కాంగ్రెస్ లోకి తీసుకోవద్దంటూ అల్టిమేటం జారీ చేయాలని, అప్పటివరకు నిరాహార దీక్ష విరమించబోనని అన్నారు. ఈ కార్యక్రమంలో కోటిరెడ్డి, సైదిరెడ్డి, పోలగాని వెంకటేష్ గౌడ్, వెంకన్న, వీరయ్య, నగేష్, సుధాకర్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు పద్మ, లక్ష్మమ్మ, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవం



**మిర్యాలగూడ, మార్చి 12 (నినాదం న్యూస్)**
వాసవి క్లబ్ గ్రేటర్ మిర్యాలగూడ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక బస్టాండ్‌లో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జిల్లా ప్రతినిధుల సలహాతో ఇంటర్నేషనల్ వాసవీ క్లబ్ ఆదేశాలమేరకు క్యాలండర్ అఫ్ ఈవెంట్స్ ప్రకారం మహిళ దినోత్సవం సందర్భముగా స్థానిక బస్టాండ్ లో గ్రేటర్ క్లబ్ స్టాండ్ ముందు వాసవీ క్లబ్ గ్రేటర్ ప్రెసిడెంట్ రేపాల శ్రీనివాస్ ఆధ్వర్యములో ఆర్టీసీ కార్మికులకు ,స్వీపర్ లకు ఆఫీస్ స్టాఫ్‌కు చీరలు, టవల్స్, మరియు అల్పాహారం, స్నాక్స్ స్వీట్స్ పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధి గా ఆర్టీసీ అసిస్టెంట్ డిపో మేనేజర్,మహిళా వనిత క్లబ్ జిల్లా పిఆర్ ఓ రాయపూడి భవానీ. తెడ్ల జవహర్ బాబు గారు, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ లకుమారపు పాండు రంగయ్య , ఐపీసీ మిరియాల శాంత్రయ్య , సెక్రెటరీ గుండా మల్లయ్య ,కోశాధికారి గోను గుంట్ల జనార్ధన్ ,వైస్ ప్రెసిడెంట్ పాంపాటి రామలింగయ్య, రంగా శ్రీనివాస్, మంచు కొండ శ్రీనివాస్, సరస్వతి పథకం జిల్లా ఇన్చార్జి ఊటుకూరి శ్రీనివాస్, జోన్ చైర్మన్ లకుమారపు రమేష్ జిల్లా నల్గొండ మాజీ ప్రెసిడెంట్ గౌరు రాజేష్ వనిత క్లబ్ జోన్ చైర్మన్ రమాదేవి ప్రెసిడెంట్ గుండాలక్ష్మి , ,గుంటూరు అనిత గారు ,మందాలపు శ్రీనివాస్ ఆర్టీసీ విజయలక్ష్మి. ఏ ఎం డిపో స్టాఫ్, మరియు వాసవీ క్లబ్ సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు.

## అభయాంజనేయ స్వామి దేవాలయంలో అన్నదానం



**కోదాడ టౌన్, మార్చి 12 (నినాదం న్యూస్)**
కోదాడ పట్టణంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో కొలువై ఉన్న అభయాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నెలవారి దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదానాన్ని దాతలు, ఆలయ కమిటీ సభ్యులు కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకురి అంజయ్య,ఆలయ సెక్రటరీ కోట. తిరుపతయ్య, అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి. హనుమంతరావు ఆలయ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, సత్యం, బ్యాటరీ చారి, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి కార్మికుల వినతి

**మిర్యాలగూడ, మార్చి 12 (నినాదం న్యూస్)**
గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్ జిల్లా నాయకులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతన అమలు చేయాలని డిమాండ్ చేశారు గత ఆరు ఏడు నెలలుగా జీతాలు లేక కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే పెండింగ్ జీతాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రోజంతా చాకిరి చేసిన కనీస వేతనాలు అమలు కావడం లేదని గ్రామపంచాయతీలో కార్మికులను పెంచి తమ వేతనంలో కోత విధిస్తున్నారని ఆరోపించారు. కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని ప్రమాదం జరిగినప్పుడు 10 లక్షల రూపాయలు పరిహారం అందించి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలన్నారు. కార్మికులకు అవసరమైన



యూనిఫాం బూట్లు పరికరాలు సరఫరా చేయాలన్నారు. కార్మికుల సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారాన్ని కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్, దయనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ఇంటర్ పరీక్షలను నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన



**నల్గొండ బ్యూరో, మార్చి 12 (నినాదం న్యూస్)**
ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన అన్నారు. మంగళవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలో ఇంటర్ పరీక్షల నిర్వహణను పరిశీలించారు. పలు పరీక్ష కేంద్రాలకు వెళ్లి పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు. ముందుగా ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఇంటర్ పరీక్ష కేంద్రానికి వెళ్లి ఆ కేంద్రానికి కేటాయించిన విద్యార్థులు, హాజరైన , గైర్హాజరైన విద్యార్థులు, తదితర విషయాలను పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ మున్వర్ అమీనా తో అడిగి తెలుసుకున్నారు. కాగా ఈ పరీక్ష కేంద్రానికి మొత్తం 363 మంది అభ్యర్థులను కేటాయించగా, మంగళవారం నాటి పరీక్షకు 11 మంది గైర్హాజరయ్యారని, 352 మంది పరీక్షకు హాజరైనట్టు చీఫ్ సూపరింటిండెంట్ జిల్లా కలెక్టర్ కు వివరించారు.అనంతరం ప్రగతి జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. అక్కడ 305 మంది విద్యార్థులకు గాను, 9 మంది అభ్యర్థులు గైర్హాజరు కాగా,296 మంది పరీక్షకు హాజరయ్యారు. పరీక్షలు సవ్యంగా నడుస్తుండడం పట్ల జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. తక్కిన పరీక్షలను సైతం ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా జాగ్రత్తగా నిర్వహించాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఆయా పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, నిర్వాహకులను ఆదేశించారు. స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్, డిపార్ట్మెంటల్ అధికారులు ఎం. ఏ. ఖలీమ్, సాజీద్ మున్వర్, తదితరులు ఉన్నారు.

## చిన్నారి దీపక్‌కు ఆర్థికసాయం అందజేత



**కోదాడ, మార్చి 12 (నినాదం న్యూస్)**
బ్రెయిన్‌లో బ్లడ్ క్లాట్అయిక్ హైదరాబాదులోని కిమ్స్ హాస్పటల్లో చికిత్స పొందుతున్న దీపక్ హెల్పింగ్ హాండ్స్ ట్రస్ట్ మెగా డొనేషన్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కస్తూరి సురేష్, డిఎంహెచ్ఎం ఫౌండేషన్ కొల్లు నవీన్ అండగా నిలబడ్డారు. సోషల్ మీడియా వేదికగా ఆ బాలుడి పరిస్థితిని చూసి చలించిన వీరు వారికి సహాయం చేసేందుకు సోషల్ మీడియా వేదికగా కొంతమంది 15,300 రూ .నగదను సేకరించి మంగళవారం బాబు తండ్రి రాజశేఖర్‌కు అందించారు. నా కుమారుడికి అండగా నిలబడ్డ ప్రతి ఒక్కరికి దీపక్ తండ్రి అభినందనలు తెలిపారు. బాబు వైద్య చికిత్సకు 15 లక్షల వరకు ఖర్చు అవుతుందని దాతలు ఎవరైనా ఉంటే ముందుకు రావాలని 8333061345 ఫోన్‌పే, గూగుల్‌పే ద్వారా ఆర్థిక సహాయం అందించి అండగా నిలబడాలని,తన కుమారుడు దీపక్‌ను బతికించాలని వేడుకున్నారు.

## క్రిష్ణగిరి పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం



**వనపర్తి జిల్లా ప్రతినిధి మార్చి 12 (నినాదం న్యూస్)**
క్రిష్ణగిరి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు విద్యార్థులు ఉపాధ్యాయులుగా పాఠశాలలో విద్యార్థులకు బోధించారు విద్యార్థులు ఉపాధ్యాయులుగా బోధించడం పట్ల తమ తల్లిదండ్రులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు భవిష్యత్తులో తమ పిల్లలు పై చదువులు చదివి ఉన్నత స్థాయికి వెళ్లాలని విద్యార్థుల పట్ల ఆశలు పెంచుకున్నారు. హెచ్ఎం గా ఎం గణేష్ డి ఈ ఓ గా ఆర్ శివ ఎంఈఓగా పి మానస ఉపాధ్యాయులుగా నక్క గాయత్రి తదితరులు విద్యార్థులకు బోధించారు కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ స్వామి ఉపాధ్యాయులు సిహెచ్ శైలజ ఎస్ గసర్లు బి శ్రీనివాస్ వీవీలు డి రవి ఎండి వహీద్ పాల్గొన్నారు.

## డబుల్ బెడ్‌రూమ్ కాలనీ సమస్యలు పరిష్కరిస్తాం

- మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి.కృష్ణ

**వనపర్తి జిల్లా ప్రతినిధి మార్చి 12 (నినాదం న్యూస్)**
డబుల్ బెడ్రూం ఇండ్ల కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు బి.కృష్ణ అన్నారు. మంగళవారం వనపర్తి పట్టణంలోని చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీని ఆయన సందర్శించారు. కాలనీ మొత్తం తిరిగి సమస్యలను, సౌకర్యాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మంచినీటి సమస్య, డ్రైనేజీ, విద్యుత్ దీపాలు, సిసి రోడ్లు, సెప్టిక్ ట్యాంక్ తదితర సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. మంచినీటి సౌకర్యం లేక చాలామంది డబుల్ బెడ్రూం ఇండ్లలోకి రావడం లేదని, నీటి



సమస్య, డ్రైనేజీ సమస్యలు పరిష్కారమైతే లబ్ధిదారులందరూ ఇక్కడ నివాసం ఉంటారని కాలనీవాసులు ఆయన దృష్టికి తెచ్చారు. దీనికి స్పందించిన ఆయన ఈ పనులు పూర్తి కావాలంటే రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవార్ ను ఇక్కడికి తీసుకొచ్చి ఈ సమస్యలను వారి దృష్టికి తెస్తానన్నారు.

# పాండవులగుట్ట దేశంలోనే అద్భుతమైన ప్రాంతం

- ప్రాచీన వారసత్వ సంపదను కాపాడుకోవడం అందరి బాధ్యత
- జయశంకర్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి 12 (నినాదం న్యూస్)** రేగొండ మండలంలోని పాండవుల గుట్ట దేశంలోనే ఏకైక అద్భుతమైన ప్రాంతమని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. ఆజాద్ అమృత్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జియో లాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రేగొండ మండలం పాండలగుట్ట వద్ద నిర్వహించిన జియో హెరిటేజ్ అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ముఖ్యఅతిథిగా హాజరైజ్ వాక్ ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ భవేష్ మాట్లాడుతూ ప్రాచీన వారసత్వ సంపదను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతను అన్నారు. మన వారసత్వ సంపదలను, ఇతర వనరులను కాపాడడానికి జియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా పనిచేస్తుందని అన్నారు. 174 సంవత్సరాల క్రితం జయలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా సంస్థ ఏర్పడిందని అన్నారు. పురాతన వారసత్వ ప్రదేశాలు గుర్తిస్తున్న క్రమంలో దేశంలో 90 ప్రాంతాలను జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా గుర్తించిందని అందులో మన జిల్లాలోని పాండవుల గుట్టను గుర్తించడం సంతోషకరమని అన్నారు. హిమాలయాల కంటే ముందుగానే మన పాండవుల గుట్ట ఏర్పడినట్లు చరిత్ర ఆధారాలు ఉన్నాయని తెలిపారు. ప్రాచీన పాండవుల గుట్టను చూడడానికి చాలామంది ఇతర ప్రాంతాల నుండి వస్తారని దాని ద్వారా ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. పాండవుల గుట్ట లాంటి ప్రాంతాలలో జియో హెరిటేజ్ లాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఈ ప్రాంతానికి గుర్తింపు లభించి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తాయని తెలిపారు. విద్యార్థులు ప్రాచీన వారసత్వ సంపద గురించి అవగాహన పెంపొందించుకుని, వాటిని కాపాడుకోవడం కోసం పాటుపడాలని జిల్లా కలెక్టర్ కోరారు. అనంతరం జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా డైరెక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ జాతీయ భూ విజ్ఞాన వారసత్వ సంపదను సంరక్షించడానికి అనేక చట్టాలను రూపొందించుకుంటున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అధ్వర్యంలో జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ద్వారా భావితరాలకు మన ప్రాచీన వారసత్వ సంపద గూర్చి తెలిపేందుకు ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమం చేపట్టడం జరిగింది అన్నారు. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా దేశ వ్యాప్తంగా 90 అతి ప్రాచీన ప్రాంతాలను గుర్తించిందని అందులో తెలంగాణ రాష్ట్రంలోని పాండవుల గుట్ట ఒకటని అన్నారు. విద్యార్థులు పాండవుల గుట్ట గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందని, రాబోవు రోజుల్లో సైంటిస్టులుగా ఎదిగి మన జిల్లాకు, రాష్ట్రానికి, తద్వారా దేశానికి సేవలు అందించాలని ఆయన సూచించారు. ఇతర రాష్ట్రాలతో పోల్చి చూస్తే పాండవుల గుట్ట గొప్ప ప్రాముఖ్యత కలిగిన ప్రాంతమని 168.5 కోట్ల సంవత్సరాల క్రితం ఇసుక రేణువుల ద్వారా గుట్ట ఏర్పడిందని తెలిపారు. పాండవుల గుట్ట దేశంలోనే ఏకైక అద్భుతమైన ప్రాంతం అని 150 మీటర్ల ఎత్తుతో 3 నుండి 7 కిలోమీటర్ల పొడవు ఉత్తర, దక్షణ దృవాల వైపు ఏర్పడిందన్నారు. చరిత్ర ఆధారాల



ప్రకారం పాండవుల గుట్టలో రాష్ట్రకూటులు, పాండవులు వచ్చి నివాసం ఉన్నట్లు చరిత్ర చెబుతుందని అన్నారు. ఇక్కడ ఉన్న రాక్ పెయింటింగ్ అద్భుతంగా అందరినీ ఆకట్టుకుంటుందన్నారు. క్రీస్తు పూర్వం 10వేల సంవత్సరాల నుండి 5 వేల సంవత్సరాల వరకు ఉన్న ఆదిమానవుల కాలం నాటి ప్రాచీన చిత్రాలు రేపటి భావి తరాలకు చూపెట్టడం కోసం జియో హెరిటేజ్ అవగాహన సదస్సు కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఇసుక రేణువుల ద్వారా ఏర్పడిన ప్రాంతం ఇది జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి ఈ ప్రాంతాన్ని ఇంకా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి వసంత, ఎంపీపీ పున్నం లక్ష్మీ, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి

- ట్రాఫిక్ ఏఎస్ఐ వెంకటేశ్వర్లు



**కోదాడ, మార్చి 12 (నినాదం న్యూస్)** ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని కోదాడ పట్టణ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలో ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించి మాట్లాడారు. ప్రతి ఆటో డ్రైవర్ కచ్చితంగా యూనిఫామ్ ధరించాలన్నారు. ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దన్నారు. ప్రతి ఒక్కరు లైసెన్స్ కలిగి ఉండాలని మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనలను పాటించకపోతే ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ బాల్తు శ్రీనివాస్, హెూంగార్డులు శేఖర్ రెడ్డి, ఆటో డ్రైవర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## ఐదు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

- 9 మందిపై కేసు నమోదు...



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి 12 (నినాదం న్యూస్)** చిట్యాల మండలంలోని చైన్ పాక గ్రామ శివారు వెంచరామి, అందుకు తండా గ్రామ శివారు మానేరు వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లను మంగళవారం పట్టుకున్నట్లు సీఐ మల్లేష్, ఎస్సై శ్రావణ్ కుమార్ లు తెలిపారు. చిట్యాల మండలంలోని అందుకు తండా గ్రామానికి చెందిన అజ్మీర నందు నాయక్ , నేరేడుపల్లి, వజిన పల్లి గ్రామాలకు చెందిన డ్రైవర్లు, ఓనర్లు వరుసగా మేకల స్టాలిన్, తాళ్లపల్లి స్వామి, భీముని మహేందర్, దానవెన మహేందర్, బండి కిరణ్, గట్టు శ్రావణ్, జంగిటి కార్తీక్, బండి విష్ణు లు ఎ లాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తుండగా ట్రాక్టర్లను పట్టుకొని నలుగురు డ్రైవర్లు, నలుగురు ఓనర్లపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు. దాడుల్లో ఏఎస్ఐ ఈశ్వరయ్య, హెడ్ కానిస్టేబుల్లు యాకయ్య, రవి, కానిస్టేబుల్స్ జై శ్రీధర్, ఎస్ సిద్ధార్థ, ఏ నవీన్, ఎండి అస్లాం జానీ, జి లింగన్న పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ స్టేట్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్‌గా హరూన్ ఖాన్

**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 12 (నినాదం న్యూస్)**



తెలంగాణ స్టేట్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ గా నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన 13వ డివిజన్ కార్పొరేటర్ హరూన్ ఖాన్ ఎంపికయ్యారు. తెలంగాణ లో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల పలు కార్పొరేషన్ లకు కొత్త పాలకవర్గాన్ని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అందులో భాగంగా నిజామాబాద్ నగరానికి చెందిన కార్పొరేటర్ హరూన్ ఖాన్ ను స్థానిక సంస్థల కోటాలో పిసిబీ బోర్డ్ మెంబర్ గా నియమించారు. తన నియమకానికి కృషి చేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మాజీ మంత్రి షబ్బీర్ అలీకి, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హంధాన్ లకు ప్రతి ఒక్కరికి హరోన్ ఖాన్ కృతజ్ఞతలు తెలిపారు. నగరంలోని 13వ డివిజన్ నుంచి గడిచిన ఎన్నికల్లో హరూన్ ఖాన్ ఎంఐఎం తరపున కార్పొరేటర్ గా గెలిచారు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన మొదటి కార్పొరేటర్ కావడంతో హారోన్ ఖాన్ కు కాంగ్రెస్ సముచిత స్థానం కల్పించిందని 13వ డివిజన్ నాయకులు ఇమ్రాన్ ఖాన్ తెలిపారు.

## నిశిత ఇంటర్నేషనల్ స్కూల్‌కు పర్మిషన్ లేదు

- డిఈవో దుర్గా ప్రసాద్

**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 12 (నినాదం న్యూస్)** నిజామాబాద్ నగరంలోని అమ్మవెంచర్ లో నూతనంగా ఏర్పాటు అవుతున్న నిశిత ఇంటర్నేషనల్ స్కూల్ కు విద్యాశాఖ నుంచి ఎలాంటి అనుమతులు ఇవ్వలేని జిల్లా విద్యాశాఖ అధికార దుర్గాప్రసాద్ తెలిపారు. జిల్లాలో గుర్తింపు లేకుండా అడ్మిషన్లు నిర్వహిస్తున్నకార్పొరేట్, ప్రైవేట్ పాఠశాల, కోచింగ్ సెంటర్లలో విద్యార్థులను చేర్పించవద్దని డిఈవో తెలిపారు. కొన్ని ప్రైవేట్ పాఠశాలల యజమాన్యాలు ఎటువంటి అనుమతులు లేకుండా, ప్రభుత్వ గుర్తింపు లేకుండా వాటికి ప్రభుత్వ గుర్తింపు కొరకు ప్రపోజల్స్ ను సంబంధిత కార్యాలయంలో సమర్పించకుండానే 2024-25 సంవత్సరంనకు కార్పొరేట్ స్కూల్ పేరిట ఇంటర్నేషనల్ స్కూల్ పేరిట ప్రవేశాలు తీసుకుంటున్నారని తెలిసిందన్నారు. నగరంలోని నిశిత ఇంటర్నేషనల్ స్కూల్ పేరిట బోర్డు పెట్టి ప్రవేశాలు తీసుకుంటున్నారని, ఆల్ ఫోర్స్ కోచింగ్ సెంటర్ మాక్లూర్ లో అనుమతులు లేకుండా క్లాసులు నిర్వహిస్తున్నారని అన్నారు. అనుమతి లేని పాఠశాలలు, కోచింగ్ సెంటర్లను ఏమైనా నడుస్తున్నచో ప్రవేశాలు తీసుకున్నచో వాటిని గుర్తించి నోటీసులు లేకుండా మూసివేయాలని మండల విద్యాశాఖ అధికారులకు డిఈవో ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలోని విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలకు ఏదైనా పాఠశాలలో ప్రవేశాలు తీసుకునే ముందు ఆ పాఠశాలకు ప్రభుత్వ గుర్తింపు ఉందో లేదో అని సంబంధిత మండల విద్యాశాఖ అధికారులను తెలుసుకుని ప్రవేశాలు తీసుకోవాల్సిందిగా కోరారు.

# హైదరాబాద్‌కు తరలిన బీజేపీ శ్రేణులు



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి 12 (నినాదం న్యూస్)** రేగొండ మండలం బిజెపి మండల అధ్యక్షుడుదాసరి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లో జరుగబోయే బూతు సమ్మేళన సమావేశానికి ఆ పార్టీ శ్రేణులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిధర్ రెడ్డి పాల్గొని జండా ఊపి బస్సును ప్రారంభించారు. అనంతరం కార్యకర్తలతో పాటు బస్సులో హైదరాబాద్ కు బయలుదేరి వెళ్ళారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నిషిధర్ రెడ్డి మాట్లాడుతూ వచ్చే పార్లమెంటు ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక సీట్లు గెలిపే లక్ష్యంగా కేంద్ర హెూం శాఖ మంత్రివర్యులు అమిత్ షా మంగళవారం జరగబోయే బూత్ అధ్యక్షుల సమ్మేళన సమావేశాలో పాల్గొనడం జరుగుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో దేశం సుభిక్షంగా ఉందని అన్నారు. పేద ప్రజల కోసము మోడీ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాడని తెలిపారు. అయోధ్యలో బాల రాముని ప్రతిష్టతో దేశ ప్రజలందరూ ఆనందం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈసారి మూడోసారి ముచ్చటగా నరేంద్ర మోడీ ప్రధాని కావడం తథ్యం మని 400కు పైగా సీట్లు భారతీయ జనతా పార్టీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ లింగంపల్లి ప్రసాద్ రావు, నాయకులు మెతుకుపల్లి బుచ్చిరెడ్డి, గన్ రెడ్డి లింగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు సురుగురి రాజేందర్ రెడ్డి పెండ్యాల రాజు, రంజిత్ శ్రీధర్. రాజు, శంకర్, దొడ్ల రత్నాకర్, శ్రీను, అనిల్, రఘుపతి రెడ్డి, సుమన్, దామోదర్, రాజు, మల్లన్న, సాంబారెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్కో ఆర్‌జి మెంబర్‌గా రఘుపతి ఎన్నిక..



**కోదాడ, మార్చి 12 (నినాదం న్యూస్)** ఇఫ్కోకి ఆర్‌జిబి మెంబర్‌గా మండల పరిధిలోని చిమిరియాల సొసైటీ చైర్మన్ కొత్త రఘుపతి మంగళవారం హైదరాబాదులోని ఇఫ్కో ప్రధాన కార్యాలయంలో ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఇఫ్కో ఎన్నికల అధికారి రాజగోపాల చారి ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించగా 14 ఓటర్లకు కాను ఎనిమిది ఓట్లు రావడంతో కొత్త రఘుపతి ఇఫ్కోఆర్ జి బి మెంబర్ గా కొత్తా రఘుపతి ఎన్నికయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాకు సహకరించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి, స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి, నాయకులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డికి, ముత్తవరపు పాండురంగారావుకి ,వంగవీటి రామారావుకి, నల్గొండ జిల్లా కాంగ్రెస్ నాయకులకు, కాంగ్రెస్ నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ లు డేగ బాబు, జొన్నలగడ్డ హనుమయ్య, నలజాల శ్రీనివాసరావు, నంబూరి సూర్యం, బుర్ర వెంకటేశ్వరరావు, రామిరెడ్డి, బజ్జూరి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోటరి క్లబ్ జేమ్స్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 12 (నినాదం న్యూస్)** రోటరీ క్లబ్ జేమ్స్ నిజామబాద్ వారి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ సందర్భంగా జరిగిన వారోత్సవాలలో తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ మహిళ కాలేజి నాగారం లో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ ప్రముఖ డాక్టర్ వనం అరుణ గారు విచ్చేసి మాట్లాడారు అలాగే విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆకాశంలో సగం%ూ% అవకాశాల్లో సగం.. అన్నింటా సగం.. అంటూ ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకల సంబరాలు అంగరంగ వైభంగా జరుపుకుంటున్నాం. విధిరాతను ఎదిరించి ఆత్మగౌరవానికి ప్రతీక నిలుస్తూ ఎందరో నారీమణులు చరిత్రలో తమకంటూ ఓ స్థానాన్ని సాధించుకున్నారన్నారు. 'మహిళల స్థితిగతులు బాగుపడనిదే సమాజం అభివృద్ధి చెందదని, ఏ పక్షి అయినా ఒక రెక్కతో ఎగరలేదు' అన్న స్వామి వివేకానంద మాటలు మరోసారి స్మరిస్తూ.. 'జయహెూ... జనయిత్రి' ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళామూర్తులకు శు




భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.సయ్యద జైనబ్, రోటరీ క్లబ్ జేమ్స్ ప్రాజెక్ట్ చైర్మన్ కోటగిరి చంద్రశేఖర్, రోటరీ క్లబ్ కార్యదర్శి వీరబ్రహ్మం, సభ్యులు సూర్యప్రకాష్, గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిని సన్మానించిన ఐజేయు జిల్లా కమిటీ

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి 12 (నినాదం న్యూస్)** మంగళవారం హైదరాబాదు లోని దేశోద్ధారక భవన్‌లో రాష్ట్ర కమిటి అధ్యక్షులు విరాహత్ అలీ అధ్యక్షతన చేపట్టిన ఎగ్జిక్యూటివ్ మీటింగ్ లో ముఖ్య అథిదిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమి చైర్మన్ కె. శ్రీనివాసరెడ్డి ని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్ అధ్వర్యంలో జిల్లా కమిటీ సభ్యులు పుష్ప గుచ్చం అందించి శాలువా తో సత్కరించడం జరిగింది. అనంతరం టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ హలీని సత్కరించారు. అనంతరం జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి శ్రీనివాస్ రెడ్డికి వివరించి, జిల్లాలో అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయించాలని, జర్నలిస్ట్ హెల్త్ కార్డులు వెంటనే అమలయ్యే విధంగా చూడాలని ,జర్నలిస్టుల పైన దాడులు జరగకుండా ఉండేందుకు ఒక ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని కోరారు. ఇళ్ల స్థలాలతో పాటు, రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జర్నలిస్ట్ కు ఉపయోగపడే హెల్త్ కార్డులను తీసుకొస్తామని సానుకూలంగా స్పందించిన శ్రీనివాస్ రెడ్డికి జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ



కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సామంతుల శ్యామ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సామల శ్రీనివాస్ ,టెమ్జ్ జిల్లా అధ్యక్షుడు కొంకుల సాంబయ్య, బత్తుల మల్లేషం మరియు ఇతరులు హాజరయ్యారు.

## కోడవటంచ లక్ష్మీ నరసింహా స్వామి హుండీ ఆదాయం 11 లక్షలు



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి 12 (నినాదం న్యూస్)** రేగొండ మండలంలోని కొడవటంచ శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ హుండీ ఆదాయం 11 లక్షల 58 వేల రూపాయలు వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం ఆలయ ఆవరణంలో ఐదు నెలల గాను ఉండి లను దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ అనిల్ ఆధ్వర్యంలో లెక్కించినట్లు తెలిపారు. 10 లక్షల 99235 రూపాయల నోట్ల ద్వారా, 58,776 నాణెముల ద్వారా, మొత్తం 11 లక్షల 58, 011 రూపాయల ఆదాయం వచ్చినట్లు వివో శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమములో ఆలయ కమిటీ చైర్మన్ ముల్కనూరి బిక్షపతి, అర్చకులు బుచ్చమాచార్యులు, శ్రీనివాసాచార్యులు, ధర్మకర్తలు ఎం. శ్రీధర్, ఎం. ఓంకార్, డి. కోటేశ్వర్ రావు, కె. జోగేందర్, ఎస్. సుదర్శన్, ఎల్ తిరుపతి, సధిరం లక్ష్మి, సంజీవ రెడ్డి, పేరాల తిరుపతి, ఇల్లి కళావతి మరియు పోలిస్ సిబ్బంది, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీకి చార్‌సా పక్కా..కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు డక్కా ఇవ్వడం పక్కా..

- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 12 (నినాదం న్యూస్)** హైదరాబాద్ ఎల్ బి స్టేడియంలో జరుగుతున్నా బిజెపి విజయ సంకల్ప ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా లికేంద్ర హెూం మంత్రి అమిత్ షా విచేస్తున్న కార్యక్రమానికి ఇందూర్ నుండి అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణతో పాటు బిజెపి శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున బయలుదేరారు. ఈ సందర్భంగా ధన్ పాల్ మాట్లాడుతు దేశ ప్రజలందరు పీర్ ఏక్ బార్ మోడీ సర్కార్ ను కోరుకుంటున్నారని, దేశానికి స్వతంత్రం వచ్చినప్పటినుండి 60 ఏళ్ల కాంగ్రెస్ పాలన ఒకేఎత్తు అయితే గడిచిన పదేళ్ల బిజెపి నరేంద్ర మోడీ పాలన ఒకేఎత్తు అని,ఒక్క అవినీతి మచ్చ లేకుండా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చిట్టాచివరి పేదోని అదించాలనే లక్ష్యంతో, గ్రామాల పట్టణాల అభివృద్దే ద్యేయంగా అనేక సంక్షేమ పథకాలు తీసుకురావడం జరిగిందన్నారు. అయోధ్యలో రామ మందిర నిర్మాణం,370 ఆర్టికల్ రద్దు, మహిళా రిజర్వేషన్ బిల్,సిటిజన్ షిప్ ఆమెండమెంట్ యాక్ట్, చంద్రయాన్, భారత దేశ ఆర్థిక వ్యవస్థ 5వ స్థానానికి తీసుకురావడం లాంటి ఎన్నో విజయాలు బిజెపి తోనే సాధ్యం అయ్యాయని,ప్రపంచం మొత్తం భారత్ వైపు చూసేలా చేసిన ఘనత బిజెపి పార్టీ నరేంద్రమోడీ గారిది అని, తెలంగాణలొ కూడా ప్రజలందరు బిజెపి వైపు చూస్తున్నారని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అధిక స్థానాలను బిజెపి కైవసం చేసుకుంటుందని,ఇసారి బిజెపి కి చార్ సౌ పక్క అని తెలంగాణలొ ప్రజలు కాంగ్రెస్, బిఆర్ఎస్ కి డక్క ఇవ్వడం కూడా పక్క అని ధీమా వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలొ బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, కార్పొరేటర్లు, ఇల్లేందుల మమతా ప్రభాకర్,



బంటు వైష్ణవి రాము, మెట్టు విజయ్, మండల అధ్యక్షులు, పుట్ట వీరేందర్, పోలింగ్ బూత్ అధ్యక్షులు, స్థాయి నాయకులు,బీజేపీ నాయకులు భాస్కర్, హరీష్ రెడ్డి, చింతకాయల రాజేందర్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్‌లో ఉత్సాహంగా, ఉల్లాసంగా అస్త్రా..



**కరీంనగర్, మార్చి 12 (నినాదం న్యూస్)**
విద్యార్థులకు కళల పట్ల అవగాహన కలిగించాలని వాటిలో పాల్గొనేలా ప్రోత్సాహం కల్గించాలని తద్వారా వారికి విజయ అవకాశాలు చాలా ఎక్కువగా ఉంటాయని ప్రముఖ పోటీ పరీక్షల శిక్షకులు ఎం. బాలలత అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి తో కలిసి స్థానిక రేకుర్తిలోని ఒక ప్రైవేట్ వేడుక మందిరంలో అస్త్రా పేరుతో నిర్వహించినటువంటి పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు జ్యోతి ప్రజ్వలన చేసి సరస్వతి మాత,విగ్రహానికి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులు సమాజంలో వెలువడుతున్న మార్పులనుగుణంగా వ్యవహరించి విజయం సాధించి అత్యుత్తమంగా ఉండాలని చేప్పారు. తమ జీవితంలో ఎన్నో అడ్డంకులు ఎదుర్కొన్న తల్లిదండ్రుల ఆశయాన్ని వమ్ము చేయకుండా సడలని విశ్వాసంతో ముందుకు పయణించి విషయాల పట్ల పట్టు సాధించడం ద్వారా నేడు నేను ఈ స్థితిలో ఉన్నానని చెప్పారు. చాలా మంది విద్యార్థులు రెట్టింపు విశ్వాసంతో విజయమే లక్షంగా దూసుకుపోవాలని తెలుపుతూ ప్రపంచ అభివృద్ధికి ఒక గొప్ప పాత్రదారునివి కావాలని చెప్పారు. పుస్తక పఠనంతో పోటి పరీక్షలలో పాల్గొనడం ద్వారా మనం ఎక్కడమనేది మీకు తెలుస్తుందని చెప్పారు. స్వామి వివేకనంద అన్నట్టుగా లక్షాలను చేధించడం కేవలం సతబుద్ధి కలిగిన వారే చేయగలుగుతారని చెప్పారు.మీ అందరికి మీ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి చాలా ఆదర్శం అని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పారు.డా వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, నేడు మన జీవితాన్ని ఇతరులకు ఆదర్శంగా కావాలని వివిధ స్థాయిలలో విజయాలను అందుకొని సమాజంలో చేరగని ముద్ర వేసి చాలా గొప్పగా ఉండాలని చెప్పారు. మన ముఖ్య అతిథి ఎన్నో వేల మందికి అత్యుత్తమంగా శిక్షణ ఇస్తూ అగ్రగామిగా కొనసాగడం చాలా అభినందనీయడని కొనియాడారు. విద్యార్థులందరూ సమయాన్ని సరిగ్గా వినియోగించి ముందుకు పయనించడమే కాకుండా సమాజాభివృద్ధిలో పాత్రులు కావాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులు పాల్గోనారు.

## రేవంత్ రెడ్డి సారధ్యంలో అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్న రాష్ట్రం

- హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వోడితల ప్రణవ్



జమ్మికుంట, మార్చి 12 (నినాదం న్యూస్)
తెలంగాణలో కాంగ్రెస్ పార్టీతో ఏర్పడిన తర్వాత ఇచ్చిన హామీలతోపాటు మరెన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజల సంక్షేమ కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ముందుకు దూసుకు వెళు తుందని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వోడితల ప్రణవ్ అన్నారు. మంగళవారం రాష్ట్ర క్యాబినెట్ సమావేశం లో పలు సంక్షేమ పథకాలకు ఆమోదం తెలుపుతూ నిర్ణయాలు తీసుకోవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలతోపాటు ఇచ్చిన హామీలన్నీ వంద రోజుల లోపే నెరవేర్చడం గొప్ప విషయమని ఆయన అన్నారు. పేదల సొంతింటి కల ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడంతోపాటు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఖాళీ స్థలం ఉంటే సొంతింటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇస్తానని ప్రకటించడం దానికి కూడా నిధులు కేటాయించడం అభినందించదగ్గ విషయం అని పేద ప్రజల సొంతింటి కలను ప్రభుత్వం త్వరలోనే అమలు చేయబోతున్నారని ఆయన తెలిపారు. అంతేకాకుండా మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణం పది లక్షల రూపాయల వరకు అందించి వారు ఆర్థికంగా బలోపేతం కావడానికి ప్రభుత్వం వారిని ఆదుకుంటుందని ఆయన తెలిపారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో రాష్ట్రంలో ప్రతి పార్లమెంటు నియోజకవర్గం నుండి నిలబడ్డ కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో ఎంపీగా గెలిపించి పార్లమెంటు పంపించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

## నేడు విద్యుత్ వినియోగదారుల సదస్సు

**జమ్మికుంట, మార్చి 12 (నినాదం న్యూస్)**
నేడు(బుధవారం) జమ్మికుంట సబ్ డివిజన్ పరిధిలోని తనుగుల సెక్షన్ ఆఫీసు 33/11 కేవీ సబ్ స్టేషన్ ఏఈ కార్యాలయ ఆవరణలో విద్యుత్ వినియోగదారుల సదస్సు నిర్వహించనున్నారు. ఈ మేరకు నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ ఆపరేషన్ సబ్ డివిజన్ జమ్మికుంట కార్యాలయం నుంచి మంగళవారం ప్రకటన విడుదల చేశారు. బుధవారం ఉదయం 10.30 గంటల నుంచి 1 గంటల వరకు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక(జీజీఆర్ఎఫ్-1) జరపనున్నారు. ఈ సదస్సులో టీఎస్ ఎన్ పీడీసీఎల్ వరంగల్ సీజీఆర్ఎఫ్-1 చైర్ పర్సన్(ఎఫ్ఏసీ) కె.తిరుమల రావు, మెంబర్ (ఫైనాన్స్) ఆర్.చరణ్ దాస్, ఇండిపెండెంట్ మెంబర్ ఎన్.నరేందర్ పాల్గొననున్నారు. తనుగుల, ఇల్లందకుంట, వీణవంక, చల్లూర్, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్ సెక్షన్స్ కు సంబంధించి వినియోగదారులు ఈ సదస్సును సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు. ఈ లోకల్ కోర్టులో నూతన సర్వీసుల మంజూరు, సర్వీస్ పేరు మార్పు, కేటగిరీమార్పు, సర్వీస్ రద్దు, కాలిపోయిన ట్రాన్స్ పార్మర్ల మార్పు, విద్యుత్ పునరుద్ధరణ మొదలగు వాటికి సంబంధించి రాతపూర్వకంగా ఫిర్యాదులు చేయొచ్చని సూచించారు.

## ఈ నెల 15న మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందన సభ

**కరీంనగర్, మార్చి 12 (నినాదం న్యూస్)**
మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందన సభ కార్యక్రమం గురించి మంగళవారం రోజున ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు అత్యవసర సమావేశం.నిర్వహించడం జరిగినది. కులగణన కోసం తెలంగాణా రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసిన సందర్భంగా బీసీ వర్గాల ఆశాజ్యోతి, కరీంనగర్ ముద్దు బిడ్డ గౌ. పొన్నం ప్రభాకర్ , రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మాత్యులు కి మన బీసీ కుల సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈ 7వ తేదీన మంత్రి విస్తృత పర్యటన నేపథ్యంలో మంత్రి ఆత్మీయ సన్మాన కార్యక్రమం వాయిదా పడిన విషయం మనందరికీ తెలిసినదే.ఇట్టి కార్యక్రమంనకు సంబంధించి మార్చి 15న శుక్రవారం వారం రోజున మంత్రి మన ఆత్మీయ సన్మాన కార్యక్రమమునకు సమయం ఇవ్వడం జరిగింది.నేడు అత్యవసర సమావేశాని కిబీసీ కుల సంఘాల ఐక్యవేదిక గౌరవ అధ్యక్షులు ఎమ్మెల్సీ సంతోష్ కుమార్ బీసీ కుల సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ వైద్యుల అంజన్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న కుల సంఘాల అధ్యక్షులు కార్యదర్శిలు పాల్గొన్న వారు పురమళ్ళ శ్రీనివాస్ మోసం అంజయ్య మడుపు మోహన్ మెతుకు సత్యం కేశవ్ పెద్ది శ్రీధర్ రాజు మీస బీరయ్య రవి యాదవ్ కడల ఐలయ్య మల్లెల రాజు గౌడ్ పరశురాముడు



గౌడ్ గడ్డం శ్రీరాములు జక్కం పుల్లయ్య కర్రే శ్రీనివాస్ బొమ్మ రాధాకృష్ణ ఉప్పుల అంజనీ ప్రసాద్ పటేల్ లక్కాకుల సురేందర్ రాధారపు శ్రీనివాస్ కైతో జి బ్రహ్మచారిరోల సతీష్ పటేల్ దేవేందర్ పటేల్ విలాసాగర్ అరుణ్ సింగిరాల వెంకటస్వామి సంద బోయిని ప్రసాద్ యాదవ్ వి గణేష్ బాబు ఓదెల వీరేశం చిగుర్ల శ్రీనివాస్ కురుమ కోనేటి శ్రీనివాస్ పూసాల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి



**కరీంనగర్, మార్చి 12 (నినాదం న్యూస్)**
రాష్ట్ర ప్రభుత్వం మున్నూరు కాపు కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ మున్నూరు కాపు సంక్షేమ సంఘం తరపున గాండ్ల రమేష్ పటేల్ డిమాండ్ చేశారు. ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ, తెలంగాణలో అత్యధిక జనాభా కలిగిన మున్నూరు కాపులకు రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో అన్ని రాజకీయ పార్టీలు అధిక సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రతి జిల్లా కేంద్రంలో బాల బాలికల వసతి గృహాలు ఏర్పాటు చేయాలని, మున్నూరు కాపులు ప్రస్తుతం బిసిడిలో ఉన్నందున బిసి డి నుంచి బిసి ఏలోకి మార్చాలని కోరారు. కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ సందర్భంగా అన్ని ఏర్పాట్లు అని పూర్తి చేయాలి

- మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్



**జగిత్యాల, మార్చి 12 (నినాదం న్యూస్)**
పవిత్ర రంజాన్ మాసం నేటి నుండి ప్రారంభమైనందున అన్ని వార్డులలోని మసీదుల్లో హైమాస్ లైట్స్, నిరంతరాయంగా విద్యుత్, మంచి నీటి సరఫరా, ముస్లిం స్మశానవాటికలో పారిశుద్ధ్య పనులు చేయాలని, ఈద్గాల వద్ద పారిశుధ్య అన్ని ఏర్పాట్లను చేయాలని సంబంధించిన అధికారులకు మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ తెలిపారు. పట్టణంలోని ఈద్గా వద్ద మసీదులో డస్ట్ బిన్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ కమిటీ నాయకులు, ముస్లిం పెద్దలు, కౌన్సిలర్లు ఉన్నారు.

## అంగన్వాడీ సెంటర్‌లో పోషణ పక్వడా..



**జగిత్యాల, మార్చి 12 (నినాదం న్యూస్)**
అర్బన్ 3 సెక్టార్ 44 వార్డు గంజ్ రోడ్ అంగన్వాడి కేంద్రంలో మంగళవారం పోషణ పక్వాడ లో భాగంగా పోషన్ బీ..పడాయి బీ.. కార్యక్రమంను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఐ సి డి ఎస్ సుపర్ వైజర్ స్వరూప రాణి పాల్గొని మాట్లాడుతూ ప్రీస్కూల్ తల్లులకు, కాలనీ వాసులకు బాల్య సంరక్షణ విద్య ఈ సి సి ఈ సంసిద్ద అసెస్మెంట్ కార్డ్స్, ప్రాంతీయ సాంప్రదాయక ఆహార పద్ధతులు, పోషకాహారంపై తల్లులకు వివరించారు. అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించే ప్రీ స్కూల్ కార్యక్రమాలలో పిల్లలను భాగస్వామ్యంలో చేయడం ద్వారా వారు శారీరకంగా, మానసికంగా, సామాజికంగా భాషా పరంగా అభివృద్ధి చెందుతూ బడికి సంసిద్ధులు అవడానికి దోహద పడుతుందని తెలిపారు. గర్భిణీ సమయం నుంచి పిల్లలు రెండు సంవత్సరాల వరకు గల వెయ్యి రోజుల కాల వ్యవధిలో తీసుకోవాల్సిన పోషకాహారం, రక్తహీనతను నివారించే, రోగ నిరోధక శక్తిని పెంచే ఆహారం గురించి అవి తీసుకునే విధానం గురించి గర్భిణీలకు తల్లులకు కిశోర బాలికలకు పూర్తి అవగాహన కల్పించారు. ప్రతి ఇంట్లో కూడా పెరటి తోటలో పెంపకాన్ని న్యూట్రి గార్డెన్, విశిష్టతను కూడా వివరించి ప్రతి ఇంట్లో న్యూట్రి గార్డెన్ పెట్టాలని కూడా తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ నుండి కౌన్సిలర్ రజిత మాట్లాడుతూ 1098 టోల్ ఫ్రీ నెంబర్ గురించి, పిల్లలకు వారందించే సేవల గురించి తల్లులకు అవగాహన కల్పించారు. అనంతరం తల్లులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ స్వరూప రాణి, హెచ్ యూ బి గౌతమి, అంగన్వాడీ సెంటర్ టీచర్ తిరుమల దేవి, వార్డు మహిళలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

## ఎంపీ బండి సంజయ్‌కి కృతజ్ఞతలు తెలిపిన జెడిఎస్ నేత వాసు



**జమ్మికుంట, మార్చి 12 (నినాదం న్యూస్)**
సికింద్రాబాద్ నుండి దానాపూర్ వెళ్లే దానాపూర్ పాట్నా ఎక్స్ ప్రెస్ బుధవారం నుండి జమ్మికుంట రైల్వేస్టేషన్లో ఆపేందుకు కృషిచేసిన కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ కి జనతాదళ్ (సెక్యులర్) పార్టీ జేడీఎస్ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి ఈ ప్రాంత ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన జమ్మికుంట రైల్వే స్టేషన్ లో మాట్లాడుతూ ఏళ్ల తరబడి దూర ప్రాంతాలకు వెళ్లడానికి కొన్ని రైళ్లు ఆగేవి కాదని బండి సంజయ్ కుమార్ కేంద్ర రైల్వే మంత్రితో మాట్లాడి జమ్మికుంట రైల్వే స్టేషన్లో దానాపూర్ ఎక్స్ప్రెస్ ఆపేందుకు కృషి చేయడం హర్షించదగ్గ విషయమని వాసు వడ్లూరి ప్రజల పక్షాన కరీంనగర్ ఎంపీ తో పాటు కేంద్ర రైల్వే శాఖ మంత్రి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేముల రాజశేఖర్ రెడ్డి, కొత్తగట్టు రాజేష్, మడిపల్లి అశోక్, మేకల రత్నం, సంగ పోచయ్య యాదవ్, మురహరి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలపై కలసికట్టుగా పోరాటం చేయాలి

- టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షుడు కే. తిరుపతిరెడ్డి

**జమ్మికుంట, మార్చి 12 (నినాదం న్యూస్)**
జర్నలిస్టుల సమస్యలు, వారి హక్కుల సాధనకై నిరంతరం పోరాటం చేస్తూ ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తామని కరీంనగర్ జిల్లా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్షుడు కే తిరుపతి రెడ్డి అన్నారు. మంగళవారం హుజరాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన ఒక సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంఘాలు ఏవైనా జర్నలిస్టుల సమస్యలపై కలిసికట్టుగా పోరాటం చేయాలని జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా అందరూ ఏకతాటిపై నడిచి వారి సమస్యలను పరిష్కరించుకోవాలని అంతేకాకుండా ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలా జర్నలిస్టులు తమ సేవలను అందించాలని ఆయన అన్నారు. అనంతరం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సంఘంలో చేరిన పలువురు జర్నలిస్టులకు ఆయన సభ్యత్వాలు అందించారు. రాబోయే రోజుల్లో హుజురాబాద్ నియోజకవర్గం లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సంఘం బలోపేతానికి సభ్యులందరూ కూడా సహకరించి సంఘాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ హుజురాబాద్ డివిజన్ అధ్యక్షులు సొడమల్ల యోహాన్ ప్రధాన




కార్యదర్శి అయిత రాధాకృష్ణ, ఫెడరేషన్ సభ్యులు న్యాయ పోరాటం సబ్ ఎడిటర్ సంధ్యల వెంకన్న నవతెలంగాణ ఆర్ సి బొద్దుల రాజకుమార్, మనం పత్రిక రిపోర్టర్ దాము, జన సముద్రం సబ్ ఎడిటర్ పల్లె సతీష్, జన సముద్రం రిపోర్టర్ మట్టెల సంపత్, తెలంగాణ తేజ పత్రిక ఎస్ వెంకన్న, చంద్రమౌళి, చల్లూరి రాజు,తథాగత పత్రిక మొలుగు రమేష్ పలువురు రిపోర్టర్ లు పాల్గొన్నారు.

## మాక్ పోలింగ్ విధానంపై అవగాహన



**జమ్మికుంట, మార్చి 12 (నినాదం న్యూస్)**
జమ్మికుంట మండలంలోని వావిలాల గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం మాక్ పోలింగ్ విధానంపై విద్యార్థులు అవగాహన కల్పించారు. విద్యార్థులు విద్యార్థి దశ నుండి రేపటి భావి పౌరులుగా ఎదుగుతారు. స్వచ్ఛమైన ప్రభుత్వ ఏర్పాటు కావాలంటె ఓటు విలువ ప్రతి పౌరునికి తెలియవలసిన అవసరం ఎంతో ఉంది. అందుకని విద్యార్థుల నుండి తన తల్లిపండ్రులకు సమీప కుటుంబ పౌరులకు ఓటు విలువ అవగాహన కల్పించుట కోసం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం రోజున స్కూల్ అసిస్టెంట్ పి. చంద్రశేఖర్ ఆద్వర్యంలో కథలో ఉపాధ్యాయులు వేణుగోపాల్ అనుమతితో విద్యార్థులచే మాకు ఎలక్షన్ నిర్వహణలో భాగంగా నామినేషన్ విధానం అభ్యర్థుల ప్రచారం, పోలింగ్ స్టేషన్ నిర్వహణ పోలింగ్ విధానం ఓట్ల లెక్కింపు గెలుపొందిన అభ్యర్థుల ఎన్నికతో పాటు ప్రమాణ స్వీకారం విద్యార్థిని విద్యార్థులతో ఆదర్శంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వావిలాల విద్యార్థిని విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు పరీక్ష కిట్‌ల వితరణ

- విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి
- ఎంపిటిసి సరిత జైపాల్ రెడ్డి సేవలు అభినందనీయం
- మండల విద్యాధికారి కేతిరి వెంకట నర్సింహా రెడ్డి



**జమ్మికుంట, మార్చి 12 (నినాదం న్యూస్)**
పదో తరగతి విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని మండల విద్యాధికారి కేతిరి వెంకట నర్సింహా రెడ్డి సూచించారు. మండలంలోని సింగాపూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో, కాట్రపల్లి మరియు ఇప్పల నర్సింగాపూర్ లోని ప్రాథమికొన్నత పాఠశాలలో విద్యార్థులకు గ్రామ ఎంపిటిసి గుడిపాటి సరిత జైపాల్ రెడ్డి 1-10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, వాటర్ బాటీళ్లు, పరీక్ష సామాగ్రిని అందజేశారు. సుమారు రూ. 4 లక్షల విలువతో మండలం లోని అన్ని గ్రామాల్లోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 1500 మంది విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణి చేశారు. ఈ కార్యక్రమాన్ని తాను చదువుకున్న సింగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ప్రారంభించారు. మంగళవారం పాఠశాలలోని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, వాటర్ బాటీళ్లు, బిస్కెట్ ప్యాకెట్లను అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి కేతిరి వెంకట నర్సింహా రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులు ప్రణాళిక బద్దంగా చదివి పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. పరీక్షలంటే భయం వీడాలని, ఏకాగ్రత, పట్టుదలతో పరీక్షలు రాసి మంచి మార్కులు సంపాదించాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి సందేహాలు, సమస్యలున్న ఉపాధ్యాయుల ద్వారా నివృత్తి చేసుకోవాలని తెలిపారు. పరీక్ష సమయంలో ఎలాంటి ఇబ్బందులు పడకూడదని సేవా దృక్పందంతో గ్రామ ఎంపిటిసి గుడిపాటి సరిత జైపాల్ రెడ్డిలు ముందుకు వచ్చి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, సామాగ్రిని అందించడం గొప్పతనమని అభినందించారు. అనంతరం సరిత జైపాల్ రెడ్డిలు మాట్లాడుతూ...పరీక్షల సమయంలో విద్యార్థులు ఎలాంటి ఒత్తిళ్ళకు గురికావద్దని, లక్ష్యాన్ని ఎంచుకొని ఆ దిశగా ముందుకు సాగాలన్నారు. చదువుతోనే బంగారు భవిష్యత్ ఉంటుందన్నారు. విద్యార్థుల ఉన్నత చదువులకు తనవంతు సహాయం చేస్తూనే ఉంటానన్నారు. కాగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎంపిటిసి సరిత జైపాల్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలుపగా గ్రామ ప్రజాప్రతినిధులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ సర్పంచ్ మంద మంజుల, ప్రధానోపాధ్యాయులు భూపతి శ్రీనివాస్, ఉపాధ్యాయులు లక్కాకుల రాంప్రసాద్, మచ్చ పవన్ కుమార్, గుంటి ఎల్లయ్య, పొద్దుటూరి కిషన్ రెడ్డి, బంటు శ్రీనివాస్, నాంపల్లి విజయలక్ష్మి, మురికి శ్రీలత, అబ్దుల్ రహీం, కేతిరి భాగ్యరేఖ, దయాకర్, ప్రవీణ్ కుమార్, శబరి, రమాదేవి, పద్మ, శ్రీరామోజు రమేష్, మొకిలే బిక్షపతి, అనిల్, చారి, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

అవని

### మగవారిలో ఈ లక్షణాలు
## మధుమేహానికి సంకేతం కావచ్చు..!



*దయాబెటిస్ దీనినే షుగర్ వ్యాధి, మధుమేహం అని కూడా అంటారు. ఈ మధుమేహం అనేది జీవితకాలం వేధించే తీవ్రమైన జబ్బు. వయసుతో సంబంధం లేకుండా లింగ విభేదం చూపించకుండా ఎవరికైనా ఈ జబ్బు రావొచ్చు.ప్రతీ ఏడాది లక్షల మంది దయాబెటిస్ కారణంగా చనిపోతున్నారు. రక్తంలోని గ్లూకోజ్‌ను శరీరం ప్రాసెస్ చేయలేనప్పుడు దయాబెటిస్ వస్తుంది. దీనివల్ల గుండెపోటు, పక్షవాతం, చూపు కోల్పోవడం, మూత్రపిండాల వైఫల్యం వంటివి సంభవించే ముప్పు ఉంటుంది. ప్రస్తుత సర్వేల ఆధారంగా మధుమేహం అత్యంత సాధారణ వ్యాధి. మధుమేహం అనేక లక్షణాలు మనందరికీ తెలిసినవే. కానీ, మగవారిలో కాళ్లు, పాదాలలో కనిపించే కొన్ని లక్షణాలు కూడా మధుమేహానికి సంకేతంగా ఉంటాయని మీకు తెలుసా? పురుషులలో మధుమేహం లక్షణాలు ఎలా ఉంటాయో ఇక్కడ తెలుసుకుందాం..*

దాహం, తరచుగా మూత్రవిసర్జన, హఠాత్తుగా బరువు తగ్గడం వంటి లక్షణాలు మధుమేహంలో సర్వసాధారణం. అలాగే, పురుషులలో కాళ్లు, పాదాలపై కనిపించే కొన్ని లక్షణాలు మధుమేహం ప్రారంభ సంకేతాలు అని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. పురుషుల కాళ్లు, పాదాల్లో కనిపించే ఈ లక్షణాలు మధుమేహానికి సంకేతం కూడా!


**కాళ్లు మొద్దుబారడం:**
ఎక్కువ సేపు కాళ్లు వంచి కూర్చున్నప్పుడు కాళ్లు తిమ్మిర్లు రావడం సర్వసాధారణం. అయినప్పటికీ, కాళ్ళు, పాదాలలో నిరంతర కాలు జలదరింపు అనుభూతి లేదా తిమ్మిరి మధుమేహం నుండి నరాల నష్టం ప్రారంభ సూచికలలో ఒకటి.

**బర్నింగ్ సెన్సేషన్:**
పురుషులు ముఖ్యంగా తమ అరికాళ్లపై మంటగా అనిపిస్తే పట్టించుకోకపోవడం మంచిది కాదు. వెంటనే వైద్యులను సంప్రదించి తగిన టెస్టులు, మందులు వాడాలి.

**చిన్న గాయమైనా త్వరగా మానదు:**
రక్తంలో చక్కెర స్థాయి ఎక్కువగా ఉంటే రక్తప్రసరణ బలహీనపడుతుంది. అలాగే చిన్నపాటి గాయాలు కూడా త్వరగా మానవు. మగవారిలో ఇలాంటి లక్షణాలు కనిపిస్తే అది కూడా మధుమేహానికి సూచన కావచ్చు. అలాంటప్పుడు ఆలస్యం చేయకుండా వైద్యుడిని సంప్రదించండి.

**కాలు తిమ్మిర్లు:**
కాళ్ల తిమ్మిరి వివిధ కారణాలను కలిగి ఉంటుంది. అయినప్పటికీ, మధుమేహం ఉన్న పురుషులు తరచుగా తీవ్రమైన కాలు తిమ్మిరిని అనుభవిస్తారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఈ సమస్య తీవ్రంగా ఉంటుందని చెబుతున్నారు.

**సెన్సేషన్ తగ్గడం:**
దయాబెటిస్ వల్ల కాళ్లు, పాదాల్లో సెన్సేషన్ తగ్గుతుంది. అటువంటి సందర్భాలలో గాయాలు లేదా రుగ్మతలను గుర్తించడం కష్టం అవుతుంది. తగ్గిన సున్నితత్వం కారణంగా పురుషులు వారి కాళ్ళు, పాదాలపై చిన్న గాయాలను విస్మరిం చవచ్చు. ఇది భవిష్యత్తులో తీవ్రమైన అనారోగ్య సమస్యల ప్రమాదాన్ని పెంచుతుందని చెప్పారు. కాబట్టి పురుషులలో పైన పేర్కొన్న లక్షణాలు ఏవైనా ఉంటే, ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్ర దించి సరైన సమయంలో తగిన చికిత్స పొందడం మంచిది.



## శరీరంలో ఐరన్ తగ్గిపోయిందని ఎలా గుర్తించాలి..!

*శరీరంలో ఐరన్ లోపం అంటే నేరుగా అన్ని భాగాలకు ఆక్సిజన్ అందించడానికి పని చేసే ఎర్ర రక్త కణాల పరిమాణం క్షీణించడం. ఎవరైనా ఐరన్ లోపంతో బాధపడుతున్న ప్పటికీ, గర్భిణీ, బహిష్టు మహిళల్లో (రక్తహీనత) ఐరన్ లోపం వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.ఐరన్ లోపాన్ని అధిగమించడానికి సప్లిమెంట్లు అందుబాటులో ఉన్నప్పటికీ, కొన్ని ఆహారాల సహాయంతో కూడా దీనిని నయం చేయవచ్చు. అటువంటి 5 ఐరన్ రిచ్ ఫుడ్స్ గురించి ఇప్పుడు తెలుసుకోండి..*

నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ ప్రకారం.. ఐరన్ లోపం లక్షణాలు అలసట, తలనొప్పి, విశ్రాంతి లేకపోవడం, రెస్ట్‌లెస్ లెగ్స్ సిండ్రోమ్, గుండె సమస్యలు, గర్భధారణ సమస్యలు, పిల్లలలో నెమ్మదిగా పెరుగుదల, అభివృద్ధి లాంటివి కనిపిస్తాయి.రక్తహీనత లోపం నుంచి బయటపడేందుకు వీటిని తీసుకోండి..

**బచ్చలికూర:** ఫుడ్స్ డేటా సెంటర్ ప్రకారం.. 100 గ్రాముల పచ్చి బచ్చలికూరలో 2.7 ఇనుము ఉంటుంది. అంతే కాదు, ఇందులో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది ఇనుము శోషణను పెంచుతుంది. అటువంటి పరిస్థితిలో, శరీరంలో రక్తహీనత సమస్యతో బాధపడుతున్న వ్యక్తులకు దీని వినియోగం చాలా ఉపయోగకరంగా ఉంటుంది.




**శనగలు:** ఒక కప్పు వండిన శనగల్లో దాదాపు 6.6 ఇనుము ఉంటుంది. అటువంటి పరిస్థితిలో, శాఖాహార ఆహారంలో ఉన్నవారికి, ఇనుము స్థాయిలను పెంచడానికి శనగలు ఉత్తమ మూలం..

**గుమ్మడికాయ గింజలు:** 28 గ్రాముల గుమ్మడి గింజల్లో 2.5 మి.గ్రా ఇనుము ఉంటుంది. అంతే కాకుండా ఇందులో విటమిన్ కె, జింక్, మాంగనీస్, మెగ్నీషియం పుష్కలంగా ఉన్నాయి. అటువంటి పరిస్థితిలో ఇది ఇనుము లోపాన్ని అధిగమించడానికి, మధుమేహం, నిరాశకు ప్రయోజనకరంగా ఉంటుంది.

**బ్రోకలీ:** 1 కప్పు వండిన బ్రోకలీలో 1 ఇనుము ఉంటుంది. అలాగే, విటమిన్ సి పుష్కలంగా ఉండటం వల్ల శరీరం ఇనుమును బాగా గ్రహించేలా చేస్తుంది. అంతే కాదు, దీని వినియోగం క్యాన్సర్‌ను నివారించడంలో కూడా ప్రభావవంతంగా పరిగణించబడుతుంది.

**డార్క్ చాక్లెట్:** 28 గ్రాముల చాక్లెట్‌లో 3.4 ఇనుము ఉంటుంది. దీనితో పాటు, మెగ్నీషియం, కాపర్ కూడా తీసుకోవడం మంచిది.. అటువంటి పరిస్థితిలో, రక్తహీనతను నివారించడానికి డార్క్ చాక్లెట్ ఆరోగ్యకరమైన, రుచికరమైన ఎంపిక..

## ఎర్రటి పూలతో చేసిన ఈ టీ బరువుతగ్గాలనే వారికోసం...

*బ్లాక్ టీ, గ్రీన్ టీ, లెమన్ టీ, అల్లం టీ వంటివి వాడాలని చెబుతుంటారు. అయితే బరువు తగ్గడమే కాకుండా అనేక ఇతర సమస్యలను పరిష్కరించడంలో సహాయపడే ఒక స్పెషల్ టీ గురించి ఇక్కడ తెలుసుకోబోతున్నాం. అవును ఈ స్పెషల్ టీ తో మీరు ఈజీగా బరువు తగ్గుతారు. అంతేకాదు.. చర్మానికి, జుట్టు సంరక్షణలో కూడా ఇది అద్భుతం చేస్తుంది. అదేంటి ఎలా తయారు చేయాలి. దాని వల్ల కలిగే లాభాలేంటో ఇక్కడ తెలుసుకుందాం..*

**బరువు తగ్గడానికి మందార పువ్వు :**
అవును, మందార టీ తాగడం వల్ల బరువు తగ్గడమే



కాకుండా అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవ చ్చు. మందార పువ్వు మన ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తుందో చూడటానికి అంతే అందంగా ఉంటుంది. మందార పూల టీ ఒక సహజ హెర్బల్ టీ. ఇది పూర్తిగా కెఫిన్ లేనిది. అంతేకాదు ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి.

**బరువు తగ్గడంలో పనిచేస్తుంది:**
అధిక బరువుతో ఇబ్బంది పడుతున్నా, బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్న వారికి మందార పువ్వు టీ ప్రయోజనకరంగా ఉంటుంది. దీన్ని రోజూ తీసుకోవడం వల్ల శరీరంలో నిల్వ ఉన్న కొవ్వు త్వరగా కరుగుతుంది. మన బాడీ మాస్ ఇండెక్స్ కూడా తగ్గుతుంది. ఈ టీని రోజుకు 1-2 సార్లు తీసుకోవడం ద్వారా, శరీర బరువును చాలా సులభంగా నియంత్రించవచ్చు.

మార్కెట్

## లైవ్ టీవీతోపాటు ఓటీటీ సేవలు




**రెండు కొత్త ప్లాన్స్‌ను పరిచయం చేసిన ఎయిర్‌టెల్**
ప్రముఖ టెలికాం సంస్థ ఎయిర్ టెల్ ఎయిర్ ఫైబర్ సేవలను మరింత విస్తరిస్తోంది. ఇందులో భాగంగానే వినియోగదారులను ఆకర్షించే క్రమంలో సరికొత్త ప్లాన్స్‌ను పరిచయం చేస్తూ వస్తోంది.వేగవంతమైన వైర్‌లెస్ 5జీ ఇంటర్నెట్ సేవలను అందించడం కోసం ఎయిర్‌టెల్ గత ఏడాది ఎక్స్ట్రీమ్ ఎయిర్‌ఫైబర్‌ను ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే తాజాగా మరో రెండు కొత్త ప్లాన్లను పరిచయం చేసింది. నెలకు రూ. 699, రూ. 999తో ఈ రెండు కొత్త ప్లాన్స్‌ను తీసుకొచ్చింది. ఇంతకీ ఈ ప్లాన్స్‌తో రీఛార్జ్ చేసుకుంటే ఎలాంటి బెనిఫిట్స్ పొందుతారో ఇప్పుడు తెలుసుకుందాం..

రూ. 699 ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకునే 40 ఎంబీపీఎస్ వేగంతో నెలకు 1 టీబీ డేటా లభిస్తుంది. అలాగే రూ. 999 ప్లాన్‌లో 100 ఎంబీబీఎస్ వేగాన్ని పొందొచ్చు. ఈ లిమిట్ దాటిన తర్వాత 2 ఎంబీపీఎస్ వేగంతో అన్‌లిమిటెడ్ డేటా లభిస్తుంది. ఈ రెండు ప్లాన్స్‌లోనూ 350 లైవ్ టీవీ ఛానెళ్లతో పాటు డిస్నీ హాట్‌స్టార్, ఎయిర్‌టెల్ ఎక్స్ట్రీమ్ ప్లే యాక్సెస్ లభిస్తుంది. ఇక ఈ రెండు ప్లాన్స్‌లో ఏది రిఛార్జ్ చేసుకున్నా 4కే ఆండ్రాయిడ్ సెటప్ బాక్స్ వస్తుంది.

దీంతో దాంతో 350 లైవ్ టీవీ ఛానెళ్లను పొందొచ్చు. ఎయిర్‌టెల్ ఎక్స్ట్రీమ్ ప్లే, డిస్నీ హాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్ కూడా లభిస్తుంది. ఇందులో సోనీలివ్, ఈరోస్‌నౌ, లయన్స్‌గేట్ ప్లే, అల్ట్రా, మనోరమా మ్యాక్స్, హంగామా ప్లేతో పాటు మొత్తం 15 ఓటీటీల సబ్‌స్క్రిప్షన్ పొందొచ్చు. ఇదిలా ఉంటే ఎయిర్‌టెల్ తీసుకొచ్చిన ఈ ఎక్స్ట్రీమ్ ఎయిర్ ఫైబర్ ప్లగ్ అండ్ ప్లే విధానంలో పనిచేస్తుంది. ఇది వైఫై 6 టెక్నాలజీతో పనిచేస్తుంది. దీనిని 64 డివైజులకు కనెక్ట్ చేసుకోవచ్చు.

### ఉద్యోగులకు అలర్ట్..
## పీఎఫ్ క్లెయిమ్ తిరస్కరించబడిందా?

**ఈ పొరపాట్లు కావచ్చు!**

ఈ రోజుల్లో ఉద్యోగులకు పీఎఫ్ తప్పనిసరి ఉంటుంది. కంపెనీల్లో పని చేసే ఉద్యోగులకు నెలనెల మీ ఈపీఎఫ్ అకౌంట్లో పీఎఫ్ డబ్బు జమ అవుతుంటుంది. అయితే మీ సాలరీ బట్టి పీఎఫ్‌కు కొంత డబ్బు జమ అవుతుంది.పీఎఫ్‌లో ఖాతాలున్న వారికి కొన్ని సందర్భాలలో జరిమానా పరిష్కారాలు, లేదా పీఎఫ్ డబ్బు క్లెయిమ్ విషయంలో చేసుకున్న దరఖాస్తులు తిరస్కరణకు గురవుతుంటాయి. ఐదేళ్లలో ఈ నిష్పత్తి 13 శాతం నుంచి 34 శాతానికి పెరిగింది. అంటే మూడింటిలో ఒకటి క్లెయిమ్‌లు తిరస్కరించబడుతున్నాయి. ఈపీఎఫ్‌వో డేటా ప్రకారం.. 2022-23 సంవత్సరంలో 73 లక్షల 87 వేల తుది క్లెయిమ్‌లు వచ్చాయి. ఇందులో 34 శాతం అంటే 24 లక్షల 93 వేలు తిరస్కరించబడ్డాయి. కానీ ఖాతా నుండి మొత్తాన్ని విత్‌డ్రా చేసేటప్పుడు సమస్యలను ఎదుర్కొంటున్నారు. పీఎఫ్ సభ్యులు చేసే చిన్న




చిన్న పొరపాట్లే ఇలాంటి సమస్యలు ఎదురవుతున్నట్లు వెలుగులోకి వస్తున్నాయి. ఈ చిన్న తప్పులు ఏమిటి? ఆన్‌లైన్ ప్రాసెసింగ్ కారణంగా..

**ఈపీఎఫ్‌వో అధికారుల ప్రకారం..** ఆన్‌లైన్ ప్రాసెసింగ్ పెరుగుదల కారణంగా క్లెయిమ్‌ను తిరస్కరించడానికి కారణం. ఇంతకు ముందు కంపెనీ ఈ క్లెయిమ్‌కు సంబంధించిన పత్రాలను వెరిఫై చేస్తోంది. అప్పుడు ఈ పత్రాలు ఈపీఎఫ్‌కి వస్తున్నాయి. ఇప్పుడు అది ఆధార్ కార్డుతో లింక్ చేయబడింది. సభ్యులకు యూనివర్సల్ ఖాతా నంబర్ కూడా ఇచ్చింది. ప్రస్తుతం 99 శాతం క్లెయిమ్‌లు ఆన్‌లైన్‌లోనే పరిష్కారమవుతున్నాయి.

**24.93 లక్షల క్లెయిమ్ తిరస్కరణ**
అధికారిక లెక్కల ప్రకారం.. 2022-23 ఆర్థిక సంవత్సరంలో 73.87 లక్షల తుది క్లెయిమ్‌లు పరిష్కరించబడ్డాయి. ఇందులో 24.93 లక్షల క్లెయిమ్‌లు తిరస్కరించబడ్డాయి. మొత్తం క్లెయిమ్‌లలో ఇవి 33.8 శాతం. 2017-18 ఆర్థిక సంవత్సరంలో ఈ సంఖ్య 13 శాతం కాగా, 2018-19లో ఈ సంఖ్య 18.2 శాతంగా ఉంది. 2019-20 ఆర్థిక సంవత్సరంలో క్లెయిమ్‌ల తిరస్కరణ శాతం 24.1%, 2020-21లో 30.8%, 2021-22లో 35.2% ఉంది.

**చిన్న పొరపాట్లు ఖరీదైనవి**
ఇండియన్ ఎక్స్‌ప్రెస్ నివేదికల ప్రకారం, దావాను తిరస్కరించడానికి అనేక కారణాలు ఉన్నాయి. క్లెయిమ్‌ను తిరస్కరించడంపై డైరెక్టర్ల బోర్డు కూడా ఆందోళన వ్యక్తం చేసింది. గతంలో ఈపీఎఫ్ఓ హెల్ప్ డెస్క్ సిబ్బంది దరఖాస్తును సరిచేయడానికి సహాయం చేస్తున్నారు. ఇవి చాలా చిన్న తప్పులు. స్పెల్లింగ్‌లో పొరపాటు, పీఎఫ్ ఖాతా నంబర్‌లో పొరపాటు లేదా ఇతర తప్పులు ఖర్చు అవుతున్నాయి. ఈ తప్పిదాల వల్ల డబ్బు గట్టిపడినా సకాలంలో తీసుకోలేకపోతున్నారు. ఈ లోపాల కారణంగా వారి దావా తిరస్కరించబడుతోంది.

### కార్ లోన్ కోసం మీ కనీస క్రెడిట్ స్కోర్ ఎంత ఉండాలి?


రుణం కోసం దరఖాస్తు చేసుకున్న వ్యక్తుల ఆర్థిక విషయాలను తనిఖీ చేయడం జరుగుతుంది. బ్యాంక్ లేదా మరే ఇతర ఆర్థిక సంస్థ క్రెడిట్ స్కోర్ మొదలైనవాటిని పరిగణనలోకి తీసుకోదు.క్రెడిట్ స్కోర్ అనేది ఏ వ్యక్తి మనీ మేనేజ్‌మెంట్‌కు అద్దం లాంటిది. అందువల్ల, మంచి క్రెడిట్ స్కోర్‌ను నిర్వహిం చడం చాలా ముఖ్యం. ఏదైనా లోన్ తీసుకునేటప్పుడు క్రెడిట్ స్కోర్ చూస్తారు. కారు రుణం పొందేటప్పుడు ఇది కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. రుణం ఇవ్వడానికి క్రెడిట్ స్కోర్ మాత్రమే ప్రమాణం కాదని గమనించడం ముఖ్యం. ఇది మీ గత, ప్రస్తుత ఆర్థిక స్థితిని పరిశీలిస్తుంది. అంటే మీకు స్థిరమైన కనీస ఆదాయం ముఖ్యం. దాని కోసం చాలా బ్యాంకులు మీ జీతం స్లిప్ లేదా బ్యాంక్ స్టేట్‌మెంట్‌లతో పాటు మీ క్రెడిట్ స్కోర్‌ను తనిఖీ చేస్తాయి. మీ ఆదాయం బాగానే ఉన్నా మీ క్రెడిట్ స్కోర్ తప్పనిసరిగా ఉండాలనే నియమం లేదు. మీరు గతంలో మీ వాయిదాలను సకాలంలో చెల్లించకపోతే, మీ క్రెడిట్ స్కోర్ తగ్గవచ్చు. క్రెడిట్ స్కోర్ అనేది మీ ఆర్థిక బాధ్యతకు ప్రతిబింబం. క్రెడిట్ స్కోర్ 300 నుండి 900 పాయింట్ల వరకు ఉంటుంది. 300 కనిష్టం అయితే 900 గరిష్టం. క్రెడిట్ స్కోర్ 700 కంటే ఎక్కువ ఉంటే ఆ వ్యక్తికి రుణం సులభంగా లభిస్తుంది. తక్కువ క్రెడిట్ స్కోర్ ఉంటే మీకు రుణం లభించదని కాదు. బ్యాంకులు రుణాన్ని ప్రమాదకరమని భావిస్తాయి. ఈ ప్రమాద కారకాన్ని తగ్గించడానికి, వారు ఎక్కువ వడ్డీని వసూలు చేస్తారు. ఉదాహరణకు క్రెడిట్ స్కోర్ సరిగ్గా లేకుంటే తక్కువ వడ్డీ వసూలు చేస్తారు. లేదంటే 14% నుంచి 18 శాతం లేదా అంతకంటే ఎక్కువ వడ్డీ వసూలు చేయవచ్చు.

**క్రెడిట్ స్కోర్‌ను పెంచడానికి ముఖ్యమైన దశలు:**
బ్యాంకుల నుంచి తీసుకున్న రుణ వాయిదాలను సకాలంలో చెల్లిం చాలి.
క్రెడిట్ కార్డ్ బిల్లులను గడువు తేదీలో చెల్లించాలి.
క్రెడిట్ కార్డ్ పరిమితికి మించి ఖర్చు చేయవద్దు.

## బంగారం ధర మరింత పెరగనుందా...?

**ఇప్పటికే ఆల్ టైం రికార్డ్ ధర**

ఇప్పటికే బంగారం ధరలు రోజు రోజుకీ పెరుగుతూ సామాన్యుడి గుండెల్లో గుబులు పుట్టిస్తున్నాయి. ఎందుకంటే ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ నడుస్తోంది. ఈ సమయంలో తప్పని సరిగా కనీసం మంగళ సూత్రం వరకైనా బంగారం కొనాలని భావి స్తారు. ఇప్పటికే రికార్డు స్థాయిలో పెరిగిన బంగారం ధరలు మరింత పెరుగుతాయంటున్నారు నిపుణులు. ఈ ఏడాది ఆల్‌టైమ్ హైకి చేరనుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సంవత్సరం లోనే 10 గ్రాములు బంగారం రూ.72వేలు పలుకుందని అంచనాలు వేస్తున్నారు. దేశీయ, విదేశీ స్టాక్‌మార్కెట్లు, అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ పరిస్థితులు, ఆయా దేశాల సెంట్రల్ బ్యాంకుల విధానాలు, యూఎస్ డాలర్ ఇండెక్స్, బాండ్ ఈల్డ్స్‌తోపాటు భారత్‌సహా పలు ప్రధాన దేశాల్లో ఎన్నికలు బంగారం ధరలపై ప్రభావం చూపుతాయని నిపుణులు చెబుతు న్నారు. ఇక తాజాగా నమోదైన వివరాల ప్రకారం దేశంలోని పలు నగరాల్లో



బంగారం ధరల్ని పరిశీలిస్తే దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 65,880 రూపాయలు, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం 60,400 రూపాల పలుకుతోంది. ముంబైలో 24 క్యారెట్ల తులం బంగారం ధర రూ.65,730లు, 22 క్యారెట్ల బంగా రం ధర 60,250 రూపాయలుగా ఉంది. చెన్నైలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.66,600 ఉండగా.. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 61,050 రూపాయలు పలుకుతోంది. బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 65,730 రూపాయలు, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం 60,250 రూపాయలు పలుకుతోంది. ఇక తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాలైన హైదరాబాద్, విజయవాడ, వైజాగ్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 65,730 రూపాయలు, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 60,250 రూపాయలు పలుకుతోంది. రానున్న రోజుల్లో ఇది మరింత పెరిగే అవకాశం ఉందంటున్నారు నిపుణులు.

## ఎస్సై,సీఐలకు శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్ పర్సన్, కౌన్సిలర్లు



**సుల్తానాబాద్, మార్చి 12 (నినాదం న్యూస్):**
సుల్తానాబాద్ కు నూతనంగా బదిలీపై వచ్చిన సిఐ సుబ్బా రెడ్డి,ఎస్సై శ్రావణ్ కుమార్లకు మ ర్యాద పూర్వం కలిసి శాలువాతో సత్కరించి, పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్స న్ గాజుల లక్ష్మి రాజమల్లు,వైస్ చైర్ పర్సన్ బి రుదు సమతా కృష్ణ, కౌన్సిలర్లు కూకట్ల గోపి, దు న్నపోతుల రాజయ్య, గుర్రాల శ్రీనివాస్, పసిడ్ల మమత సంపత్, చింతల సునీత రాజు, రేవెల్లి తిరుపతి, ఉట్ల వర ప్రదీప్, నిషాద్ రఫీక్, తది తరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి

### -మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు



**సుల్తానాబాద్, మార్చి 12 (నినాదం న్యూస్):**
ప్రజల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు స్పష్టం చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలోని నీరుకుల్ల ఎక్స్ రోడ్ మజీద్ చౌరస్తా వద్ద గత కొం తకాలంగా మంచినీటి సరఫరా చేసే పైప్ లైన్ ధ్వంసం కావడంతో రహదారి పై నీరు ప్రవహిస్తూ ప్రయాణికులకు,మున్సిపల్ ప్రజలకు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు.ఈ విషయం పట్టణ ప్రజ లు మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజ మల్లు కు దృష్టికి తీసుకెళ్లారు.దీంతో మున్సి పల్ సిబ్బందితో మజీద్ చౌరస్తా వద్దకు చేరుకొని యు ద్ధ ప్రాతిపదికన పనులు పూర్తిచేయాలనిసంబం ధిత మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. ఎన్నో రోజుల నుండి పైప్ లైన్ లీకేజీ జరుగుతున్న, శా శ్వత పరిష్కారం లేక ప్రజలకు నీటి సమస్యతో పాటు,గుంతల మయంగా రోడ్డు తయారవడం తో వాహనచోదకులకు తీవ్ర ఆటంకం ఎదురవు తుందని,వెంటనే ఈ సమస్యకు పరిష్కారం చూ పాలని సంబంధిత మున్సిపల్ సిబ్బందికి సూ చించారు. చైర్ పర్సన్ తో పాటు కౌన్సిలర్ దున్న పోతుల రాజయ్య, మున్సిపల్ సిబ్బంది పాక మ హేష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలపై జిల్లా టాస్క్ ఫోర్స్ చర్యలు



**మంథని మార్చి 12 (నినాదం న్యూస్):**
మంథని పట్టణ పరిధిలోని కొన్ని అక్రమ నిర్మాణాలపై జిల్లా టాస్క్ ఫోర్స్ టీం చర్యలు చేపట్టారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని ఐదు అక్రమ కట్టడాలలో మంథని రెడ్డి సేవా సంక్షేమ సంఘం సీజ్ చేసి మిగతా నాలుగు భవనాలను పాక్షికంగా తొలగించారు. కార్యక్రమంలో జిల్లా టాస్కోర్స్ డిటిఎఫ్ టీం లీడర్ గిరి మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున స్వామి ఆర్ అండ్ బి శాఖ మంథని ఎస్ ఐ పోలీస్ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

## మార్చి 18న మంథని మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక




**మంథని మార్చి 12 (నినాదం న్యూస్):**
మంథని మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక మార్చి 18న జరుగుతుందని మంగళ వారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి.పార్థ సారథి తెలిపారు.ఈ మేరకు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఎం.డి. ముజమిల్ ఖాన్ మంథని అర్.డి. ఓ.శ్రీ హనుమ నాయక్ ఎన్నికల అధికారిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.కాగా గత నెల 16 న జరిగిన మంథని మున్సిపల్ అవిశ్వాస బల పరీక్షలో బి.అర్.ఎస్.పార్టీకి చెందిన 7 గురు కౌన్సిలర్స్ మంథని మున్సిపల్ ఛైర్మన్ శ్రీమతి పుట్ట శైలజ నిరంకుశ పాలన, నియంతృత్వ పోకడలకు విసుగెత్తి పెట్టిన అవిశ్వాస తీర్మానానికి మద్దతుగా ఓటేసి ఛైర్మన్ మరియు వైస్ ఛైర్మన్ లను సీటు నుండి దింపి వేసిన నేపథ్యంలో ఖాళీ అయిన సీట్ల భర్తీ కోసం మార్చి 18 న ఛైర్మన్ మరియు వైస్ ఛైర్మన్ ల ఎంపిక జరగనుంది.అయితే పూర్తి స్థాయి మేజార్టీ ఓట్లు ఉన్న కాంగ్రెస్ పార్టీకి చైర్మన్,వైస్ ఛైర్మన్ ఎన్నిక లాంచన ప్రాయంగా మారనుందని చర్చ జరుగుతుంది.

## సిసి రోడ్ పనులు ప్రారంభం

**మంథని మార్చి 12( నినాదం న్యూస్):**
మంథని మండలం గ్రామం గాజులపల్లి గ్రామంలో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాలకు మేరకు వారి సోదరులు దుద్దిల్ల శీను బాబు 20 లక్షల సిసి రోడ్డు కొబ్బరికాయ కొట్టి మంథని ఎంపీపీ కొండ శంకర్ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు



ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని వారు తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామాలన్నీ అభివృద్ధి చెందుతాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని మండల అధ్యక్షులు ఆయిల్ ప్రసాద్ వైసీపీ స్వరూప్ యూత్ అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్ యూత్ నాయకులు రమేష్ బాబు రంజిత్ ఉప సర్పంచ్ దాది కాంత్ కుమార్ యూత్ దాది రమేష్ గ్రామ శాఖ అధ్యక్షులు కోడి సురేష్ వార్డ్ నెంబర్ పేరం రవి సీనియర్ నాయకులు తొగరి ఓదెలు వేల్పుల రామచంద్ర రాజ్ తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడీ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**మంచిర్యాల ప్రతినిధి మార్చి 12 (నినాదం న్యూస్):**
తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి కేంద్రాల్లో బయోమెట్రిక్,సిసి కెమెరాలు పెట్టాలనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని అంగన్వాడి యూనియన్ సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు.మంగళవారం మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ వరకు అంగన్వాడి ఉద్యోగులు భారీ ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ ఎదుట మహాధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా లిఈ. భానుమతి అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు భానుమతి మాట్లాడుతు తెలంగాణ రాష్ట ముఖ్యమంత్రి అంగన్వాడీ ఉద్యోగుల పట్ల చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని,అంగన్వాడి ఉద్యోగులను దొంగలుగా చిత్రీకరించే ఆలోచన విధానాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు.అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకుండా ముఖ్యమంత్రి ఇలా మాట్లాడడం సరైంది కాదని అన్నారు.అదేవిధంగా అంగన్వాడీ యూనియన్ జిల్లా నాయకురాలు ప్రసన్న మాట్లాడుతు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వ ఆలోచించి అంగన్వాడి ఉద్యోగులకు కనీస వేతనాలు,పిఎఫ్,ఈఎస్ఐ,ఉద్యోగ భద్రత,రిటర్మెంట్ బెనిఫిట్స్,పెన్షన్ తదితర సౌకర్యాలు కల్పించకుండా ఆన్లైన్ యాప్ ల పేరుతో అంగన్వాడీ ఉద్యోగుల పైన పని భారంతో వేధింపులకు గురి




చేస్తున్నారు.వేసవికాలం సెలవులు ప్రభుత్వ పాఠశాల పిల్లలకెనా అంగన్వాడి కేంద్రంలో పిల్లలకి వర్తించవా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ప్రవీణ మాట్లాడుతు గత 30ఏళ్ల కిందట కట్టినటువంటి అంగన్వాడీ కేంద్రాలు పూర్తిగా శిథిలావస్థకు చేరాయని,ఇంకా అవే కేంద్రాల్లో పిల్లలకు చదువు చెప్పడం,పాఠశాల నడిపించడం అంటే చాలా భయంగా ఉందని అన్నారు.శిధిలావస్థలో ఉన్న భవనాలకు సొంత భావనలను నిర్మించాల్సిన అవసరం ఉందని అన్నారు.అంగన్వాడి కేంద్రాలలో పెట్టాల్సింది సిసి కెమెరాలు,బయోమెట్రిక్ లు కాదని అంగన్వాడీ ఉద్యోగులకు ఉద్యోగభద్రత,కనీస వేతనాలు చెల్లించాలని ఇవేమీ చేయకుండా అంగన్వాడి ఉద్యోగులను దొంగలుగా చిత్రీకరించే ఆలోచనలు విరమించుకోవాలని,లేని పక్షంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్,అంగన్వాడీ టీచర్లు,హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ నేత బుర్ర కొండయ్య గౌడ్‌కు ఘన నివాళులు

### ఎమ్మెల్సీ తానుపర్తి భాను ప్రసాద్ రావు

**సుల్తానాబాద్, మార్చి 12 (నినాదం న్యూస్):**
ఉద్యమ నేత బుర్ర కొండయ్య గౌడ్ కు ఎమ్మెల్సీ తానుపర్తి భాను ప్రసాద్ రావు ఘన నివాళుల ర్పించారు.ఈ మేరకు పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండల కేంద్రానికి చెందిన ఉద్యమ నేత బుర్ర కొండయ్య గౌడ్ అనారోగ్యంతో మరణించిన వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సంతాపా న్ని ఎమ్మెల్సీ తానుపర్తి భాను ప్రసాద్ రావు తెలి యజేశారు. ఈ సందర్భంగా బుర్ర కొండయ్య గౌ డ్ ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి గౌడ సంక్షేమ సంఘాన్ని స్థాపించినటువంటి వ్యక్తి గీత కార్మికుల కోసం ఎ నలేని పోరాటాలు చేసి న మహోన్నత వ్యక్తి అ ని,అహర్నిశలు గీత కార్మికుల కోసం తప్పించిన టువంటి ఉద్యమ నేత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుద్ధి ప్రసాదరావు, కొక్కిరాల మహేశ్వర రావు,చక్రధర్ రావు, మో హన్ రావు,టిఆర్ఎస్ మండల ప్రెసిడెంట్ బైరెడ్డి రామిరెడ్డి,మండిగ రాజ నర్సయ్య, కవ్వంపల్లి దుర్గయ్య,గుడుగుల మహేందర్, కొత్తిరెడ్డి శరత్ రెడ్డి మాజీ



సర్పంచ్లు మాడ కొండల్ రెడ్డి,గోపు వి జేందర్రెడ్డి, కేడీసీసీ బ్యాంకు చైర్మన్ విజయ భా స్కర్ రెడ్డి,గజ్జల తిరుపతి ఎండి ఖలీల్ మహిపా ల్ రెడ్డి, తిరుపతి రెడ్డి, సాయి పవన్ సబ్బు శ్రీధ ర్,గూడెం వీరేశం ముంజం రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మక్కాన్ ఆధ్వర్యంలో అభివృద్ధి దిశగా అంతర్గాం మండలం

**గోదావరిఖని మార్చి 12 (నినాదం న్యూస్):**
పెద్దపల్లి జిల్లా అంతర్గాం కాంగ్రెస్ ప్రజా పాలనలో రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ఆధ్వర్యంలో అభివృద్దే ద్యేయంగా అంతర్గాం మండలం అభివృద్ధి దిశగా పయనిస్తూ ఉందని అంతర్గాం ఎంపీపీ దుర్గం విజయ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని టి టి ఎస్ అంతర్గాం అంబేద్కర్ చౌక్ వద్ద డిఎంఎఫ్టి, ఉపాధి హామీ నుంచి నాల్గు కోట్ల రూపాయల నిధులతో మండలానికి వచ్చిన పనులకు భూమిపూజా చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ కాంగ్రెస్ గెలిచిన వంద రోజుల్లో మండలానికి నాలుగు కొట్లా రూపాయలు పలు అభివృద్ధి పనులైన సిసి రోడ్లలు, డ్రానేజీలు, కమ్యూనిటీ హాల్ల కోసం నిధులను తీసుకువచ్చిన ఘనత రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ కు దక్కిందని రాబోవు రెండు నెల్లల్లో మూర్మూర్ ఎత్తిపోతలా పథకం నిర్మాణం పూర్తి చేసి రామగుండం గ్రామీణ ప్రాంత రైతులకు సాగు నీరు అందేలా ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని ఎంపీపీ అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పానకంటి రామ్మోహన్ రావు. ఎంపీడీఓ ఎండీ అలీం, ఎంపీటీసీ లు కొక్కెర రమేష్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఉరిమెట్ల రాయలింగ్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు పెండ్యాల మహేష్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పూదరి



సత్తయ్య గౌడ్ కాంగ్రెస్ అంతర్గాం మండల అధ్యక్షుడు పెంద్రు హనుమాన్ రెడ్డి, అధికార ప్రతినిధి మద్ది తిరుపతి గౌడ్,రెండు మండలాల కో ఆర్డినేటర్ గాదె సుధాకర్ నాయకులు మద్ది వెంకటేష్ గౌడ్,మాజీ వైస్ ఎంపీపీ ఆవుల గోపాల్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంటసాల నాగరాజు,బరుపాటి శ్రీనివాస్ ఒల్లపు స్వామి, జులా లింగయ్య,తదితరులు పాల్గొన్నారు.

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు

### -ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలి

### -గోదావరిఖని ఏసిపి మడత రమేష్

**మంథని మార్చి 12 (నినాదం న్యూస్):**
చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని గోదావరిఖని ఏసిపి మడత రమేష్ తెలిపారు. మంగళవారం ముత్తారం పోలీస్ స్టేషన్ అకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తిస్తూ కేసుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుని జాప్యం లేకుండా పరిష్కరించాలని ఆదేశించారు. సిబ్బంది ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉంటూ తమ తమ విధులు క్రమశిక్షణతో నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. రాబోయే ఎన్నికల సందర్భాన్ని దృష్టిలో పెట్టుకొని కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని వారు తెలిపారు ఎన్నికల సమయంలో సమస్యలు సృష్టించిన వారిపై పూర్తి నిఘ పెట్టి వారిని బైండోవర్ చేయాలని ఆదేశించారు. గొడవలు సృష్టించే అవకాశం ఉన్న సోషల్ మీడియా సందేశాలు వీడియోలు వైరల్ చేసే విషయాలు సమస్యాత్మక గ్రామాలను విధిగా పర్యటిస్తూ గ్రామాలపై దృష్టి



సారించాలన్నారు. ఎలాంటి గొడవలకు తావు లేకుండా తమకు నచ్చిన విధంగా స్వేచ్ఛాయుత వాతావరణం లో ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాల పాల్పడే వారిని ఉపేక్షించేది లేదని పీడీ యాక్ట్ అమలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముత్తారం ఎస్సై మధుసూదన్ రావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాట్నపల్లి రైతు వేదికలో... శాస్త్రవేత్తల బృందం చర్చ గోష్టి

**సుల్తానాబాద్, మార్చి 12 (నినాదం న్యూస్):**
రాష్ట్ర ప్రభుత్వం రైతులశ్రేయస్సు కొరకు రైతు వే దిక నందు వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసి రై తు నేస్తం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్ర తి మంగళవారంరైతులకు వ్యవసాయ అను బం ధ రంగాల అభివృద్ధి కోసం వివిధ అంశాలపై శా స్త్రవేత్తల ద్వారా అవగాహన సదస్సు చేపడు తుంది. ఈ కార్యక్రమంలో మామిడి పూత,పిం. దెలురాలుట వాటి నివారణ చర్యలు, మామిడి సాగు లో చీడపురుల పై రైతులకు అవగా హన కల్పించారు. ఈ కార్య క్రమంలో వ్యవసాయ శా ఖ మంత్రి తుమ్మ ల నాగేశ్వరరావు,రాష్ట్ర స్థాయి వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో వీడి. యో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ రైతు ఆధునిక పద్ధతులపై అవగాహన కోసమే ఈ కాన్ఫరెన్స్ నిర్వహించామని రైతులు తప్పని సరిగా విని యోగించుకోవాలని ప్రతి మంగళవారం, శుక్రవా రం నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొ నాలని అన్నారు.అలాగే రైతులు అధిక సంఖ్య లో పాల్గొని, రైతాంగానికి ఉపయోగపడే పలు అంశాల ను అవగాహన కల్పించుకోవాలని పే ర్కొన్నారు.



ఈ కార్యక్రమంలో పెద్దపల్లి శ్రీనాథ్, మండల వ్యవసా య అధికారి డేవిడ్ రాజు, మండల ఏఈఓలు, గ్రామాల రైతులు పాల్గొ న్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

**మంథని మార్చి 12( నినాదం న్యూస్):**
ముత్తారం మండల కేంద్రంలో 70 లక్షల సీసీ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం మండల కాంగ్రెస్ నాయకులు డీసీసీ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం పనులు ప్రారంభించారు. ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కృషి వల్ల గ్రామాలన్ని అభివృద్ధి చెందుతాయని వారు తెలిపారు. మండలంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో అనేక అభివృద్ధి పనులు జరుగుతాయని రానున్న రోజుల్లో మంత్రి సహకారంతో మరిన్ని పనులు పూర్తి చేస్తామని వారు తెలిపారు. ఈ



కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దొడ్ల బాలాజీ, జగన్మోహన్ రెడ్డి,మాజీ సర్పంచ్ రజిత రఫీ, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో సులభ్ కాంప్లెక్స్ నిర్మించాలి!



**కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ( నినాదం న్యూస్):**
నూతనంగా ఏర్పడిన ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో అనేక సమస్యలు నెలకొని ఉన్నాయని వాటిలో ముఖ్యంగా పట్టణంలో సులబ్ కాంప్లెక్స్ లేక మహిళలు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్, భూజంగ్ రావుకు మంగళవారం రోజున వినతిపత్రం అందజేశారు. పట్టణంలో వాహనాల పార్కింగ్ సౌకర్యం లేకపోవడంతో రోడ్లపైనే వాహనాలను నిలుపుతున్నారని దీనివలన మిగతా వారికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. పార్కింగ్ సౌకర్యం లేక వాహనాలను రోడ్లపై నిలిపి ఉంచితే పోలీసులు ఫోటోలు తీసి ఫైన్లు వేస్తున్నారని తెలిపారు. అటు వాహనదారులు ఇటు సామాన్య ప్రజలు ఇబ్బందుల పాలువుతున్నారని పేర్కొన్నారు. అంతేకాకుండా ఆసిఫాబాద్ మున్సిపాలిటీ పరిధిలో క్రీడా ప్రాంగణాలు లేక విద్యార్థులు, క్రీడాకారులు క్రీడలకు దూరమైతున్నారని తెలిపారు. ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో స్థానికులు వ్యాయామం చేసుకోవడానికి ఓపెన్ జీమ్ అవసరం ఉన్నదని తెలిపారు.వెంటనే ఓపెన్ జిమ్ లు ఏర్పాటు చేయాలని కోరారు. డివైఎఫ్ఐ వినతిపత్రం స్వీకరించిన మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ తన పరిధిలోని అంశాలను, సమస్యలను ఒకొకటిగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు .తన పరిధిలో లేని వాటికోసం సంబంధిత అధికారులకు నివేదిస్తానని తెలిపారులు.

## ప్రయాణికుల మెరుగైన అవసరాలకై రైల్వే అభివృద్ధి పనులు ప్రారంభం




**మంచిర్యాల ప్రతినిధి మార్చి 12 (నినాదం న్యూస్):**
తెలంగాణ రాష్ట్రంలో రైల్వే ప్రయాణికులకు మెరుగైన అవసరాలు కల్పించే దిశగా పలు అభివృద్ధి పనులను భారతదేశ ప్రధాని మోడీ రైల్వే ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన,ప్రారంభోత్సవం అనంతరం జాతికి అంకితం చేయడం అభినందనీయమని బెల్లంపల్లి బిజెపి పట్టణ అధ్యక్షులు కోడి రమేష్ హర్షం వ్యక్తం చేశారు.మంగళవారం బెల్లంపల్లి రైల్వేస్టేషన్ లో వన్ స్టేషన్,వన్ ప్రోడక్ట్ స్టాల్ ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.తెలంగాణ రైల్వేలో అనేక మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి భారతీయ రైల్వే సంస్థ కట్టుబడి ఉందని,ప్రస్తుతం రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం రైల్వే సంస్థలో అనేక మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి,అదేవిధంగా రైల్వే ప్రాజెక్టులు చేపట్టబడుతుందని ఆయన అన్నారు.ఈ ఏడాది బడ్జెట్లో తెలంగాణకు రికార్డు స్థాయిలో 5వేల071కోట్ల నిధుల కేటాయింపు ప్రక్రియ పూర్తిస్థాయిలో జరుగుతుందని అన్నారు.భారత ప్రధాని దాదాపు 2లక్షల85వేల కోట్ల విలువైన వివిధ రైల్వే ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారని తెలిపారు.అందులో భాగంగా,55వన్ స్టేషన్ వన్ ప్రొడక్ట్ స్టాల్ లు,3పిఎం గతి శక్తి కార్గో టర్మినల్స్,4గూడ్స్ షెడ్‌లు,1పిఎం జన ఔషధి కేంద్రం,2రైల్ కోచ్ రెస్టారెంట్‌లు,2కాజీపేట బల్హార్షా,కాజీపేట విజయవాడ 3వ రైల్వేలైన్,తెలంగాణ రాష్ట్రంలో సికింద్రాబాద్ విశాఖపట్నం వందే భారత్ 2వ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించనున్నట్లు తెలిపారు.ఈ రైలు తెలంగాణ నుండి నడుస్తున్న 4వ వందేభారత్ రైలు అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎడిఈ,టి ఆర్ డి ముఖేష్, సిటిఐ రాజు,సి ఎస్ ఆర్ లు కేశవ రావు,హరిత,సిసిటిసి మోహిత్, బిజెపి బిసి మోర్చా పట్టణ అధ్యక్షులు బాసబోయిన యుగేందర్, ఉపాధ్యక్షులు జీదుల రాములు రైల్వే సిబ్బంది పాల్గొన్నారు.

## సైంటిస్ట్ సుచిత్ర ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు

**మంచిర్యాల ప్రతినిధి మార్చి 12 (నినాదం న్యూస్):**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయతీ రైతు వేదికలో మంగళవారం రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా పలువురు సైంటిస్టుల ఆధ్వర్యంలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వ్యవసాయ నిపుణులు అందచేసిన పలు సూచనలను రైతులు వీక్షించారు.ఉష్ణోగ్రతలు అనుకూలంగా ఉంటే వివిధ పంటలు చీడపిడలు,కూరగాయలు,పండ్ల తోటల్లో ఉషోగ్రత ప్రభావం,తెగుళు ,,చీడపిడలు ఆశించడం తెలుసుకొని,వాటిని పరిగణంలోకి తీసుకునే వాతావరణ విషయాలు,అధిక ఉష్ణోగ్రతలు పాడి పశువులపై ప్రభావం, అధిక ఉష్ణోగ్రతలలో వరి సాగు,మొక్కజొన్న సాగులలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వ్యవసాయ ఉద్యానవన శాఖ ప్రముఖ సైంటిస్టు సుచిత్ర రైతులకు పలు అనుమానాలపై అవగాహన కల్పించారు.

## నెలవంక రంజాన్
# మాసానికి సూచిక

### దైవ మార్గం నడిపించుటమే ఖురాన్ ఉద్దేశం




**మణుగూరు మార్చి 12 నినాదం న్యూస్ :**ఉపవాసంతో ఆకలి దప్పులతో మనిషిని ఆకలి బాధలు తెలుసుకోవడమే ఖురాన్ ముఖ్య ఉద్దేశం అని ముస్లిం పెద్దలు నమ్ముతారు ముస్లింల పవిత్ర గ్రంథం కురాన్ సంపూర్ణంగా అవతరించిన మాసమే రంజాన్ ఈ మాసాన్ని ముస్లింలు ఎంతో పవిత్రంగా జరుపుకుంటారు నెలరోజుల పాటు ఉపవాసాలు దీక్షలు చేయడం రంజాన్ మాసం ఉద్దేశం ప్రతి ముస్లింకు జీవితం సార్థకత దేవుడిచ్చిన వరం రంజాన్ నెలవంకతో ప్రారంభమైన మాసం ముస్లింలు బాలచంద్రుడు మరల కానరావడంతో రంజాన్ మాసం ముదుస్తుంది చివరి రోజు ముస్లింలు ఎంతో పవిత్రంగా ఈద్ ఉల్-ఫితర్ పండుగను ఘనంగా జరుపుకుంటారు పండుగ రోజు అల్లా అనుగ్రహం మీకు ఎల్లవేళలా ఉండాలని మీ జీవితాలు సుఖ సంతోషాలతో ఆనందంగా గడపాలని కోరుకుంటారు.కూలిలతో పనిచేయించుకున్నప్పుడు వారి చెమట ఆరక ముందే కష్టార్జితం చెల్లించాలి ఇది కురాన్ ముఖ్య ఉద్దేశం సక్ర మార్గంలో నడుచుకుంటూ దేవుని యందు భక్తి విశ్వాసాలు కలవారికి వారి కర్మానుసారమును బట్టి దేవుడు వాళ్ళ జీవితాన్ని ప్రసాదిస్తాడు కురాన్ వాక్యం ఇస్లాం అంట రానితనం కాదు రాజు ధనికుడు పేద జాతి వర్గ వేదాలు ఉండవు అందరూ సమానులే ఖురాను లక్ష్యం ఇదే దైవచిం తనగా ముస్లిం సోదరులు భావిస్తారు ఇదే రంజాన్‌కి ముఖ్య ఉద్దేశం.

## విద్యపై తల్లులకు అవగాహన



**మిర్యాలగూడ, మార్చి 12(నినాదం న్యూస్) :**మిర్యాల గూడ, మార్చి 12:-పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ అర్బన్ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో సిడిపిఓ ఆర్.మమత ఆధ్వర్యంలో అన్నారం సెక్టార్ లోని దుర్గానగర్ అంగన్వాడి సెంటర్‌లో పూర్వ ప్రాథమిక విద్య గురించి తల్లులకు అవగాహన కల్పించారు. పోషణతో పాటు 3 నుండి 5 సంవత్సరాలలో పిల్లలకి మానసిక శారీరక అభివృద్ధికి ప్రీ స్కూల్ విద్య ఆవశ్యకతను వివరించారు. మూడు నుండి ఐదు సంవత్సరాల పిల్లల గృహాలను సందర్శించి వారికి విద్య గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ ఎస్కె.నసీమసుల్తానా, జి కవిత, కే.సునీత తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆక్రమణదారులపై ఉక్కు పాదం మోపుతున్న తహసిల్దార్

### శిఖండిలా జూలు దులుపుతున్న రెవెన్యూ శాఖ
### అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములు స్వాధీనం







**మణుగూరు మార్చి 12 (నినాదం న్యూస్:** మణుగూరు మండలంలో గత కొంతకాలం నుంచి భూ అక్రమంగా దారులు రియల్ ఎస్టేట్ వ్యాపారులు చేస్తున్న దందా మితిమీరి ముదిరిపాకనబడింది వారి ఆగడాలు హద్దులు కట్టలు తెంచుకొని తార స్థాయికి చేరుకుంది విషయాన్ని గమనించిన స్థానిక తహసిల్దార్ రాఘవరెడ్డి జిల్లా అధికారుల ఆదేశంతో ప్రభుత్వ భూమి ఆక్రదారులపై చరిత్రను తిరగరాస్తున్నారు ఆక్రమిదారులపై శిగండీల ఉక్కు పాదం మోపుతూ తమదైన శైలితో జూలు దులుపుతూ ఆక్రమిదారులకు చుక్కలు చూపిస్తున్నారు ఆక్రమించిన భూములను అన్నిటిని తిరిగి స్వాధీనం చేసుకోవడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారులో గుబులు పుడుతుంది మండలంలో గుట్ట మల్లారం ప్రాంతంలో సర్వే నెంబరు 49 లో అక్రమ కట్టడాలను కూల్చివేస్తూ ప్రభుత్వ స్థలాల్లో బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు అలాగే అన్ని ప్రాంతాల్లో కూడా ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేస్తున్నారు అలాగే ఏజెన్సీ చట్టం ప్రకారం వన్ బై 70 యాక్ట్ ప్రకారం ఇక్కడ భూములు కొనకూడదు విక్రయించకూడదు చట్టాన్ని అతిక్రమించిన వారిపై కఠినమైన నిర్ణయాలు తీసుకుంటామని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు అయినా ఇక్కడ కొంతమంది రాజకీయ నాయకులు అండదండలతో ప్రభుత్వ భూముల్లో లక్ష్యంగా చేసుకొని ముందుగా వేసుకున్న పథకం ప్రకారం ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేయడం ఆ తర్వాత అధికారం నుంచి అలజడి లేని సందర్భాల్లో గుట్టుచప్పుడు కాకుండా అమాయకులకు అమ్మ చూపటం మరలా వాళ్లే గిరిజనుల ను రెచ్చగొట్టడం తద్వారా గిరిజనులకు గిరిజనేతలకు మధ్య గొడవలు సృష్టించటం మణుగూరు ప్రాంతంలో తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

దీంతో అమాయకులైన వాళ్ళు పెద్ద ఎత్తులో నష్టపోతున్నారు ఇరువర్గాలను నచ్చ చెప్పలేక కొంతమంది గిరిజనేతలు ఆత్మహత్య చేసుకున్న సంఘటన కూడా మణుగూరు ప్రాంతంలో చోటుచేసుకున్నాయి గతంలో రెవెన్యూ శాఖ అధికారులు చేసిన నిర్లక్ష్యం వల్లనే కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూములు అన్యక్రాంతానికి గురి అయ్యాయి అప్పటి పరిస్థితిని గమనించిన స్థానిక తాసిల్దార్ రాఘవరెడ్డి తమ దైన శైలిలో కొరడాను జూలిస్తూ ఆక్రమాలపై ఉక్కు పాదం మోపుతున్నారు దీంతో రియల్ ఎస్టేట్ వ్యాపారులో వారి గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి మండలంలో ఉండాలా ఎక్కడికైనా వెళ్లాలని ఆందోళనలు రియల్ ఎస్టేట్లో వ్యాపారులు కాలం గడుపుతున్నారు. అక్రమ మార్కుల నుంచి భూములను కాపాడేందుకు తహసిల్దార్ అన్ని భూములు బోర్డులు ఏర్పాటు చేస్తూ హెచ్చరికలు జారీ చేస్తున్నారు దీంతో గిరిజనులు మధ్య నిశ్శబ్ద వాతావరణం కొనసాగుతుంది.

# వివక్షత లేని సమాజం కోసం ప్రతిఒక్కరు కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన






**నల్గొండ బ్యూరో, మార్చి 12(నినాదం న్యూస్):** ఆడ, మగ వివక్షత లేని సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్లో ఏర్పాటుచేసిన మహిళా దినోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారై జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహిళలు ప్రస్తుతం అన్ని రంగాలలో రాణిస్తున్నారని, ఒకవైపు ఇంటి పని చేస్తూనే ఉద్యోగాలు చేస్తూ కుటుంబానికి ఆదాయాన్ని సమకూరు కురుస్తున్నారని కలెక్టర్ అన్నారు. సమాజంలో సమానత్వాన్ని తీసుకువచ్చేందుకు ముందుగా ప్రతి మహిళ తన ఇంటి నుండే ప్రారంభించాలని, పిల్లలను పెంచడంలో ఎలాంటి వ్యత్యాసాన్ని చూపించవద్దని, ఆడైనా, మగైనా ఒకటేనని, అప్పుడు మాత్రమే సమాజం మారుతుందని, ప్రతి మహిళ ఒక తల్లి అని, ముందు మన ఇంటి నుండే ఇలాంటి మంచి పని ప్రారంభమవుతే మనం అనుకున్న లక్ష్యం సాధించడం సులభమని అన్నారు. ముఖ్యంగా పిల్లలకు విద్యానందించాలని, ప్రత్యేకించి బాలికలు తప్పనిసరిగా చదువుకునేలా చేయాలని, చిన్నప్పటి నుంచే వారిలో వివక్షత లేని సమాజం గురించి తెలియజేస్తే భవిష్యత్తులో సమానత్వం కలిగిన సమాజ నిర్మాణానికి వారు కృషి చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో పాటు, మహిళా ఉద్యోగినులు , తదితరులు పాల్గొన్నారు.

## మిరప కూలీల ఆటో బోల్తా...


### మహిళా మృతి..పరామర్శించిన ఎమ్మార్వో రవికుమార్



**కోదాడ,మార్చి 12 (నినాదం న్యూస్):**ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మం డలం సిద్దేపల్లి, రామచం ద్రపురం మార్గమధ్యంలో మంగళవారం అనంతగిరి మండలం కిష్టాపురం గ్రామానికి చెందిన మిరపకాయ కూలీల ఆటో బోల్తా పడింది. పంట పొలాల నుండి ఒకసారిగా అడవి పంది రోడ్డుపైకి రావడంతో ఆటో డ్రైవర్ ఆటోని కంట్రోల్ చేయలేకపోవడంతో బోల్తా కొట్టినట్లుగా స్థానికులు తెలిపారు. ఈ ఘటనలో కిష్టాపురం గ్రామానికి చెందిన పెదపంగు పార్వతి (48)అక్కడికక్కడే మృతి చెందారు. మిగిలిన ఆరుగురు దార్ల నాగమ్మ,పెద్దపంగుఆరోగ్యం,కందుల నరసమ్మ , కొత్తపల్లి జ్యోతి, దార్ల నాగేశ్వరరావు ,పల్లె సునీత, గాయాలయ్యాయి. ప్రస్తుతం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. బాధితులను అనంతగిరి ఎమ్మార్వో రవికుమార్ ఖమ్మం ప్రభుత్వ ఆసు పత్రి వద్దకు వెళ్లి పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలని ఆస్పత్రి సూపర్డెంట్‌ను కోరారు. ప్రమాద బాధితుల వివరాలను, వారి కుటుంబ నేపథ్యాన్ని ప్రభుత్వానికి నివేదిక పంపి పంపించనున్నట్లుగా ఆయన తెలిపారు. ఆయన వెంట బిఆర్ఎస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు లక్ష్మాల వెంకటప్పయ్య గ్రామ పెద్దలు ఉన్నారు.

# దేవి చిత్రానికి 25 ఏళ్లు

సినిమా నినాదం




కోడి రామకృష్ణ దర్శకత్వంలో తెరకెక్కిన సోషియో ఫాంటసీ చిత్రం 'దేవి'. అప్పట్లో సంచలనం సృష్టించిన ఈ సినిమా విడుదలై 25 ఏళ్లు పూర్తయింది. నటి ప్రేమ ప్రధానపాత్రలో నటించిన ఈ మూవీ గురించి ఆమె కొన్ని ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. షూటింగ్ సమయంలో జరిగిన సంఘటనను ఇటీవల ఓ ఇంటర్వ్యూలో గుర్తుచేసుకున్నారు. లేడీ ఓరియెంటెడ్ సినిమాలు తక్కువగా వస్తున్న రోజుల్లో తీసిన చిత్రం 'దేవి'. మంచి విజయాన్ని సాధించింది. ఆ స్థాయిలో విజయం సాధించడానికి ప్రధాన కారణం కోడి రామకృష్ణ గారే. సన్నివేశం బాగా వచ్చే వరకూ 50టేక్‌లు అయినా తీస్తారు. రాత్రిపగలూ పని చేశాం. డైలాగులు బాగా ప్రాక్టీస్ చేయించేవారు. దేవత ఎలా మాట్లాడుతుందో అలాగే మాట్లాడమని చెప్పేవారు. ఆ గెటప్ వేశాక హావభావాలు వాటంతట అవే వచ్చేస్తాయి. 'ఇలాంటి పాముల సినిమాలు ఎవరు చూస్తార'ని అనుకున్నాం. చిత్రీకరణ మొత్తం అయ్యాక చూసి నేనే ఆశ్చర్యపోయాను. షూటింగ్ సమయంలో ఒక వ్యక్తిని నిజంగానే పాము కాటేసింది. అతనిని ఆసుపత్రికి తీసుకెళ్లినా లాభం లేకుండా పోయింది. ఆ బాధతో మేం రెండు రోజులు షూటింగ్ ఆపేశాం. ÷-లకైమాక్స్ తీసేటప్పుడు కూడా మంచులో చాలా ఇబ్బందులు పడ్డాం' అని చెప్పారు. తన సినీ కెరీర్ గురించి మాట్లాడుతూ.. 'ఎయిర్‌హోస్టెస్ కావాలనేది నా కల. అయితే, మా అమ్మకు నన్ను ఓ నటిగా చూడాలని ఉండేది. ఆ విషయంలో మా ఇద్దరికీ గొడవ అవుతుండేది. ఆమె కలను ఎందుకు నెరవేర్చకూడదనిపించి మొదటిసారి 'సవ్యసాచి' అనే కన్నడ సినిమాలో నటించా. నటిగా తొలి ప్రయత్నంలోనే పరాజయం అందుకున్నా. అయినా 'ఓం'లో అవకాశం వచ్చింది. ఆ సినిమా సూపర్‌హిట్. నాకు వరుస అవకాశాలు వచ్చాయి. 'ధర్మచక్రం'తో తెలుగులోకి ప్రవేశించా. 'జగదేక వీరుడు అతిలోక సుందరి', 'క్షణ క్షణం' లాంటి సినిమాలు చేయలేకపోయాననే బాధ ఉంది. కెమెరా ముందు కనిపించడం కోసం ఏదో ఒక పాత్రను పోషించడం నాకు ఇష్టం లేదు. వైవిధ్యమైన పాత్రల్లో నటించాలని ఉందని ప్రేమ వెల్లడించారు.




# డిమాండ్‌లో ఉన్న నటి మృణాల్ ఠాకూర్



ప్రస్తుతం మృణాళ్‌ఠాకూర్ టైమ్ నడుస్తున్నది. సీతారామం, హాయ్ నాన్న విజయాలతో మంచి దూకుడు మీద ఉన్నది ఈ అందాలభామ. ఈ మహారాష్ట్ర అందానికి మరో అద్భుతమైన అవకాశం వరించిందని ఫిల్మ్‌నగర్ టాక్. త్వరలో ప్రభాస్‌కి జోడీగా కనిపించనున్నదట మృణాళ్‌ఠాకూర్. వివరాల్లోకెళ్తే.. ప్రభాస్ కథానాయకుడిగా దర్శకుడు హను రాఘవపూడి త్వరలో ఓ పీరియాడికల్ డ్రామా తెరకెక్కించనున్నారు.పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కనున్న ఈ సినిమాకు సంబంధించిన ప్రీప్రొడక్షన్ వర్క్ కూడా ఇప్పటికే మొదలైంది. ఈ సినిమాలో కథానాయికగా మృణాల్‌ని ఎంపిక చేశారన్న వార్త సాంఘిక మాధ్యమాల్లో బాగా వైరల్ అవుతున్నది. అయితే, దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన మాత్రం ఇంకా రాలేదు. అదే నిజమైతే మృణాళ్ రొటటె విరిగి నేతిలో పడ్డట్టే. ప్రస్తుతం మృణాళ్ 'ఫ్యామిలీస్టార్'లో కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే.

## సందీప్ కిషన్‌తో త్రినాధరావు సినిమా



విభిన్నమైన కథనాలు ఎంచుకుంటూ సినిమాలు చేస్తున్నారు టాలీవుడ్ యంగ్ హీరో సందీప్ కిషన్ ఇటీవల 'ఊరుపేరు భైరవకోన' చిత్రంతో ప్రేక్షకులను పలకరించాడు. సందీప్ తన 30వ సినిమాను ప్రకటించారు. 'ఎస్‌కె30' వర్కింగ్ టైటిల్‌ను ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'ధమాకా' మూవీతో మంచి హిట్ అందుకున్న దర్శకుడు త్రినాథరావు నక్కిన ఈ చిత్రాన్ని తెరకెక్కించనున్నారు. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్, హాస్య మూవీస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ చిత్రానికి ప్రసన్న కుమార్ బెజవాడ కథ, మాటలు అందిస్తున్నారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు త్వరలో వెల్లడికానున్నాయి.

# మళయాల సినిమాలో అనుష్క

కథానాయిక అనుష్క శెట్టి, జయసూర్య జంటగా నటిస్తున్న మలయాళ చిత్రం 'కథనార్- ది వైల్డ్ సోర్సెరర్' రోజిన్ థామస్ దర్శకత్వం వహిస్తున్నారు. మలయాళంలో స్వీటీ మొదటి చిత్రం. ఆమె షూటింగ్‌లో పాల్గొన్న ఫొటోలను దర్శకుడు ఇన్‌స్టాలో పోస్ట్ చేశారు. 'అనుష్క శెట్టి కథనార్‌లో భాగం అయ్యారు. ఆమెతో కలిసి వర్క్ చేస్తున్నందుకు ఆనందంగా ఉంది' అని నోట్ పెట్టారు. అనుష్క న్యూలుక్ చూసిన అభిమానులు ఆశ్చర్యపోతున్నారు. 'లేడీ సూపర్‌స్టార్ అనుష్కను థియేటర్‌లో చూసేందుకు ఎదురుచూస్తున్నాం. స్వీటీకి అభిమానులందరి నుంచి శుభాకాంక్షలు' అని కామెంట్స్ పెడుతున్నారు. 'కథనార్' 14 భాషల్లో విడుదలకానుంది. కేరళలో జరిగిన కొన్ని వాస్తవ సంఘటనల ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమా రెండు భాగాలుగా విడుదల కానుంది. తెలుగులో దర్శకుడు క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో అనుష్క నటిస్తున్నారని సమాచారం. బలమైన కథాంశంతో ఈ చిత్రం తెరకెక్కుతోందని.. ఇందులో సవాల్‌తో కూడిన పాత్రలో కనిపించనున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. త్వరలో ఈ సినిమా వివరాలను అధికారికంగా ప్రకటించనున్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741